
ఫీచర్
గత వారంలోనూ పై అంగ్లాస్
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ
epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
విశాఖపట్నం
fb.com/vaartha
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
27-8-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 209 పేజీలు: 12 వెల: 6.50

ముంచేస్తున్న 'గాలి' 2లో
2030 నాటికి 76 నగరాల్లో భారీగా పెరగనున్న వాయు కాలుష్యం

భారత్‌లోని ఇద్దరు దౌత్యవేత్తలపై బంగ్లా వేటు 5లో

## 100 రోజుల ప్రణాళికతో
# పరిశ్రమలు కొత్తపుంతలు



### ఎంఎస్ఎంఇల అనుమతులకోసం కొత్త సింగిల్ విండో విధానం
### కొత్తగా మూలపేట, కుప్పం, చిలమత్తూరు, దొనకొండలో ఇండస్ట్రియల్ క్లస్టర్లు
### మరో 100 పారిశ్రామిక పార్కులు ఏర్పాటు: సిఎం చంద్రబాబు

**విజయవాడ.ఆగస్టు26,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధి దిశలో వేగవంతంగా ముందుకు నడిపించడానికి శాయ శక్తుల కృషి చేస్తున్నట్లు సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు. వంద రోజుల ప్రణాళి కను సిద్ధం చేసుకుని పారిశ్రామిక రంగంలో కొత్త పాలసీలు (విధానాలు) అమలులోకి తీసుకునే దిశలో ప్రభుత్వం అడుగులు పడుతున్నాయని చంద్రబాబు వెల్లడించారు. పారిశ్రామిక రంగాభివృద్ధి రాష్ట్ర ప్రభుత్వంపై ఆయన కార్యాలయం నుంచి విడుదలైన ప్రకటనలో పలు అంశాలు ప్రస్తావించారు. రాష్ట్రంలో నూతన పారిశ్రామిక పాలసీని రూపొందించే దిశలో దేశంలో పేరొందిన పారిశ్రామిక వేత్తలు,ఆయా రంగాల నిపుణులతో ప్రత్యేక టాస్క్‌ఫోర్సును రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ముఖ్యమంత్రి చంద్రబాబు ఛైర్మన్‌గా, కో-ఛైర్మన్ టాటా గ్రూప్ ఛైర్మన్ ఈ టాస్క్‌ఫోర్సు పని చేస్తోంది. నూతన ఇండస్ట్రీయల్,ఎంఎస్ఎంఇ, ఫుడ్ ప్రాసెసింగ్,ఎలక్ట్రానిక్.ఐటీ అండ్ క్లౌడ్, టెక్స్‌టైల్, టూరిజం పాలసీలు తీసుకురానున్నారు. మెడ్‌టెక్ జోన్ సాధించిన విజయం స్ఫూర్తితో రాష్ట్రంలో మరో వంద పారిశ్రామిక పార్కులు తీసుకురావడానికి ఏర్పాట్లు చకచకా జరిగిపోతున్నాయి.

రాష్ట్రంలో కొత్తగా కుప్పం, మూలపేట, చిలమత్తూరు, దొనకొండలలో కొత్త ఇండస్ట్రీ క్లస్టర్స్ ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేసారు. నూతనంగ ఏర్పాటుచేసే ఈ క్లస్టర్లులో ఎలక్ట్రానిక్స్, ఫార్మా, ఫుడ్ ప్రాసెసింగ్, హార్డ్‌వేర్ సంస్థలకు ప్రాధాన్యం ఇవ్వనున్నారు. ఇప్పటికే ఏర్పాటు చేసిన నక్కపల్లి, కొప్పర్తి, ఓర్వకల్లు, కృష్ణపట్టణంలో ఇండస్ట్రీయల్ పార్కులు తమ ప్రభుత్వ అభివృద్ధి చేయనున్నట్లు సిఎం చంద్రబాబు తెలిపారు. పరిశ్రమలు, సేవలు, పర్యాటక రంగాల అభివృద్ధి ద్వారా ఉపాధి. మెరుగు కానున్న ప్రజల జీవన ప్రమాణాలు. క్వాలీటీ ప్రొడక్టవిటీ ద్వారా గ్రోత్. పారిశ్రామిక ప్రగతి సాధించిన రాష్ట్రాల్లో నిరంతర వృద్ధి. పారిశ్రామిక ప్రగతిపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి. రాష్ట్రంలో పెద్ద సంఖ్యలో యువతకు ఉపాధి కల్పించి వారి జీవన ప్రమాణాలను పెంచాలన్నదే లక్ష్యం. గత ఐదేళ్ల పాలనలో పారిశ్రామిక ప్రగతి సంగతి దేవుడెరుగు, ఉన్న పరిశ్రమలను రాష్ట్రంనుంచి తరిమివేయడంతో పెట్టుబడి >>2



## 1 నుంచి రాష్ట్రంలో
# రెవెన్యూ సదస్సులు
### - మంత్రి ప్రసాద్ రెడ్డి

**విజయవాడ ఆగస్టు 26 ప్రభాతవార్త ప్రతినిధి:** సెప్టెంబర్ 1 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తామని మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి వెల్లడించారు. రెవెన్యూ శాఖలో ఆన్‌లైన్ ట్యాంపరింగ్, రికార్డుల తారుమారుపై గ్రామస్థాయిలో బాధితుల నుంచి అధికారులు ఫిర్యాదులు తీసుకొని పరిష్కరిస్తారని చెప్పారు. గడిచిన ఐదేళ్లలో రెవెన్యూ పరంగా ప్రజలు అనేక సమస్యల్ని ఎదుర్కొన్నారని అన్నారు. ఈ సభల్లో గ్రామస్థాయి అధికారుల నుంచి కలెక్టర్ వరకు పాల్గొంటారని చెప్పారు. టిడిపి కేంద్ర కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించిన మంత్రి అక్కడికి వచ్చిన ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ప్రతి సమస్యను స్థానిక అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించనున్నట్లు తెలిపారు. రెవెన్యూ శాఖలో చోటు చేసుకున్న ప్రతి అక్రమాన్ని వెలుగులోకి తీస్తామన్నారు. అక్రమార్కుల భరతం పడతామన్నారు. రాష్ట్రంలో గత ప్రభుత్వ హాయంలో భారీగా భూకబ్జాలు జరిగాయన్నారు. గత ప్రభుత్వ దోపిడి, దుర్మార్గపు చర్యలకారణంగా భూ సంబంధ సమస్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబుకు, తనకు రోజుకు వేలకొద్ది అర్జీలు వస్తున్నాయని చెప్పారు. వైఎస్సార్సీ నేతలు తమ భూములను ఆక్రమించారంటూ రాష్ట్ర నలుమూలల నుండి ప్రజల నుండి ఫిర్యాదులు వచ్చాయన్నారు. 22 ఏ సెక్షన్ను వైఎస్సార్సీ నేతలు దుర్వినియోగం చేసి పెద్ద ఎత్తున భూ అక్రమాలకు పాల్పడ్డారని చెప్పారు. రీ సర్వే పేరుతో తమ వారికి లాభం చేకూర్చేలా వైఎస్సార్సీ నేతలు భూ రికార్డులను తారుమారు చేశారని ప్రతి రోజూ ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. వీటన్నింటికీ పరిష్కారం చూపేందుకు ప్రతి గ్రామంలోనూ రెవిన్యూ సదస్సులు జరపాలన్న సిఎం చంద్రబాబు ఆదేశాలమేరకు పెద్ద రెవిన్యూ గ్రామాల్లో రోజంతా చిన్న రెవిన్యూ గ్రామాల్లో సగం >>2

## గనుల శాఖ మాజీ ఎండి
# వెంకట రెడ్డిపై విచారణ



### దర్యాప్తు ముమ్మరం చేసిన ఎసిబి
### గనుల తవ్వకాలు, విక్రయాలలో భారీగా అక్రమాలు జరిగినట్లు ఆరోపణలు

**విజయవాడ ఆగస్టు 26 ప్రభాతవార్త ప్రతినిధి:** గత ప్రభుత్వ హాయంలో పలు అవినీతి, అక్రమాలకు, ఆర్థిక అరాచకత్వానికి సహకరించారనే ఫిర్యాదులు ఎదుర్కొంటున్న గనులశాఖ పూర్వ ఎండి విజి వెంకటరెడ్డిపై ఎసిబి విచారణకు ముమ్మరం చేసింది. ఇందుకు అవినీతి నిరోధక చట్టపరిధిలో అనుమతి లభించింది. దీంతో ఎసిబి ఆయన అక్రమాలపై విచారణ చేపట్టేందుకు అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 17ఏ కింద అనుమతి తీసుకుని చర్యలు చేపట్టింది. గత ప్రభుత్వ హయాంలో ఇసుక తవ్వకాలు, విక్రయాలు, టెండర్లు, ఒప్పందాలు ఇలా అన్ని దశల్లోనూ వెంకటరెడ్డి అక్రమాలకు పాల్పడ్డారన్న ఆరోపణలు ఉన్నాయి.

నాటి ప్రభుత్వ పెద్దల ఆదేశాలకు అనుగుణంగా ప్రైవేటు సంస్థలకు అనుచిత లబ్ది చేకూర్చి ప్రభుత్వ ఖజానాకు భారీగా నష్టం కలిగించారన్న ఫిర్యాదులున్నాయి. ఇసుకకాంట్రాక్ట్ సంస్థలైన జెసికెసి, ప్రతిమ ఇన్‌ఫ్రా సంస్థల ఉల్లంఘనల్లో వెంకటరెడ్డి ప్రమేయంతో పాటు, సుప్రీంకోర్టు, హైకోర్టు ఎన్జీటీల్లో తప్పుడు సమాచారంతో కూడిన అఫిడవిట్ల సమర్పణ తదితర అంశాలపై ఎసిబి ప్రాథమిక విచారణ కొనసాగిస్తోంది. ఇప్పటికే పలు కీలక ఆధారాలను సేకరించింది.

వెంకటరెడ్డి గత రెండు నెలలుగా పరారీలోనే ఉన్నారు. సస్పెన్షన్ నోటీసులు అందజేయడానికి గనుల అధికారులు వెళ్లినా సరే ఆయన నివసించే చిరునామాల్లో ఎక్కడా అందుబాటులో లేరు. ఈ నేపథ్యంలో ఆయన కదలికలపై కూడా ఎసిబి గురిపెట్టింది. ఈనేపథ్యంలో ఈ నెల1న ఆయన్ను సస్పెండ్ చేసిన రాష్ట్ర ప్రభుత్వం ఆ అక్రమాలపై ఎసిబి విచారణకు ఆదేశించిన సంగతి తెలిసిందే. ఏ ప్రభుత్వ ఉద్యోగిపైనైనా విచారణ జరపాలంటే సంబంధిత దర్యాప్తు సంస్థ అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 17 ఏ ప్రకారం ముందస్తు అనుమతి తీసుకోవాలి. ఈ మేరకు ఎసిబి అధికారులు ఈ సెక్షన్ కింద ప్రభుత్వ ప్రధాన >>2

# సభ్యత్వంలో బిజెపి రికార్డు



సోమవారం రాజమహేంద్రవరంలో బిజెపి సభ్యత్వ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపి పురందేశ్వరి

### దేశంలో 18 కోట్ల మంది సభ్యులున్న ఏకైక పార్టీ
### 2014లోనే ప్రపంచంలో అతిపెద్ద పార్టీగా అవతరణ
### రాజమహేంద్రవరంలో సభ్యత్వ నమోదు ప్రారంభించిన పార్టీ అధ్యక్షురాలు పురందేశ్వరి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఆగస్టు 26, ప్రభాతవార్త:** యావత్ భారతదేశంలో 18 కోట్లు సభ్యత్వాలు ఉన్న ఏకైక పార్టీ బిజెపి అని, బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు, రాజమండ్రి ఎంపి దగ్గుపాటి పురందేశ్వరి అన్నారు. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం బిజెపి కార్యాలయంలో ఎంపి పురందేశ్వరి ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపి పురందేశ్వరి మాట్లాడుతూ రాజ్యాంగం ప్రకారం ప్రతీ మూడు సంవత్సరాలకు ఒకసారి సభ్యత్వ నమోదు జరగడం సర్వసాధారణమని, ఆరు సంవత్సరాల కొకసారి సంపూర్ణంగా సభ్యత్వ నమోదు కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామన్నారు. 2014లో నిర్వహించిన సభ్యత్వ నమోదులో అన్‌లైన్‌ల్లో సభ్యత మొదటి సారిగా ప్రవేశపెట్టామని తెలిపారు. ప్రజల వద్దకు భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలు బిజెపి దేశానికి చేసిన సేవలను పలు అంశాలు సభ్యత్వ నమోదు సమయంలో అప్పట్లో వివరించడం జరిగిందని తెలిపారు. చైనాకు సంబంధించిన కమ్యూనిష్టు పార్టీ ప్రపంచంలోనే తొమ్మిది కోట్ల మంది సభ్యుల తోటి అతిపెద్ద పార్టీగా ఉంటే 2014లో భారతీయ జనతా పార్టీ 11 కోట్ల మంది కొత్త సభ్యులు నమోదు చేసి ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీ భారతీయ జనతా పార్టీ ఆవిర్భవించిందని పురందేశ్వరి వివరించారు.

ఏలాంటి అవినీతి మరక లేకుండా ప్రజాహితంగా పనిచేశామని యావత్ భారతదేశంలో ఈ రోజుకి సభ్యుల సంఖ్య 18 కోట్ల మంది ఉన్నారని, 1980లో ఇద్దరి పార్లమెంట్ సభ్యులతో మొదలైన ప్రస్థానం, 240 మంది పార్లమెంట్ సభ్యులను గెలిపించుకోవడం జరిగిందన్నారు. ఇండియా ప్రతిపక్ష కూటమి దుష్ప్రచారాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారని భారతీయ జనతా పార్టీ అధికారంలోకి తీసుకొస్తే సంపూర్ణంగా రాజ్యాంగాన్ని రద్దు చేస్తారని దుష్ప్రచారం చేశారని చర్చిల్ని, మసీదుల్ని కూల్చేస్తారని రిజర్వేషన్లు తీసివేస్తారని కావాలని దుష్ప్రచారం చేశారని అందువల్లనే సీట్లు తగ్గాయని పురందేశ్వరి తెలిపారు. భారతీయ జనతా పార్టీ రాజ్యాంగం మార్చే ప్రశక్తే లేదని రాజ్యాంగానికి కట్టుబడి పనిచేసే పార్టీ భారతీయ జనతా పార్టీ అన్నారు. ఏనాడు మసీదులు, చర్చిలు కూల్చాలని గాని, రిజర్వేషన్లు ఎత్తివేయాలని గాని బిజెపి ఎప్పుడు ఆలోచించలేదన్నారు.

జమ్ము కాశ్మీర్లో ఇండి అలైన్స్‌లో భాగంగా కాంగ్రెస్, నేషనల్ కాన్ఫరెన్స్, పిడిపి ఉమ్మడి మేనిఫెస్టో తీసుకొచ్చారని మమ్మల్ని అధికారంలోకి తీసుకొస్తే 370 ఆర్టికల్ని మళ్లీ తీసుకొస్తామని చెప్పారన్నారు. దేశాన్ని విభజించాలనే ఆలోచన ధోరణి వాళ్లదని పురందేశ్వరి విమర్శించారు. సిఎఎ, త్రిపుల్ తలాక్ రద్దు, వక్ బోర్డు అమెండ్మెంట్స్ అనేక నిర్ణయాలను బిజెపి తీసుకుందన్నారు. ఈ కార్యక్రమంలో సోము వీర్రాజు, అనపర్తి ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## వచ్చే నెల మరో 75
# అన్న క్యాంటీన్లు
### పరిశ్రమలతోనే ఆర్థిక పరిస్థితి మెరుగు: మంత్రి నారాయణ

**తిరుమల,ఆగస్టు 26, ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో కార్మిక, కర్షక, నిరుపేదలకు మూడుపూటలా కడుపునిండా అన్నంపెట్టేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్న క్యాంటీన్లు ఏర్పాటు ముఖ్య ఉద్దేశ్యమని రాష్ట్ర పురపాలకమంత్రి పి.నారాయణ తెలిపారు.

రాష్ట్రంలో ఎన్‌డిఎ కూటమి ,టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండునెలల్లో 100 అన్న క్యాంటీన్లు తెరచి పేదలకు అన్నం పెడుతుండటం ఆనందంగా ఉందన్నారు. సెప్టెంబర్ 13నాటికి మరో 75అన్నక్యాంటీన్లు ప్రారంభమవుతాయని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌కు పరిశ్రమలు తీసుకువచ్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారని, రాష్ట్రానికి పరిశ్రమలుతోనే ఆర్థికంగా అభివృద్ధి, యువతకు ఉపాధి ఉద్యోగాలు లభిస్తాయన్నారు. సెప్టెంబర్‌నాటికి టిడిఆర్ బాండ్ల అక్రమాలు తేలుస్తామన్నారు. >>2

## సినర్జీస్ ఘటనలో
# మరో ఇద్దరు మృతి
### వారి కుటుంబాలకు కోటి పరిహారం

**విశాఖపట్నం ఆగస్టు 26, ప్రభాతవార్త:** సినర్జీస్ ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మరో ఇద్దరు సోమవారం మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. శనివారం చికిత్స పొందుతూ జార్ఖంగ్‌కుకు చెందిన రొయ్య అంగిరియా (22) మృతి చందగా మరో ఇద్దరు సోమవారం మృతి చెందారు. మరొకరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. శుక్రవారం పరవాడ ఫార్మాసిటీలో సెనర్జిస్‌లో యాక్టివ్ ఇన్ గ్రేడియంట్స్‌లో ప్రమాదం జరిగింది ఈ సంఘటనలో నలుగురు కార్మికులు రోయా అంగిరియా, కె.సూర్యనారాయణ, పి.లాల్‌సింగ్, కె.వైభవ్ తీవ్ర గాయాల పాలైయ్యారు. దీంతో వారిని చికిత్స కోసం వీరిని ఇండస్ ఆసుపత్రిలో చేర్పించారు.

**మృతుల కుటుంబాలకు రూ.కోటి పరిహారం**

సినర్జీస్ కంపెనీ బాధితులకు పరిహారం ఇస్తున్నట్లు హోంమంత్రి అనిత తెలిపారు. ఈ ప్రమాదంలో మృతి చెందిన ముగ్గురి కుటుంబాలకు రూ.కోటి చొప్పున పరిహారం ఇస్తున్నట్లు చెప్పారు. అచ్యుతాపురం సెజ్, పరవాడసినర్జీస్ కెంపెనీ ఈ రెండు ప్రమాదాల్లోనూ బాధితులను ఆదుకున్నది కూటమి ప్రభుత్వ మేనన్నారు. కార్మికుల కుటుంబాలను అడ్డం పెట్టు కొని వైఎస్సార్సీ నేతలు రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. ప్రమాదం జరిగిన కొన్ని గంటల్లోనే సిఎం చంద్రబాబువచ్చి బాధితులకు భరోసా కల్పించారని గుర్తుచేసారు.

# ఘాట్‌లో ఘోర ప్రమాదం



ప్రమాదంలో నుజ్జునుజ్జయిన కారు

### కారును ఢీకొన్న లారీ
### ఐదుగురు అక్కడికక్కడే మృతి
### కర్నూలు-చిత్తూరు జాతీయ రహదారిపై గువ్వల చెరువు వద్ద దుర్ఘటన

**రామాపురం, ఆగస్టు 26, ప్రభాతవార్త:** కర్నూలు - చిత్తూరు జాతీయ రహదారిలోని రామాపురం మండలం గువ్వలచెరువు ఘాట్‌రోడ్డులోని నాలుగో మలుపు వద్ద కారు లారీని ఢీకొని వెంకటమ్మ, నాగలక్ష్మి, నాగయ్యతో పాటు లారీ డ్రైవరు కార్ డ్రైవరు మృతి చెందినట్లు రామాపురం ఎస్ఐ వెంకటసుధాకర్‌రెడ్డి తెలిపారు. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. వైఎస్ఆర్ జిల్లా చక్రాయపేట మండలం కొండివారిపల్లె కుప్పం గ్రామానికి చెందిన చిన్న వెంకటమ్మ భర్త సత్యనారాయణ ఇటీవల చనిపోగా వెంకటమ్మ తన వరుసకు కోడలు ఐన నాగలక్ష్మి తమ్ముడు నాగయ్యతో కలిసి కారు బాడుగకు తీసుకుని కారులో వేంపల్లె, కడప నుండి చక్రాయపేటకు వెళుతుండగా గువ్వలచెరువు ఘాట్‌రోడ్డు వద్దకు రాగానే రాయచోటివైపు నుంచి కడప వైపు వెళ్తున్న అమరరాజా బ్యాటరీకి చెందిన లారీ ఢీకొని డ్రైవర్‌తో సహా ఐదుగురు మర >>2

# 25 మంది మావోయిస్టుల లొంగుబాటు



**బీజాపూర్, ఆగస్టు 26:** ఛత్తీస్‌గఢ్‌లోని బిజాపూర్‌జిల్లాలోపెద్ద సంఖ్యలోనక్సలైట్లు పోలీసుల ఎదుట లొంగిపోయారు. వీరిలో ఐదుగురిపై మొత్తంగా 28 లక్షల రూపాయల రివార్డు ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. కమ్యూనిస్టుపార్టీ ఆఫ్ ఇండియా (మావోయిస్టు)కు చెందిన వీరంతా గంగ్లూర్, భైరామ్‌గఢ్ ఏరియా కమిటీల్లో క్రియాశీలకంగా పనిచేసేవారని వీరిలో ఇద్దరు మహిళలు కూడా ఉన్నట్లు బిజాపూర్ ఎస్పీ జితేంద్రకుమార్‌యాదవ్ తెలిపారు.

శంబటిమద్కం(23), జ్యోతి పునెం(27) మహేశ్ తేలంపై ఒక్కొక్కరి తలపై రూ.8 లక్షలచొప్పున రివార్డు ఉందన్నారు. శంబటి అనే మహిళ 2012నుంచి ఉద్యమంలోచురుగ్గా ఉండేవారని 2020లో సుక్మా జిల్లాలో 2021లో బిజాపూర్‌లో భద్రతా సిబ్బందిపై జరిగిన భారీ దాడుల ఘటనల్లో ఆమెపాత్ర ఉందని తెలిపారు. విష్ణుకర్తమ్ అలియాస్‌మోను, జైదేవ్ >>2



## రహదారి భద్రతకు
# ప్రత్యేక చర్యలు
### ప్రమాదాల నివారణపై దృష్టిపెట్టిన ప్రభుత్వం

**విజయవాడ ఆగస్టు 26 ప్రభాతవార్త ప్రతినిధి:** రహదారి ప్రమాదాల నివారణపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టిని పెట్టింది. రాష్ట్రంలో ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి అక్కడ ప్రత్యేక భద్రతా చర్యలు తీసుకుంటుందని సిఎం చంద్రబాబునాయుడు తెలిపారు. గత కొన్నేళ్లుగా తరచూ ఒకే ప్రాంతంలో పలు ఘోర ప్రమాదాలు జరిగాయి. అలాంటి 47 ప్రధాన బ్లాక్ స్పాట్లను గుర్తించిన అధికారులు వీటి నివారణకు తక్షణమే 2.87 కోట్ల నిధులు ఇవ్వాలని అడిగినా వైఎస్సార్సీ ప్రభుత్వం ఇవ్వలేదు. కనీసం రోడ్లపై వేసే రంగులకూ నిధులు విదల్చని దుస్థితి. నిధులు అధికారాలు లేక, రోడ్ సేఫ్టీ కౌన్సిళ్లు నిర్వీర్యమయ్యాయి. ప్రమాదం జరగని, ప్రాణాలు పోనీ రోజంటూలేదు. గత ఐదేళ్లలో వైఎస్సార్సీ ప్రభుత్వ నిర్లక్ష్యంతో గంటకు ఇద్దరు రోజుకు 58 మంది, నెలకు 1700 ఏడాదికి సగటున 20వేలకు పైగానే ప్రమాదాల కారణంగా రోడ్డున పడ్డారు. రహదారులు రోజూ నెత్తురోడుతున్నా అడ్డుకట్ట వేయడంలో గత ప్రభుత్వం ఘోరంగా విఫలమైంది. నివారణపై కనీస శ్రద్ధ చేపలేదు. వాహనదారులకు భద్రత భరోసా కల్పించే విధిని విస్మరించారు. ప్రభుత్వం నుంచి నిధులు రాక పనులు పూర్తికాక రోడ్లు ప్రమాదాలకు నిలయాలయ్యాయి. దీంతో ఇప్పటికీ రోడ్లపై రక్తపాతం కొనసాగుతూనే ఉంది. కూటమి ప్రభుత్వం రహదారి ప్రమాదాల నివారణపై దృష్టి పెట్టింది.

సిఎం చంద్రబాబు రోడ్ సేఫ్టీ కౌన్సిళ్ల బలోపేతానికి నిర్ణయించారు. తరచూ ప్రమాదాలు జరిపే ప్రదేశాలను గుర్తించి భద్రతా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. తనిఖీలు, జరిమానాలు ద్వారా వచ్చే సొమ్ములో 30 శాతాన్ని రోడ్ సేఫ్టీ కౌన్సిల్‌కు నిధిగా కేటాయించాలన్నా నిబంధనలు ఉన్నా జగన్ సర్కార్ పట్టించుకోలేదన్నారు. అందుకే ఏటా కనీసం 100కోట్ల రూపాయలు రోడ్‌సేఫ్టీ కౌన్సిల్‌కు జమ చేయాలని తొలి విడతగా 40 కోట్లనిధులు విడుదల చేస్తున్నట్లు సిఎం తెలిపారు. దీంతో రోడ్ సేఫ్టీ కౌన్సిల్ ద్వారా త్వరలోనే బ్లాక్ స్పాట్ల నిర్మూలన కార్యక్రమాన్ని చేపట్టమన్నారు. రోడ్లపై అతి వేగంగా వస్తోన్న వాహనా >>2

27-8pg2exHMNWJQE.qxd:27-8pg2exHMNWJQE.qxd 1/1/02 6:56 AM Page 1





సోమవారం సింగపూర్‌లో అధ్యక్షుడు షణ్ముగరత్నంతో భేటీ అయిన కేంద్రమంత్రులు నిర్మలా సీతారామన్, ఎస్. జైశంకర్, పీయూష్ గోయల్ తదితరులు

# ముంచేస్తున్న 'గాలి'

## 2030 నాటికి 76 నగరాల్లో భారీగా పెరగనున్న వాయు కాలుష్యం

**న్యూఢిల్లీ, ఆగస్టు 26:** దేశంలోని 76 నగరాల్లో వాయు కాలుష్యంపై సెంటర్ ఫర్ స్టడీ ఆఫ్ సైన్స్, టెక్నాలజీ అండ్ పాలసీ (సిఎస్‌టిఇపి) కాలక అధ్యయనం నిర్వహించింది. ఇందులో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. కాలుష్యాన్ని తగ్గించేందుకు నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రామ్ నిర్దేశించిన లక్ష్యాల్లో కొన్ని నగరాలు మాత్రమే రాబోయే కాలంలో టార్గెట్‌ను అందుకునే అవకాశం ఉందని అధ్యయనం పేర్కొంది. 2019లో నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రామ్‌ను కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన విషయం తెలిసిందే. జాతీయ నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా లేని 131 నగరాల్లో గాలి నాణ్యతను మెరుగుపరచడమే దీని లక్ష్యం. 2030 నాటికి కేవలం ఎనిమిది నగరాలు మాత్రమే ఉద్గారాలను 40 శాతం తగ్గించగలవని రెండున్నరేళ్లపాటు నిర్వహించిన అధ్యయంలో తేలింది. అంతేకాదు 2019తో పోలిస్తే 2030 నాటికి ఆయా నగరాల్లో ఉద్గారాలు 11 నుంచి 45 శాతం వరకు పెరిగే అవకాశం ఉందని పేర్కొంది. ఆయా నగరాల్లో గాలి నాణ్యత పిఎం 10, పిఎం 2.5, ఎస్‌ఒ 2, ఎస్‌ఒ ఎక్స్ అనే నాలుగు నిర్దిష్ట కాలుష్య కారకాలను దృష్టిలో పెట్టుకొని అధ్యయనం నిర్వహించింది. 2019ని ఆధార సంవత్సరంగా తీసుకొని 2030 నాటికి కాలుష్య కారకాలు ఎంతవరకు పెరుగుతాయి? లేదా తగ్గుతాయో తెలుసుకునేందుకు అధ్యయనం ప్రయత్నించింది. అధ్యయనం ఫలితాల్లో 70 శాతం కంటే ఎక్కువ నగరాల్లో రవాణా,



దేశీయ ఇంధన వినియోగ సర్వేలకు వ్యతిరేకంగా ధ్రువీకరించబడ్డాయి. ఆయా నగరాల్లో వాయు కాలుష్యాన్ని అరికట్టేందుకు సరైన ప్రణాళిక రూపొందించకపోతే 2030 నాటికి అత్యంత హానికరమైన వాయు కాలుష్య కారకమైన పిఎం 2.5 పరిమాణం పెరుగుతుందని అధ్యయం పేర్కొంది.

వాయు కాలుష్యం తగ్గించేందుకు పరిశ్రమలు, రవాణా, నిర్మాణం, వ్యర్థాలను బహిరంగంగా కాల్చివేతపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని.. తద్వారా నేషనల్ క్లీన్ ప్రోగ్రామ్ లక్ష్యాలను సాధించవచ్చని అధ్యయం స్పష్టం చేసింది. బెంగళూరులో సెంటర్ ఫర్ స్టడీ ఆఫ్ సైన్స్, టెక్నాలజీ అండ్ పాలసీ నిర్వహించనున్న ఇండియన్ క్లీన్ ఎయిర్ సమ్మిట్ 6వ ఎడిషన్‌లో అధ్యయనం ఫలితాలకు సంబంధించిన విజువలైజేషన్ పోర్టల్‌ను ప్రారంభించనున్నారు.

# పరిశ్రమలు కొత్తపుంతలు

>> దారులు ఏపి వైపు కన్నెత్తి చూడాలన్నా భయపడే స్థితికి చేరారు. సేవారంగంలో పెట్టుబడులు రాబట్టడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం శ్రాయశక్తుల కృషి చేస్తుంది. సేవారంగం విస్తరిస్తే యువతకు పెద్ద సంఖ్యలో ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పన, పర్యాటక రంగంపై దృష్టి పెట్టి స్థానిక యువతకు ఉపాధి కల్పన దిశగా ప్రభుత్వం అడుగులు. మన రాష్ట్రంలో తయారైన వస్తు ఉత్పత్తిలో నాణ్యతకు పెద్దపీట, ఎంఎస్‌ఎంఇలతో స్థానిక యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పన జరుగుతుంది. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహిస్తే చిన్న, మధ్య తరగతి పరిశ్రమల స్థాపన జరుగుతుంది. ఆయా పరిశ్రమలకు అవసారలకు అనుగుణంగా యువతకు నైపుణ్య శిక్షణ ఇవ్వడం వలన వారు అవకాశాలను అందిపుచ్చుకుంటారు. దీంతో రెండు వైపులా లాభం ఉండటంతో ప్రభుత్వాలు ఎంఎస్‌ఎంఇల స్థాపనపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నాయి. అయితే ఎంఎస్‌ఎంఇలకు అనుమతులు ఇవ్వడానికి కూటమి ప్రభుత్వం సింగిల్ విండో పాలసీని అనుసరించడంపై పారిశ్రామికవేత్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

పారిశ్రామిక వాడల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తే మెరుగైన ఫలితాలు అందిపుచ్చుకోవచ్చు పారిశ్రామిక వాడల్లో అంతర్గత రోడ్లు, అంతరాయం లేని విద్యుత్ సరఫరాలతో పాటు పారిశ్రామిక వాడలకు హైవేలకు అనుసంధానం, అలాగే నీటి సౌకర్యం గ్యాస్ సరఫరా, మెరైన్ అవుట్ ఫాల్ వంటి ఏర్పాటు చేయడం వలన అద్భుత ఫలితాలు సాధించగలమన్నారు.

# సార్! మీ పెళ్లెప్పుడు?

## 30 యేళ్లుగా ఇదే ఒత్తిడి: కాశ్మీరీ యువతల ప్రశ్నకు రాహుల్ జవాబు

**శ్రీనగర్, ఆగస్టు 26:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీముందు మరోసారి పెళ్లిప్రస్తావన వచ్చింది. వివాహం ఎప్పుడు చేసుకుంటా రనికాశ్మీరీ యువతులు అడిగినప్రశ్నకు జవాబిస్తూ ఇరవై 30 ఏళ్లుగా ఈ ఒత్తిడిని అధిగమించానని చెప్పారు. ఇటీవల జమ్ముకాశ్మీర్‌లోపర్యటించిన రాహుల్ శ్రీనగర్‌కు చెందిన పలువురు విద్యార్థినులతో ముచ్చటించారు. ఈ సందర్భంలో పెళ్లి చేసుకోవడంపై కుటుంబసభ్యులనుంచి ఒత్తిడి వస్తోందా అని రాహుల్ వారిని ప్రశ్నించారు. అదే సమయంలో మీపెళ్లిఎప్పుడు అంటూ రాహుల్‌నే ఎదురుప్రశ్నవేసారు. దానికి నవ్వుతూ బదులిచ్చిన ఆయన 20-30 ఏళ్లనుంచి ఈ ఒత్తిడినిఅధిగమించా అంటూ సమాధానం ఇచ్చారు. వివాహం గురించి తదుపరిప్రణాళికలు ఏంటని రాహుల్‌నుప్రశ్నించగా ప్రస్తుతానికి అటువంటిదేమీ లేదని అన్నారు. అయినావాటిని తోసిపుచ్చలేమనిచెప్పారు. దాంతో వివాహానికి మమల్నీ ఆహ్వానించండి అంటూ అక్కడున్న విద్యార్థినులుకోరగా తప్పకుండా పిలుస్తానంటూ రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు. ఇందుకు



సంబంధించినవిడియోను తన ఎక్స్ ఖాతాలో పోస్టుచేసారు. ఈ ఏడాదిజరిగిన లోక్‌సభ ఎన్నికల సమయంలో కూడా రాహుల్ వివాహం గురించి ప్రస్తావన వచ్చింది. సోదరి ప్రియాంక గాంధీతోకలిసి రాయ్‌బరేలిలో ఎన్నికలప్రచారంలో పాల్గొన్న ఆయనకు పార్టీ అభిమానుల నుంచి ఇదే ప్రశ్న ఎదురయింది. పెళ్లి ఎప్పుడు చేసుకుంటారు అన్న ప్రశ్నకు ఇక తొందరగా చేసుకోవాలి అని బదులిచ్చారు.

# విద్యుత్ సిబ్బంది బదిలీలకు మార్గదర్శకాలు

**విజయవాడ ఆగస్టు 26 ప్రభాతవార్త ప్రతినిధి:** విద్యుత్ సంస్థల్లో బదిలీల కసరత్తును అధికారులు ప్రారంభించారు. ప్రజలతో నేరుగా సంబంధాలున్న విభాగాల్లోర పనిచేసే సిబ్బంది ఒకే చోట ఐదేళ్లు అంతకుమించి పనిచేస్తున్న వారిని బదిలీ చేయాలని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. బదిలీల మార్గదర్శకాల ప్రకారం సిబ్బంది జాబితానువిద్యుత్ సంస్థలు సిద్దంచేస్తున్నాయి. ప్రజలతో నేరుగా సంబంధాలుండే దక్షిణ విద్యుత్ పంపిణీ సంస్థ కేంద్ర విద్యుత్ పంపిణీ సంస్థ, తూర్పు విద్యుత్ పంపిణీ సంస్థ ఐదేళ్లు అంతకుమించి ఒకే చోట పనిచేస్తున్న సిబ్బందిని బదిలీ చేయాలని నిర్ణయించాయి. ఏ సంస్థ పరిధిలో ఎంత మంది బదిలీ పరిధిలోకి వస్తారన్న జాబితాను అధికారులు సిద్ధం చేస్తున్నారు.

మారిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో తమకు అనుకూలమైన పోస్టింగుల కోసం ఇప్పటికే ఎవరిస్థాయిలో వారు ప్రయ త్నాలు మొదలుపెట్టారు ఏపీ ట్రాన్స్‌కో, జెన్‌కో లను నేరుగాప్రజలతో సంబంధాలు లేని విభాగా లుగా సంస్థలు పరిగణించాయి. ఈ రెండు సంస్థల్లో కేవలం అభ్యర్థనల మేరకే బదిలీలు చేయాలని అదికారులు నిర్ణయించారు. ఈ మేరకు అంతర్గత ఉత్తర్వులిచ్చారు.



సోమవారం నాగ్‌పూర్‌లో సౌరశక్తితో పనిచేసే ట్రై సైకిళ్లను పంపిణీ చేసిన కేంద్ర మంత్రి గడ్కరీ

# వెంకట రెడ్డిపై విచారణ

>> కార్యదర్శి నుంచి అనుమతి పొందారు. ప్రాథమిక విచారణ కొనసాగిస్తున్నారు. ఈ నివేదిక ఆధారంగా తదుపరి చర్యలుచేపట్టనున్నారు. విజి వెంకటరెడ్డి ఈనెల 31న పదవీ విరమణ చేయాల్సి ఉంది. ప్రస్తుతం ఆయన సస్పెన్షన్‌లో ఉన్నందున పదవీ విరమణ చేయడం సాధ్యం కాదు. గనుల లీజులకేటాయింపు, ఇసుక టెండర్ల ఖరారు. ఒప్పందాల్లో వెంకటరెడ్డి పలు నిబంధనలు ఉల్లం ఘించి అక్రమాలకు పాల్పడినట్లు ఎసిబి గుర్తించింది. వాటికి సంబంధించిన దస్త్రాలను పరిశీలిస్తోంది. ఇసుక గుత్తేదారు సంస్థ జెపి పవర్ వెంచర్స్ ప్రభుత్వానికి రూ.800 కోట్లు బకాయి ఉన్నప్పటికీ సంస్థకు ఎన్‌వోసీ ఎలా జారీ చేశారు. ఎవరి ఆదేశాలమేరకు చేశారనే వివరాలు సేకరిస్తోంది.

# రెవెన్యూ సదస్సులు

>> రోజు సదస్సులు నిర్వహిస్తామని చెప్పారు. భూ ఆక్రమణలు, 22 ఏ భూముల అక్రమాలతో పాటు అన్ని రెవిన్యూ సంబంధిత సమస్యలపై అర్జీలు స్వీకరిస్తామని తెలిపారు. ప్రతి గ్రామానికి తాహశీల్దార్‌తో పాటు ఏడుగురు అధికారులు వచ్చి ప్రజల నుండి అర్జీల స్వీకరిస్తారని చెప్పారు. ప్రతి అర్జీని ఆన్‌లైన్ చేసి అవసరమైతే క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రతి సమస్యపైన విచారణ జరిపి ఏం చర్యలు తీసుకున్నామో ఫిర్యాదుదారులకు తెలియజేస్తామని చెప్పారు. చంద్రబాబు నేతృత్వంలో ఈ అన్యాయానికి అడ్డకట్టవేస్తుంద న్నారు. భూముల హక్కుదారులకు వర్తింపచేస్తామన్నారు. రూ.700 కోట్లు పెట్టి మాజీ సిఎం జగన్ భూ సర్వే రాళ్లపై పేర్లు వేయించుకున్నాడన్నారు.రాష్ట్రంలో త్వరలో మహిళలకు ఉచిత బస్సు సదుపాయం కల్పిస్తామన్నారు.

వారికి ఏ వాగ్దానాలైతే చేసామో వాటిని పరిష్కరిస్తామన్నారు.ఇకపై జిల్లా,నియోజకవర్గాల స్థాయిలో ప్రజాదర్బర్ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు.ఇక్కడ తీసుకుని ప్రతి అర్జీకి పరిష్కారం ఉంటుందన్నారు.

# ప్రత్యేక చర్యలు

>> లను గుర్తించేందుకు స్పీడ్ గన్ను, బ్రీత్ ఎనలైజర్లు, డ్యాష్ బోర్డు కెమెరాలు, ట్యాబ్స్ కొనుగోలు కోసం 10.69 కోట్లు ఇవ్వాలని ప్రతిపాదనలు పంపగా గత ప్రభుత్వం మూలన పడేసింది. వీటికి కూటమి ప్రభుత్వం నిధులు కేటాయించింది. రహదారులపై వేగంగా వస్తోన్న వాహనాలను గుర్తించి వారికి జరిమానాలు విధించడం సహా తగిన చర్యలు తీసుకునేందుకు నిధులు అవసరం. వాటిని ఇవ్వాలని కోరినా గత ప్రభుత్వం పట్టించుకోలేదు. సీఎం చంద్రబాబు వీటన్నింటికీ తక్షణం నిధులు కేటాయింపులు జరిపి కొనుగోలు చేయాలని ఆర్థిక శాఖ అధికారులను ఆదేశించారు.

# ఘోర ప్రమాదం

>> ణించారు. లారీ లోయలో పడి లారీ డ్రైవర్ కూడా మరణించారు.

ఐదు మంది అక్కడికక్కడే మృతి చెందారు. సంఘటనా స్థలాన్ని కడప జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు లక్కిరెడ్డిపల్లె సిఐ కొండా రెడ్డి, రామాపురం ఎస్‌ఐ వెంకటసుధాకర్‌రెడ్డి, సిబ్బంది, సికెదిన్నె ఎస్‌ఐ సిఐ మృతులను కారులో నుండి బయటకు లాగారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ వెంకటసుధాకర్‌రెడ్డి తెలిపారు.

# లొంగుబాటు

>> పొడియంలపైనా రివార్డు ఉందన్నారు. మావోయిస్టుభావజాలంపట్ల నిరాశ ఉద్యమనేతల దౌర్జన్యాలను ఎత్తిచూపుతూ వారు లొంగిపోయినట్లు ఎస్పీ తెలిపారు.తమ ఎదుట లొంగిపోయిన వారికి రూ.25 వేలు చొప్పున సాయంతోపాటు ప్రభుత్వ పాలసీ ప్రకారం పునరావాసాన్ని కల్పిస్తామని ఎస్పీ వెల్లడించారు. బిజాపూర్ జిల్లాలో ఈ ఏడాదిలో ఇప్పటివరకూ 170 మంది సరెండర్‌కాగా 346 మంది నక్సలైట్లు అరెస్టు అయ్యారని ఎస్పీ తెలిపారు.

# అన్న క్యాంటీన్లు

>> దీనిపై కమిటీ వేశామన్నారు. కమిటీ నివేదిక వచ్చాక తదుపరి చర్యలుంటాయన్నారు. పురపాలకశాఖలోని సమస్యలను ఆరునెలల్లోపు పరిష్కరిస్తామని మంత్రి తెలిపారు. సోమవారం ఉదయం కుటుంబంతో కలసి ఆయన తిరుమలకు చేరుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్‌లో శ్రీవారిని దర్శించుకున్నారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 26/08/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:9
1st Prize Rs.100000/- 360366
2nd Prize Rs.7000/- 97876
3rd Prize Rs.3500/-
05596 10088 11595 15792 26977
52598 63699 69466 70637 94357
4th Prize Rs.200/-
1125 4060 5422 5776 6287
6578 6628 7494 8143 9760
5th Prize Rs.100/-
2170 3337 3544 3918 4934
5275 6460 9245 9700 9920
6th Prize Rs.50/-
0008 1427 3943 5472 7495 9015
0090 1757 3980 5489 7501 9186
0110 1758 4045 5655 7537 9242
0191 1888 4143 5809 7670 9297
0395 1925 4204 5932 8064 9337
0625 2067 4303 5996 8226 9392
0867 2330 4360 6020 8330 9405
0880 2366 4444 6077 8352 9499
0995 2395 4660 6463 8427 9559
0997 2412 4671 6544 8456 9562
1023 2509 4682 6573 8469 9637
1145 2521 4715 6577 8471 9655
1197 2677 4837 6722 8548 9839
1233 3028 4891 6725 8757 9921
1246 3293 4971 7015 8780 9974
1393 3507 5145 7153 8826
1425 3540 5211 7279 8974

SINGAM SERIES Dr No:9
1st Prize Rs.100000/- 603540
2nd Prize Rs.7000/- 93106
3rd Prize Rs.3500/-
10284 12770 28053 32294 62227
63209 77570 80974 83843 95158
4th Prize Rs.200/-
0503 0633 2844 2953 3081
5039 8801 9633 9873 9994
5th Prize Rs.100/-
0037 1155 2031 3589 5376
5901 6065 6097 6223 9995
6th Prize Rs.50/-
0155 1825 3146 4709 5840 7786
0231 1967 3473 4976 5843 7912
0232 2123 3618 5003 6262 8111
0240 2155 3629 5028 6324 8388
0371 2187 3652 5042 6341 8410
0439 2219 3659 5102 6354 8659
0587 2239 3678 5106 6392 8749
0693 2273 3915 5120 6636 9049
0890 2357 4128 5121 6645 9081
0917 2420 4264 5249 6929 9362
0938 2481 4332 5327 7105 9432
0978 2524 4410 5391 7267 9580
1352 2644 4413 5431 7355 9825
1408 2658 4514 5498 7389 9896
1474 2714 4538 5575 7411 9917
1662 2904 4612 5696 7417
1705 2921 4682 5823 7729

KUIL SERIES Dr No:9
1st Prize Rs.100000/- 214329
2nd Prize Rs.7000/- 08313
3rd Prize Rs.3500/-
04528 09995 17187 43714 50235
65582 70976 85520 90876 93732
4th Prize Rs.200/-
1111 1204 1370 2383 3017
3304 6456 7421 7822 8924
5th Prize Rs.100/-
0519 0927 3146 3436 4607
5053 7047 8289 9293 9827
6th Prize Rs.50/-
0104 1373 2863 5013 7281 8789
0204 1466 2954 5034 7335 8868
0238 1612 3083 5569 7338 8889
0288 1753 3215 5753 7343 8927
0383 1813 3341 5796 7430 8961
0567 1927 3412 5865 7614 9177
0651 1983 3522 5885 7633 9186
0826 2022 3624 5915 7722 9201
0847 2142 3673 5998 7786 9283
0974 2149 3759 6110 7828 9372
0985 2218 3901 6454 7880 9686
1005 2244 4180 6508 7952 9716
1030 2326 4252 6814 8224 9810
1049 2402 4415 6902 8320 9855
1055 2683 4618 6948 8439 9912
1175 2756 4639 7046 8605
1356 2812 4648 7162 8769

ROSA SERIES Dr No:9
1st Prize Rs.100000/- 972718
2nd Prize Rs.7000/- 93370
3rd Prize Rs.3500/-
07108 20632 35222 41675 53768
82440 89392 89888 90104 99926
4th Prize Rs.200/-
0859 1120 2178 2536 3019
3440 4196 4622 5483 7549
5th Prize Rs.100/-
1747 1801 2558 3042 4043
6762 7063 7686 9235 9864
6th Prize Rs.50/-
0283 1734 2469 4348 7157 8769
0345 1755 2987 4377 7314 8797
0351 1769 3063 4447 7375 8886
0475 1852 3092 4478 7415 8902
0572 1868 3171 4638 7523 8918
0659 1955 3283 5076 7540 8951
0747 1972 3345 5081 7627 9285
0759 2094 3375 5228 7663 9320
0787 2097 3388 5398 7694 9425
0928 2168 3592 5652 7795 9511
1091 2183 3605 5680 7918 9526
1169 2256 3611 6193 7977 9753
1245 2337 3889 6385 8041 9940
1299 2370 3967 6576 8130 9950
1352 2396 4140 6601 8216 9993
1490 2403 4199 6614 8453
1547 2460 4247 6671 8462

DEAR SERIES Dr No:9
1st Prize Rs.100000/- 613234
2nd Prize Rs.7000/- 70095
3rd Prize Rs.3500/-
00708 01498 18163 30900 33297
62590 83351 85312 93306 99296
4th Prize Rs.200/-
1062 2640 3222 3734 4689
6053 6334 7095 8425 8626
5th Prize Rs.100/-
1967 1978 2131 4031 4381
5702 7309 7966 8252 8522
6th Prize Rs.50/-
0064 1614 3194 5044 7579 8636
0155 1768 3242 5076 7637 8642
0230 1966 3271 5190 7767 8655
0276 1983 3305 5567 7791 8928
0324 2134 3366 5800 7835 9039
0464 2257 3379 5808 7867 9042
0473 2578 3402 5845 7892 9050
0742 2582 3604 6012 7902 9153
0745 2603 3702 6137 7958 9160
0798 2607 3747 6233 8092 9202
1220 2619 3774 6280 8200 9519
1291 2691 3855 6546 8206 9552
1360 2751 3997 6836 8302 9587
1456 2942 4065 6849 8373 9758
1519 2962 4233 7122 8501 9801
1528 3017 4313 7406 8608
1538 3050 4652 7430 8625

THANGAM SERIES Dr No:9
1st Prize Rs.100000/- 863621
2nd Prize Rs.7000/- 91879
3rd Prize Rs.3500/-
33287 33809 44353 49768 66909
83254 86591 90165 96687 99778
4th Prize Rs.200/-
1314 2731 3150 3492 3610
3823 4800 6050 9666 9890
5th Prize Rs.100/-
1676 3976 4502 4507 5661
5735 6124 9019 9530 9894
6th Prize Rs.50/-
0000 1304 2827 4600 6732 8154
0285 1354 3022 5150 6978 8192
0289 1456 3056 5178 6994 8208
0398 1477 3075 5243 7003 8306
0434 1512 3123 5349 7252 8394
0672 1819 3155 5351 7253 8807
0711 1864 3203 5368 7270 9097
0712 1998 3208 5439 7281 9159
0778 2015 3246 5966 7419 9418
0835 2021 3360 5986 7455 9755
0885 2119 3497 6018 7569 9779
0942 2140 3505 6221 7591 9831
0954 2163 3779 6280 7718 9834
0963 2268 3885 6335 7743 9898
1044 2474 4063 6354 7783 9941
1053 2554 4398 6709 7898
1265 2626 4463 6730 7954

THE GOVERNMENT OF BODOLAND
Results of 26/08/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:9
1st Prize Rs.100000/- 488944
2nd Prize Rs.7000/- 15251
3rd Prize Rs.3500/-
02071 26172 30475 31176 49155
49387 61592 70318 95401 96202
4th Prize Rs.200/-
0306 4570 4969 7267 7412
8417 8518 8620 9049 9768
5th Prize Rs.100/-
0257 0297 3453 4499 5197
5558 5906 6397 7794 9619
6th Prize Rs.50/-
0084 1935 3897 5106 6319 8008
0088 1961 3974 5163 6323 8544
0108 2133 4003 5277 6342 8584
0124 2211 4049 5466 6428 8604
0336 2270 4101 5478 6442 8720
0671 2316 4326 5509 6667 8779
0956 2480 4440 5510 6781 8928
1170 2718 4644 5597 6831 9024
1294 2731 4730 5648 6841 9059
1316 2829 4808 5810 6942 9071
1323 2876 4822 5890 7427 9221
1368 2884 4902 6043 7502 9416
1464 2953 4910 6056 7503 9446
1588 3369 4931 6079 7553 9837
1681 3409 4945 6093 7738 9959
1830 3659 5021 6214 7787
1877 3746 5033 6250 7882

NALLANERAM SERIES Dr No:9
1st Prize Rs.100000/- 732239
2nd Prize Rs.7000/- 86937
3rd Prize Rs.3500/-
01579 11202 23862 37649 40407
50064 76635 76921 93253 94752
4th Prize Rs.200/-
1447 2351 2949 3584 4292
4642 4799 8580 9003 9943
5th Prize Rs.100/-
1963 2198 2839 3299 4145
6142 7332 8612 8972 9036
6th Prize Rs.50/-
0017 1823 3043 4906 6744 8311
0207 1859 3263 5168 7044 8359
0551 1962 3286 5320 7054 8419
0575 2010 3347 5447 7060 8516
0718 2055 3524 5542 7098 8632
0898 2249 3590 5546 7109 8641
0916 2275 3736 5592 7205 8833
0930 2371 3853 5668 7207 9069
0931 2600 4020 5888 7213 9105
0950 2621 4068 5973 7301 9241
1052 2623 4190 6052 7387 9304
1067 2701 4224 6096 7570 9394
1099 2770 4391 6213 7611 9701
1401 2857 4552 6365 7737 9816
1561 2875 4825 6369 7739 9969
1609 2924 4865 6427 8049
1651 2989 4872 6459 8156

KUMARAN SERIES Dr No:9
1st Prize Rs.100000/- 653186
2nd Prize Rs.7000/- 98605
3rd Prize Rs.3500/-
03642 06455 20140 41088 41614
43986 44091 46146 63556 95695
4th Prize Rs.200/-
0469 0715 2385 3279 3869
4191 5890 6756 7184 8340
5th Prize Rs.100/-
0210 0452 3365 4459 5651
6647 7284 8171 9234 9574
6th Prize Rs.50/-
0032 2313 3302 4533 6602 8275
0104 2333 3318 4623 6645 8299
0137 2409 3355 4707 6712 8331
0158 2437 3415 4716 6902 8430
0367 2449 3493 4748 7173 8573
0627 2455 3511 4761 7212 8646
0718 2468 3782 4913 7325 8841
0835 2473 3842 4949 7370 8887
1193 2830 3885 4958 7562 8928
1287 2905 3937 5151 7577 8940
1322 2968 3946 5242 7727 9129
1482 2975 3958 5263 7891 9351
1530 3001 3969 5310 7970 9621
1859 3029 4015 5612 8071 9634
1995 3102 4107 5627 8105 9933
2075 3219 4151 5766 8192
2239 3288 4176 6359 8203

VISHNU SERIES Dr No:9
1st Prize Rs.100000/- 956748
2nd Prize Rs.7000/- 79935
3rd Prize Rs.3500/-
18435 23927 25608 32664 35542
36025 42507 56073 85181 91189
4th Prize Rs.200/-
2905 3479 4286 5826 6297
7337 7512 8188 8546 9511
5th Prize Rs.100/-
3029 3484 5368 5405 6174
6632 6705 6793 7476 9214
6th Prize Rs.50/-
0112 1965 3442 5011 6785 8164
0268 2128 3521 5100 7195 8179
0310 2440 3704 5149 7257 8238
0352 2459 3868 5243 7294 8248
0529 2488 3925 5296 7295 8337
0537 2504 3935 5307 7323 8359
0664 2522 3946 5316 7467 8403
0682 2596 3953 5481 7626 8551
0816 2604 4114 5793 7763 8883
0839 2618 4139 5933 7777 9183
0896 2695 4266 6059 7789 9286
1046 2876 4304 6085 7818 9440
1104 3019 4349 6247 7926 9752
1196 3031 4424 6261 7951 9811
1412 3089 4555 6292 7998 9957
1436 3235 4587 6640 8025
1565 3242 4862 6726 8149

SWARNALAXMI SERIES Dr No:9
1st Prize Rs.100000/- 913870
2nd Prize Rs.7000/- 24571
3rd Prize Rs.3500/-
13449 13510 35770 46434 46681
57181 68825 79751 81410 92498
4th Prize Rs.200/-
0365 1241 1657 2415 3097
3490 4123 4768 6733 8095
5th Prize Rs.100/-
0141 0995 2913 3582 4197
4268 4773 6742 7167 8793
6th Prize Rs.50/-
0022 1549 3677 5379 7345 9016
0065 1604 3939 5439 7356 9101
0203 1671 3953 5472 7635 9131
0257 1796 4076 5601 7647 9162
0331 1895 4446 5680 7712 9382
0334 1927 4465 5740 7816 9512
0463 1937 4548 5802 7993 9534
0557 2100 4572 6050 8008 9549
0650 2145 4669 6081 8013 9685
0660 2257 4686 6082 8025 9736
0710 2283 4813 6470 8123 9741
0715 2337 4840 6683 8176 9776
0758 2597 4921 6806 8346 9798
1123 2625 5074 6901 8422 9948
1225 2987 5145 6950 8644 9997
1309 3078 5165 7002 8695
1472 3380 5189 7264 8943

LION SERIES Dr No:9
1st Prize Rs.100000/- 745681
2nd Prize Rs.7000/- 78361
3rd Prize Rs.3500/-
12620 12965 23141 23787 34996
56237 56906 67623 89487 91322
4th Prize Rs.200/-
0001 3210 4383 4711 4904
5336 5663 6502 8441 9900
5th Prize Rs.100/-
1527 1730 2764 2834 3627
4487 4975 6648 9216 9645
6th Prize Rs.50/-
0257 1727 3570 5645 6762 8911
0367 1755 3653 5667 6900 8915
0444 1772 3841 5706 7096 9074
0463 2038 3991 5722 7212 9112
0477 2223 4136 5783 7356 9140
0482 2287 4196 5793 7487 9196
0522 2332 4252 6039 7781 9199
0612 2414 4265 6140 7799 9206
0629 2434 4650 6264 7806 9207
0960 2635 4804 6327 7846 9374
1211 2810 4808 6390 8108 9490
1331 2930 5029 6397 8139 9593
1409 3201 5066 6448 8258 9871
1511 3299 5221 6482 8759 9901
1539 3386 5465 6525 8785 9964
1578 3400 5499 6532 8836
1666 3493 5592 6726 8859

# రష్యా దాడులను తిప్పికొట్టేందుకు సహకరించాలి

## యూరోపియన్ దేశాలకు జెలెన్‌స్కీ విజ్ఞప్తి

**కీవ్, ఆగస్టు 26:** రష్యా చేస్తున్న వైమానిక దాడులను తిప్పికొట్టేందుకు యూరోపియన్ దేశాలు సహకరించాలని ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోదిమిర్ జెలెన్‌స్కీ విజ్ఞప్తిచేసారు. వందకుపైగా క్షిపణులు, మరో వందకుపైగా డ్రోన్లసాయంతో రష్యా ఏకకాలం దాడులను ప్రారంభించిందని, వీటివల్ల యూరోపియన్ దేశాలకు సమీపంలో ఉన్న ప్రాంతాల్లోనే విపరీత నష్టం జరుగుతున్నదని పేర్కొన్నారు. ఉక్రెయిన్‌లోని మా కీలక ప్రాంతాలతోపాటు మ ఏవియేషన్ రంగం, యూరోపియన్ పొరుగు దేశాలు సమిష్టిగా కృషిచేస్తున్నామని, ఎఫ్ 16 యుద్ధవిమానాలు మాకు వైమానిక రంగంలో రక్షణగా నిలుస్తున్నాయని అన్నారు. ఇదే సమైకృత కొనసాగితే మధ్యప్రాచ్యంలో యూరోప్‌కు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ప్రతిచోటా కూడా జీవితాలకు, ప్రాణాలకు సమాన విలువలే ఉంటాయని ఆయన అన్నారు. ఇరాన్ క్షిపణులను కూల్చివేసేందుకు ఏవిధంగా అమెరికా ఇజ్రాయిల్‌కు సాయపడుతున్నదో తెలుసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్ ఇతర భాగస్వామ్య దేశాలు మాకు సాయం అందించే సామర్థ్యంతో ఉన్నాయని, ఈ ఉగ్రవాదం నిలిపివేసేందుకు వాటికి అపారమైన అవకాశాలున్నట్లుజెలెన్‌స్కీ పేర్కొన్నారు.

# కేఫ్ ఓనర్‌పై కాల్పులు జరిపిన నిందితులు

## ఐదుగురు అరెస్టు

**న్యూఢిల్లీ,ఆగస్టు 26:** వాయవ్య ఢిల్లీలోని సత్యానికేతన్ ప్రాంతంలో ఒక కేఫ్ బయట జరిగిన వాగ్వాదంలో కాల్పులు జరిగాయి. ఇందుకు సంబంధించి ముగ్గురు నిందితులను పోలీసులు సోమవారం అరెస్టుచేసారు. గ్లాస్ టేబుల్‌పై కూర్చునే అంశంపై కేఫ్ యజమానితో వాగ్వాదానికి దిగిన వ్యక్తులు చివరకు కాల్పులు జరిపారు. వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో హుటాహుటిన వెళ్లిన పోలీసులు అహ్మద్,ఔరంగజేబ్ అలియాస్ మంగల్ అలియాస్ మోను అనే వ్యక్తులను అరెస్టు చేసారు. మరో ముగ్గురిని అతుల్, జావేద్, ఆదిల్‌గా గుర్తించి వారినికూడా అదుపులోకి తీసుకున్నారు. నిందితులు ఈశాన్య ఢిల్లీలోని జహంగిర్‌పురికి చెందినవారని, అహ్మద్ పుట్టినరోజును జరుపుకునేందుకు ఈ కేఫ్‌కు వచ్చినట్లు తేలింది. జావేద్ ముందు కేఫ్ ఓనర్‌పై కాల్పులు ప్రారంభించాడు. ఆతనిపై పాత నేర చరిత్రకూడా ఉందని, ఆదిల్ అయితే నిరుద్యోగి అని తేలింది. అహ్మద్ ఒక పన్నీర్ వెండార్ అని ఆతడు మహీంద్రా థార్ వాహనాన్ని ఈ పార్టీకోసం మిత్రులకోసం తెచ్చినట్లు తేలింది. ఆతని మేనమామపేరిట ఈ వాహనం రిజిస్టరు అయి ఉంది. డిసిపి రోహిత్‌మీనా మాట్లాడుతూ నిందితుడి ఎస్‌యువిలో అక్రమ ఆయుధాలు ఉన్నాయని, అందువల్లనే వీటన్నింటినీ జప్తు చేస్తున్నట్లు తెలిపారు.

రాత్రి తొమ్మిది గంటలకు సౌత్ క్యాంపస్ పోలీస్ స్టేషన్‌కు కాల్‌వచ్చిందని వెంటనే అప్రమత్తం అయినట్లు తెలిపారు. కేఫ్ సిబ్బంది మాట్లాడుతూ కొందరు వ్యక్తులు రాత్రి 8.30 గంటలకు కేఫ్‌లో తినేందుకు వచ్చారని, ఒక గ్లాస్ టేబుల్‌పై ఒకరు కూర్చున్నారని, కేఫ్ యజమాని అభ్యంతరంచెప్పాడని అక్కడినుంచి ఘర్షణ మొదలయిందని డిసిపి తెలిపారు. ఆ తర్వాత మరికొందరుఅక్కడికి వచ్చి ఘర్షణ పెద్దదిచేసారని, వచ్చినవారిలో ఒకరు గాలిలోకి కాల్పులుజరిపినట్లు కేఫ్ సిబ్బంది తెలిపారు. వాగ్వాదాం చిలికిచిలికి పెద్దది అయిందని, అదే కాల్పులకు దారితీసిందన్నారు. మంగళ్, అతుల్ ఇద్దరూ కూడా వారాంతపు మార్కెట్లలో చెప్పులు అమ్ముతుంటారని డిసిపి తెలిపారు. పోలీసులు సిసిటివి ఫుటేజ్‌ను స్వాధీనంచేసుకుని ఆధారాలను రాబడుతున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 27-08-2024, మంగళవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
శ్రావణమాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, కృష్ణపక్షం,
నవమి రా.1.34,
రోహిణి మ.3.37,
వర్జ్యం ఉ.7.43-9.18,
2) రా.9.16-10.53
దు.ఉ.8.32-9.22,
2) రా.11.35-12.25
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం:** దూరప్రాంతాల నుండి ఆహ్వానాలు అందుతాయి. నూతన వ్యాపారాలు ప్రారంభిస్తారు.

**వృషభం:** ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. సన్నిహితుల నుండి కీలక సమాచారం అందుతుంది.

**మిథునం:** ప్రత్యర్థులు సైతం మిత్రులుగా మారి సాయం అందిస్తారు. ఇంటా బయటా ప్రోత్సాహం.

**కర్కాటకం :** ఆస్తి వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. వాహనాలు కొనుగోలు.

**సింహం:** గృహనిర్మాణ ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. మీలోని ప్రతిభ వెలుగులోకి వస్తుంది.

**కన్య :** ఉద్యోగులకు అదనపు బాధ్యతలు పెరిగినా సమర్థవంతంగా నిర్వహిస్తారు. స్వల్పధనలాభం.

**తుల :** ఇంటా బయటా ప్రోత్సాహకరంగా వుంటుంది. అనుకోని ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి.

**వృశ్చికం:** రాజకీయ, పారిశ్రామిక రంగాలలోని వారికి ప్రోత్సాహం లభిస్తుంది. వాహనయోగం.

**ధనుస్సు:** రుణబాధల తొలగి ఊరట చెందుతారు. నూతన ప్రయత్నాలు ఫలిస్తాయి.

**మకరం:** బంధువులను కలుసుకొని ఉల్లాసంగా గడుపుతారు. ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి.

**కుంభం:** కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం. కాంట్రాక్టులు దక్కించుకుంటారు.

**మీనం :** వృత్తి వ్యాపారాలలో లాభాలు పొందుతారు. ఆరోగ్యం పట్ల మెలకువ అవసరం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

27-8Pg3exHMNWJQE.qxd:27-8Pg3exHMNWJQE.qxd 1/1/02 5:51 AM Page 1






## కన్నులపండువగా శ్రీకృష్ణుని గ్రామోత్సవం

**శ్రీకాళహస్తి, ఆగస్టు 26 ప్రభాతవార్త** శ్రీకృష్ణాష్టమిని పురస్కరించుకొని తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రికి సమీపంలోని 'శ్రీకృష్ణుని ఆలయంలో' సంఘానికి చెందిన చెంచురత్నం యాదవ్ పర్యవేక్షణలో సంబరాలను ఘనంగానిర్వహించారు. శ్రీకృష్ణునికి వేదమంత్రోర్చరణలతో పుష్పయాగాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. పట్టణానికి సమీపంలోని అఖిల భారతయాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన శ్రీకృష్ణాలయంలో సోమవారం అష్టమి పూజలు ఘనంగా నిర్వహించారు. శ్రీకృష్ణునికి అత్యంత ప్రీతమైన పుష్పాలతో ప్రత్యేక ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు చేపట్టారు. ఉభయదాతలుగా సి.చెంచు రత్నం కుటుంబ సభ్యులు వ్యవహరించారు. అర్చకులు ఆధ్వర్యంలో మంగళవాయిద్యాల నడుమ వేదమంత్రోర్చరణలతో వివిధ రకాల పుష్పాలను స్వామి అర్చనకు వినియోగించారు. చివరగా తులసీదళంతో స్వామివారిని అర్జించి పుష్పయగాన్ని వైభవోపేతంగా నిర్వహించారు. తదనంతరం స్వామివారికి దూప,దీప నైవేద్యాలను శాస్త్రోక్తంగా సమర్పించారు. పట్టణ నలుమూలల నుండి భక్తజనాలు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి పుష్పయాగంలో పాల్గొన్నారు. విచ్చేసిన భక్తజనానికి ఆలయం తరపున తీర్థప్రసాదాలను అందించారు. ఉదయం శ్రీకృష్ణుడి ఉత్సవ విగ్రహానికి పూల మాల విశేషాలంకరణ చేపట్టి ఆలయం నుంచి పురవీధుల్లో గ్రామోత్సవాన్ని నిర్వహించారు. గ్రామోత్సవం ముందు కోలాటాలు,మేళతాళాలు, మంగళవాయిద్యాలు, వివిధ రకాలైన డ్రమ్స్ తో గ్రామోత్సవం సాగింది.

ఈ పుష్పయాగ కార్యక్రమంలో అఖిల భారత యాదవ సంఘం నాయకులు సి.చెంచురత్నంయాదవ్, డాక్టర్. చంద్రశేఖర్, కామేష్‌యాదవ్, మునిరాజ యాదవ్, రామకృష్ణయాదవ్ పలువురు యాదవ సంఘ సభ్యులు, ఆలయ కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.



## కృష్ణాష్టమి శుభాకాంక్షలు
### ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

**విజయవాడ ఆగస్టు 26 ప్రభాతవార్త ప్రతినిధి:** శ్రీ కృష్ణ జన్మాష్టమి పర్వదినం సందర్భంగా ప్రజలకు కృష్ణాష్టమి శుభాకాంక్షలును సీఎం చంద్రబాబు తెలిపారు. ఆ శ్రీ కృష్ణభగవానుడు మీ కుటుంబాన్ని ఆనందంతో ఆరోగ్యంతో, ఐశ్వర్యంతో ఆశీర్వదించాలని మనసారా కోరుకుంటున్నాను. గీతాసారంతో జీవితసారం చెప్పిన శ్రీ కృష్ణ పరమాత్ముడిని స్మరించుకోవడం అంటే మన కర్తవ్యాన్ని మనం గుర్తుచేసుకుని ముందుకు సాగడమే. ఏ విషయంలో అయినా మనకు స్ఫూర్తినిచ్చే శ్రీ కృష్ణ తత్వాన్ని సరిగ్గా అర్థం చేసుకుంటే ప్రతి అంశంలో మనం విజయం సాధించవచ్చు. కృష్ణాష్టమి సందర్భంగా ఆ నీలమేఘశ్యాముని కృపా కటాక్షం రాష్ట్రంపై సదా ఉండాలని కోరుకుంటున్నాను.

## 12వ పిఆర్‌సిని వెంటనే నియమించాలి

విజయవాడ ఆగస్టు 26 ప్రభాతవార్త ప్రతినిధి: ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించి 12 వ వేతన సవరణ కమిషన్ ను వెంటనే నియమించాలని ఏపీ జేఏసీ అమరావతి రాష్ట్ర అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు కోరారు. ఆ మేరకు ఆయన సోమవారం ఒక ప్రకటన చేస్తూ సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీయే కూటమి ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వ ఉద్యోగులందరికీ వెంటనే మధ్యంతర భృతి చెల్లించాలని కోరారు. విశ్రాంత ఉద్యోగులకు పాత శ్లాబుల ప్రకారం పింఛను చెల్లించాలని ఒప్పంద ఉద్యోగులందరినీ క్రమబుద్ధీకరించాలన డిమాండ్ చేశారు. సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.దామోదరరావు మాట్లాడుతూ ఉద్యోగ విరమణానంతర సదుపాయాలను వెంటనే చెల్లించాలని పొరుగు సేవల ఉద్యోగులకు సంక్షేమ పథకాలన్నీ వర్తింపజేయాలని విజ్ఞప్తి చేశారు. తదుపరి ఏపీ జేఏసీ అమరావతిలో ఖాళీ అయిన స్థానాల్లో రాష్ట్ర కోశాధికారిగా కె.సంగీతరావు, కో-ఛైర్మన్‌గా జె.శ్రీనివాసరావు, రాష్ట్ర వైస్ ఛైర్మన్‌గా ప్రసాదరావు, రాష్ట్ర కార్యదర్శిగా ఆంజనేయ కుమార్‌ను నియమించారు.

## ఇస్రో మిడిల్ లెవల్ మేనేజర్లకు శిక్షణ
### - షార్‌లో వారంరోజుల పాటు కార్యక్రమం




షార్‌లో ఇంజినీర్లతో సమావేశమైన శాస్త్రవేత్తలు

**శ్రీహరికోట (తడ), ఆగస్టు 26 ప్రభాతవార్త** మానవ అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా వారంరోజుల పాటు సతీష్‌ధవన్ స్పేస్ సెంటర్ (షార్)లో స్ట్రక్చర్డ్ ట్రైనింగ్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నారు. సోమవారం శ్రీహరికోటలోని బ్రహ్మప్రకాష్ హాల్లో ఈ శిక్షణా తరగతులు మొదలయ్యాయి. ఇస్రోలో వివిధ రకాల ప్రాజెక్టులు రూపొందుతున్నాయని, వాటిని ఏ విధంగా జరపాలన్న అంశం మీద ఈ తరగతులు నిర్వహిస్తున్నట్లు షార్ డైరెక్టర్ ఎ.రాజరాజన్ పేర్కొన్నారు. వివిధ ఇస్రో కేంద్రాల నుంచి 40 మంది మిడిల్ లెవల్ మేనేజర్లకు ఇక్కడ శిక్షణ ఇస్తున్నారు. షార్ డైరెక్టర్ రాజరాజన్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించగా, ముఖ్య అతిథిగా యుఆర్ రావు శాటిలైట్ సెంటర్ డైరెక్టర్ ఎం.శంకరన్ పాల్గొన్నారు. ఇస్రో సీనియర్ శాస్త్రవేత్తలు, ఇండస్ట్రీ నిపుణులు,

అకడమిక్ నిపుణులు, వివిధ ప్రాజెక్టుల మేనేజ్‌మెంట్ ఇంజినీర్లకు శిక్షణ ఇస్తారని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంపిసి డిప్యూటీ డైరెక్టర్ జి. రమేష్‌బాబు, అసోసియేట్ డైరెక్టర్ ఎ.సయ్యద్ హమీద్, ఎంఎస్ఎ గ్రూప్ డైరెక్టర్ పి.గోపీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వరుస సెలవులతో కొండ కిటకిట
### - వెంకన్న సర్వదర్శనానికి 24గంటలు

**తిరుమల,ఆగస్ట్ 26 ప్రభాతవార్తప్రతినిధి:** వారాంతం,వరుస సెలవులుతో తిరుమలకు భక్తులు పోటెత్తారు. సోమవారం కృష్ణాష్టమి పర్వదినం సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాలకు, విద్యాసంస్థలకు సెలవులు రావడంతో గత శనివారం నుండి ఏడుకొండలు భక్తజనసంద్రంగా మారాయి. శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం లక్షమందికిపైగాభక్తులు తిరుమలకు చేరుకోవడంతో సోమవారం కూడా కొండ కిటకిటలాడుతోంది. ఉదయానికే తిరుమలలో వైకుంఠం-1,2 క్యూకాంప్లెక్స్‌లు నిండిపోయి భక్తుల క్యూలైన్లు ఆలయం వెలుపలకు చేరాయి. ఉదయం 6గంటల సమయానికి సాధారణ సర్వదర్శనం కోసం 24గంటలు సమయం పడుతోంది. వెలుపల క్యూలైన్లలో ఉన్న భక్తులకు మరో 10గంటలు అదనపు సమయం దర్శనానికి పట్టవచ్చు. దీంతో టిటిడి అధికారులు ముందస్తుగా అన్ని ఏర్పాట్లు సిద్ధంచేసి శ్రీవారి సేవకులతో భక్తులకు నిరంతరాయంగా సేవలందిస్తున్నారు. 51వేలమంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు.

## పారిశ్రామివేత్తలుగా ఎదిగేందుకు 'ఎంటర్‌ప్రెన్యూర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం'

**విజయవాడ ఆగస్టు 26 ప్రభాతవార్త ప్రతినిధి:** పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ఉన్నా వివిధ వర్గాలకు చెందిన యువతకు బాసటగా నిలవాలని ఏపీ ప్రభుత్వం కార్యచరణ సిద్ధం చేస్తుంది. "ఎంటర్‌ప్రెన్యూర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం" అనే కొత్త కార్యక్రమాన్ని తీసుకువచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. బీసీ ఆర్థికంగా వెనుకబడిన తరగతులు, కాపు యువతను ఔత్సాహిక పారిశ్రామికవేత్తగా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. పరిశ్రమల సిలబస్‌కు అనుగుణంగా 4 లేదా 6 వారాలు శిక్షణ అందించనున్నారు. ఒక్కో అభ్యర్థిపై అయ్యే ఖర్చును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధుల నుంచి భరించనున్నారు. ఏటా 2000 ల మందిని ఔత్సాహిక పారిశ్రామికవేత్తగా తీర్చిదిద్దేలా అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఇందులో 1000 మంది బీసీలు, ఆర్థికంగా వెనుకబడిన తరగతులను చెందిన 500 మంది, కాపు సామాజిక వర్గం నుంచి 500 మంది ఉండనూన్నరు. ఈ నేపథ్యంలోనే ఆయా వర్గాల నుంచి ఒక్కో బ్యాచ్‌కు 30 మంది చొప్పున ఎంపిక చేసి శిక్షణ ఇవ్వనున్నారు. ఈడీపీ కార్యక్రమం ఏడాది పొడవునా కొనసాగేలా అధికారులు కార్యాచరణ సిద్ధం చేశారు. శిక్షణకు ఎంపిక చేసేందుకు ప్రత్యేక విధానం, ప్రశ్నావళిని అనుసరించనున్నారు.

## సునామీలా శివభక్తులు:వందల సంఖ్యలో అభిషేకాలు
### రాహుకేతుదోష నివారణ పూజలకు గంటల కొద్దీ నిరీక్షణ

**శ్రీకాళహస్తి,ఆగస్టు 26 ప్రభాతవార్త** తిరుపతి జిల్లాలోని పంచభూత లింగాల్లో వాయు లింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వరాలయం ఇసుకేస్తే రాలనంత రద్దీచోటు చేసుకుంది.సోమవారం శ్రీకాళహస్తీశ్వరునికి అభిషేకాలు జరుపుటకుభక్తులు తండోపతండాలుగా వస్తారు.అయితే సోమవారం గోకులాష్టమి,కృత్తిక కావటంతో తమిళనాడుకు చెందిన భక్తులు సునామిలా కదలి వచ్చారు. ఆలయాధికారులు అందించిన సమాచారం మేరకు 30వేల మంది దర్శనం చేసుకున్నట్లు తెలిపారు. దక్షిణ కైలాసంలో వెలసిన కృష్ణుని ఆలయాలు భక్తులతో కిట కిటలాడాయి.
మహిమాన్వితమైన రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకున్నారు. ఓ వైపు సామాన్య భక్తులు శివయ్య దర్శనం, రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకొనుటకు తహ తహ లాడగా విఐపిలు లెక్కలేనంత మంది వచ్చారు.అయితే ఆలయ ప్రోటోకాల్‌మేరకు ఎవ్వరికి ఇబ్బంది లేకుండా డెప్యూటీ ఇఒ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి పిఆర్ఓ రవి, టెంపుల్ ఇన్స్‌పెక్టర్లు హరియాదవ్, సుదర్శనం నాయుడు,సూపరింటెండెంట్ నాగభూషణం యాదవ్‌లు పర్యవేక్షించారు.వచ్చిన విఐపిలకు ఛైర్మెన్ అంజూరు శ్రీనివాసులు భక్తులకు ఇబ్బంది లేకుండా దర్శనాలకు ఏర్పాట్లు చేసారు. దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయం మూడు రోజుల నుంచి భక్తులతో కిట కిట లాడింది. ఈ నేపథ్యంలో ఆదివారం మధ్యాహ్నం నుంచి సునామిలా వచ్చిన భక్తులతో పట్టణం కిట కిట లాడింది.సోమవారం ఉదయం స్వామి అమ్మవార్ల అభిషేకాలకు వందలాది మంది హాజరయ్యారు. సాధారణంగా ఇక్కడి ఆలయంలో అభిషేకాలకు పది మందిని మాత్రమే అనుమతించాలి. భక్తుల మనోభావాలను దెబ్బతీయకుండా వచ్చిన భక్తులను సంతృప్తి పరచుటకు పాలకులు అధికారులు చొరవ చూపుతున్నారు.ఈ నేపథ్యంలో వచ్చిన భక్తులకు స్వామి అమ్మవార్ల అభిషేక దర్శన భాగ్యం కల్పిస్తున్నారు. రాహుకేతుదోష నివారణ పూజలు 4 వేలు దాటాయంటే ఇక రద్దీ అర్థమౌతుంది.సోమవారం శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే స్వామి అమ్మవార్ల పూజలకు విశేష సంఖ్యలో హాజరయ్యారు.ఇక అభిషేకాల పరిస్థితి పరిశీలిస్తే 190 జరిగాయి,మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు 39 రాహుకేతుదోష నివారణ పూజలు 4438 ప్రత్యేక దర్శన టిక్కెట్లు ద్వారా 4448 మంది ప్రవేశించారు.ప్రదోష నంది సేవలో 26 మంది పాల్గొన్నారు.ఆలయంలో కొత్తగా ప్రవేశ పెట్టిన నిత్యకళ్యాణానికి భక్తుల నుంచి స్పందన వచ్చింది, సోమవారం 12 కళ్యాణోత్సవాలు జరిగాయి.పాతికవేల మంది దర్శనం చేసుకున్నట్లు రికార్డు అయ్యింది.



**శివయ్య సేవలో విఐపిలు:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి సోమవారం పలువురు అతిధులు వచ్చారు.

ఈ నేపథ్యంలో తెలంగాణ దేవాదాయశాఖ కమషనర్ హనుమంత రావు కుటుంబసభ్యులతో తదితరులు హాజరై పూజలు జరిపించుకున్నారు. అభిషేకాల్లో పాల్గొన్నారు.

## యుపిఎస్ పథకంతో పెన్షనర్లకు సామాజిక భద్రత - రైల్వేలో విజయోత్సవాలు




కేంద్రం యుపిఎస్ పెన్షన్ పథకాన్ని ప్రవేశ పెట్టిన నేపథ్యంలో సంబరాలు జరుపుకుంటున్న రైల్వే కార్మికులు

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 26 ప్రభాతవార్త:**కేంద్ర ప్రభుత్వ సర్వీసులో ఏకీకృత పెన్షన్ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ఆమోదించడం పట్ల రైల్వే వర్గాల్లో ఆనందోత్సాహాలు వెల్లువెత్తుతున్నాయి. ఈ సందర్భంగా సోమవారం స్థానిక రైల్వే సి అండ్ డబూల్య డిపో , డీజిల్ షెడ్ తదితర కార్యాలయాల్లో రైల్వే కార్మికులు కేకులు కట్ చేసి విజయోత్సవ సభలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాల్లో అఖిల భారత రిటైర్డ్ రైల్వే మెన్స్ వెల్ఫేర్ అసోషియేషన్ డివిజనల్ కార్యదర్శి మస్తాన్‌వలి, సిసిఎస్ డైరెక్టర్ సుధాకర్ తదితరులు కేకులు కట్ చేసి విజయోత్సవ సభలను ఘనంగా జరుపుకున్నారను. ఈ కార్యక్రమాల్లో వక్తలు మాట్లాడుతూ.. ఉద్యోగుల నుంచి పాత పెన్షన్ పథకం పునరుద్ధరణ కోసం డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం యుపిఎస్ పై ప్రవేశ పెడుతున్నట్లు కీలక ప్రకటన చేసిందన్నారు. జాతీయ పెన్షన్ స్కీమ్‌కి బదులుగా కొత్తగా ఏకీకృత పెన్షన్ స్కీమ్ ప్రారంభించాలని నిర్ణయించిం దన్నారు. ఎన్‌పిఎస్ పథకాన్ని మెరుగు పరచాలని దేశ వ్యాప్తంగా ప్రభుత్వ ఉద్యోగుల దీర్ఘకాలంగా అనేక పోరాటాలు, ఉద్యమాలు చాలా రోజులుగా డిమాండ్ చేస్తున్నారన్నారు. ఇందులో సంస్కరణల కోసం ఏప్రిల్ 2023లో ప్రధాని నరేంద్రమోదీ డాక్టర్ సోమనాథన్ నేతృత్వంలో ఓ కమిటీ ఏర్పాటు చేశారన్నారు. ఈ కమిటీ వందకుపైగా ప్రభుత్వ ఉద్యోగుల సంస్థలతో సంప్రదింపులు జరిపిందని, దాదాపు అన్ని రాష్ట్రాలతోనూ చర్చలు జరిపిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంస్థలకు సైతం ప్రాధాన్యం ఇచ్చారన్నారు. ఈ అంశాన్ని ప్రధాని సీరియస్‌గా తీసుకొని కమిటీ సిఫార్సుల మేరకు ఏకీకృత పింఛన్ స్కీమ్‌కు ప్రభుత్వం ఆమోదిం చిందన్నారు. 25 ఏళ్ల పని చేసే ఉద్యోగికి పూర్తి పెన్షన్ వస్తుందని ప్రభుత్వం పేర్కొంది. యూపిఎస్ స్కీమ్ ద్వారా దేశ వ్యాప్తంగా 23 లక్షల మంది కేంద్ర ఉద్యోగులు లబ్ధి పొంద నుండగా 1 ఏప్రిల్ 2025 నుంచి అమలులోకి రాబోతున్నదన్నారు. పదేళ్ల సర్వీస్ చేసిన వారికి రూ.10వేల పెన్షన్ వస్తుందని పేర్కొన్నారు. ఉద్యోగులు సర్వీసులో ఉండగా మరణిస్తే వారి భార్యకు 60 శాతం పెన్షన్ ఇస్తారని పేర్కొన్నారు. సర్వీసులో 25 సంవత్సరాలు పూర్తయిన వారికి పూర్తి పెన్షన్ స్కీమ్‌ని కేంద్రం తెచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో జీవన్ బాబు, గౌస్, నజీర్, మోహన్, నాగశేఖర్, బాషా, సుధాకర్, రమణ, కార్మికులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## పలువురు ఐఎఎస్‌ల బదిలీలు, పోస్టింగ్స్

**విజయవాడ ఆగస్టు 26 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో పలువురు ఐఏఎస్‌లను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇటీవలే ట్రైనింగ్ పూర్తి చేసుకున్న కొత్త ఐఏఎస్‌లను పోస్టింగ్స్ ఇచ్చింది. మార్కాపురం సబ్ కలెక్టర్‌గా వెంకట్ త్రివినాగ్ , పాలకొండ సబ్ కలెక్టర్‌గా యశ్వంత్‌కుమార్ రెడ్డి, నర్సీపట్నం సబ్ కలెక్టర్‌గా కల్పశ్రీ, పెనుకొండ సబ్ కలెక్టర్‌గా మౌర్య భరద్వాజ్, తిరుపత సబ్ కలెక్టర్‌గా రాఘవేంద్ర మీనా, పాడేరు సబ్ కలెక్టర్‌గా శౌర్యమన్ పటేల్, కందుకూరు సబ్ కలెక్టర్‌గా తిరుమణిశ్రీ పూజ, తెనాలి సబ్ కలెక్టర్‌గా సంజన సింహ నియామకమయ్యారు.

## క్రీడాకారులతో 'నా ఫిట్నెస్ నా ఆరోగ్యం కోసం' ఫిట్ ఇండియా ప్రతిజ్ఞ

**విజయవాడ ఆగస్టు 26 ప్రభాతవార్త ప్రతినిధి:** జాతీయ స్పోర్ట్స్ దినోత్సవం జరుగుతుంది.ఈ సందర్భంగా జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం ఇందిరాగాంధీ మున్సిపల్ కార్పొరేషన్ స్టేడియంలో ఫిట్ ఇండియా ప్రతిజ్ఞ పేరిట ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. క్రీడాకారులతో జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారి డీఎస్డీవో ఎస్ఏ అజీజ్, డిస్టిక్ స్పోర్ట్ అథారిటీ డిస్ట్రిక్ట్ కోచ్ లు సాముహికంగా ప్రతిన చేసారు. చురుకైన, ఆరోగ్యకరమైన జీవన శైలిని పెంపొందించడానికి నా ఫిట్నెస్, ఆరగ్యోం కోసం ప్రతిరోజూ 30 నిమిషాలు కేటాయిస్తాను. తన కుటుంబ సభ్యులు , ఇరుగుపొరుగు వారిని ఫిట్‌గా ఆరోగ్యంగా ఉండేలా ప్రోత్సహిస్తాను అని ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమలో జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఎన్టీఆర్ జిల్లా కోచ్‌లు పి.రవికుమార్ ,ఫుట్ బాల్ కోచ్ జగదీష్ కబడ్డీ కోచ్ ఇసాక్ ,బాక్సింగ్ కోచ్ స్వామి, వెయిట్ లిఫ్టింగ్ కోచ్ సంతోష్, బాస్కెట్ బాల్ కోచ్ భాస్కర్, వాలీబాల్ కోచ్ రామాంజనేయులు, యోగా కోచ్ ముంతాజ్, తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల సమాచారం

## గోవిందుని సన్నిధిలో నేడు గోకులాష్టమి ఆస్థానం - ఆర్జితసేవలు రద్దు



**తిరుమల,ఆగస్ట్ 26ప్రభాతవార్తప్రతినిధి:** ద్వాపర యుగపురుషుడు శ్రీకృష్ణభగవానుడ్ని కలియుగ ప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామిగా స్మరించుకుని తిరుమలలో గోవిందుని ఆలయంలోని బంగారువాకిలిలో నేటి రాత్రికి గోకులాష్టమి ఆస్థానం ఆగమోక్తంగా నిర్వహించనున్నారు. నేటి రాత్రి 8గంటల నుండి 10గంటల వరకు ఉగ్రశ్రీనివాసమూర్తికి, శ్రీదేవిభూదేవి సమేత అమ్మవార్లకు, శ్రీకృష్ణస్వామికి ఏకాంత తిరుమంజనం, ద్వాదశారాధన జరిపిస్తారు. అనంతర ప్రబంధ శాత్తుమొర,గోకులాష్టమి ఆస్థానం చేపడతారు. టిటిడి ఉద్యానవన విభాగం ఆధ్వర్యంలో గోగర్భమ్డ్యామవద్ద ఉన్న కాళీయమర్ధన శ్రీకృష్ణుడికి గోకులాష్టమి వేడుకలు నిర్వహిస్తారు. ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు అభిషేకం, నైవేద్యం సమర్పిస్తారు. ఇక్కడ అన్నదానం, ఉట్లోత్సవం జరుగుతుంది. బంగారు సర్వభూపాల వాహనంపై శ్రీకృష్ణ స్వామిని వేంచేపుచేసి నివేదనలు సమర్పిస్తారు. నేడు ఆలయంలో జరిగే ఆర్జితబ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకారసేవలను రద్దుచేసింది. తిరుమలలో గోకులాష్టమి వేడుకలకు గోవిందుని ఆలయాన్ని సర్వాంగసుందరంగా ముస్తాబు చేశారు. వివిధ రకాల పుష్పాలతో, పండ్లతో అలంకరించారు. కాగా రేపు మధ్యాహ్నం నుండి శ్రీదేవిభూదేవిసమేత మలయప్ప స్వామి, శ్రీకృష్ణస్వామి వేర్వేరు తిరుచ్చిపై తిరుమాఢవీధుల్లో విహరిస్తారు. యువకులు ఎంతో ఉత్సాహంతో బుధవారం సాయంత్రం ఉట్లను కొడుతూ స్వామికి ఆనందం కలిగిస్తారు.

## అన్నప్రసాదానికి విరాళమిస్తే దాతపేరున వడ్డింపు - ఒకరోజు వ్యయం రూ.38లక్షలు



**తిరుమల,ఆగస్ట్ 26ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండలవాడా గోవిందా...వేంకటరమణా గోవిందా....అంటూ కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థమ్ తిరుమలకు వస్తున్న లక్షలాదిమంది భక్తులకు రుచిగా, శుచిగా అన్నప్రసాదాలు వడ్డించేందుకు దాతలు ముందుకు రావాలని తిరుమల తిరుపతి దేవస్థానం పిలుపునిచ్చింది. ఈ పథకం క్రింద దాత ఒకరోజుకు 38లక్షలు రూపాయలు విరాళాలిస్తే దాత స్వయంగా వచ్చి వడ్డించే అవకాశమేగాక దాత పేరు ప్రదర్శన చేస్తామని తెలిపారు.తిరుమలకొండపై భక్తులు ఆకలి అనేది తెలియకుండా అక్షయపాత్రలా వచ్చిన ప్రతి ఒక్క భక్తుడికి రుచిగా అన్నప్రసాదాలు మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదం భవనంలోనేగాక మరికొన్ని ప్రాంతాల్లో అన్నప్రసాదాలు అందిస్తున్నారు. ఇందుకుగాను ఒకరోజు విరాళ పథకం ప్రారంభించి, ఉదయం అల్పాహారం కోసం 8లక్షలు రూపాయలు, మధ్యాహ్నం భోజనం కోసం 15లక్షలు, రాత్రి భోజనం కోసం 15లక్షలు రూపాయలు అందించి దాతలు స్వయంగా భక్తులకు అన్నప్రసాదాలు వడ్డించవచ్చు.విరాళం అందించే దాత పేరు మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద భవనంలో ప్రదర్శిస్తారు. దాతలు కోరిక మేరకు ఒకరోజు ఇక్కడ అన్నప్రసాదాలు వడ్డించే అవకాశం ఉంది.

**- తిరుమలలో అన్నప్రసాదాలు ప్రాంతాలు:** దేశవిదేశాల నుండి ఏడుకొండలకు వస్తున్న లక్షలాదిమంది భక్తులకు తిరుమలలో రుచిగా, శుచిగా పలు ప్రాంతాల్లో అన్నప్రసాదాల కౌంటర్లు ఏర్పాటుచేసి పంపిణీ చేస్తున్నారు. మాతృశ్రీ వెంగమాంబ అన్నప్రసాద భవనం, వైకుంఠం క్యూకాంప్లెక్స్ 1,2,లోని కంపార్టుమెంట్లు, వృద్ధులు,దివ్యాంగులు వేచి వుండే కాంప్లెక్స్, 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శన కంపార్టుమెంట్లు, ప్రదాన కల్యాణకట్టలో టీ,కాఫీ, పాలు అందిస్తున్నారు.

చక్కెర పొంగలి, చట్నీ,అన్నం, కూర, సాంబారు, రసం, మజ్జిగతో భక్తులకు వడ్డిస్తున్నారు. అన్న ప్రసాదాల తయారీకి రోజుకు 14నుండి 16.5 టన్నుల బియ్యం, 6.5టన్నుల నుండి 7.5 టన్నుల కూరగాయలు వినియోగిస్తున్నారు.

## అందరికీ మంచి జరగాలని ప్రార్థించాం - తిరుమలలో ప్రముఖులు





**తిరుమల,ఆగస్ట్ 26ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగు ప్రజలకు మంచి జరగాలని, దేవదేవుడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులు ప్రజలపై మెండుగా ఉండాలని ఆకాంక్షించినట్లు ప్రముఖులు తెలిపారు. సోమవారం ఉదయం విఐపి బ్రేక్‌లో మహారాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వెంకటరమణ, ఎంఎల్ఏ బగ్గురమణమూర్తి, శివసేన నేత మిలింద్ నర్వేకర్ కుటుంబంతో వేర్వేరుగా ఆలయం లోనికి చేరుకున్నారు. టిటిడి అధికారులు స్వాగతం పలికి దర్శనంచేయించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## భక్తులరద్దీకి అనుగుణంగా విస్తృత ఏర్పాట్లు
### - ట్రాఫిక్ సమస్యలేకుండా పార్కింగ్ :టిటిడి సివిఎస్ఒ శ్రీధర్

**తిరుమల,ఆగస్ట్ 26ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండలవేంకటేశ్వరస్వామికి అక్టోబర్ 4వతేదీ నుండి జరగనున్న సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల్లో భక్తుల రద్దీకి అనుగుణంగా విస్తృత ఏర్పాట్లుచేయాలని టిటిడి సివిఎస్ఒ ఎస్. శ్రీధర్ అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా బ్రహ్మోత్సవాల సమయంలో భక్తుల భద్రతపై దృష్టి సారించాలన్నారు. అశేషసంఖ్యలో భక్తులు విచ్చేయనున్నందున గత తప్పిదాలు, అనుభవాలను దృష్టిలో ఉంచుకుని భద్రత పరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలను సోమవారం సివిఎస్ శ్రీధర్ , విఎస్ఒలు నెట్టంతులసీవెంకటరావ్‌కుమార్, అల్లంసురేంద్ర, నందకిశోర్, ఏవిఎస్ఒలు సాయిగిరిధర్, మనోహర్, ఇంజనీరింగ్ అధికారులు సుబ్రమణ్యం, సుదాకర్‌తో కలసి సోమవారం ఉదయం ఆలయం ముందు భాగం, ఆలయ పరిసరాలు, మాఢవీధుల్లోని గ్యాలరీలు, ప్రవేశనిష్క్రమణ ద్వారాలు పరిశీలించారు. బ్రహ్మోత్సవాల్లో ట్రాఫిక్ సమస్య లేకుండా వాహనాల పార్కింగ్, పార్కింగ్‌కు అనువైన ప్రాంతాలను గమనించాలని సూచనలు చేశారు.

అక్టోబర్ 4నుండి 12వతేదీ వరకు జరిగే సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో భక్తుల భద్రత, పార్కింగ్ అంశాలు, మాఢవీధుల్లోని గ్యాలరీల్లో సౌకర్యాలపై ప్రధానంగా విజిలెన్స్ దృష్టి సారించింది. భక్తులకుసాఫీగా వాహనసేవల వీక్షణకు చర్యలు తీసుకోవాలన్నారు.

27-8Pg6exHMNWJQE.qxd:27-8Pg6exHMNWJQE.qxd 1/1/02 6:49 AM Page 1



# ఘనంగా డాక్టర్ పివిజి శత జయంతి ఉత్సవాలు



**విజయనగరం, ఆగస్టు 26 ప్రభాతవార్త ప్రతినిధి** :మాన్సాస్ సంస్థ ఆధ్వర్యంలో డాక్టర్ పీవీజీ రాజు శత జయంతి ఉత్సవాలు సోమవారం జిల్లా కేంద్రంలో ఘనంగా జరిగాయి. కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, కొండపల్లి శ్రీనివాస్, గుమ్మిడి సంధ్యారాణి, కేంద్ర మాజీ మంత్రి పూసపాటి అశోక్ గజపతి రాజు, శాసనసభ స్పీకర్ సీహెచ్ అయ్యన్నపాత్రుడు, మాజీ స్పీకర్ కావలి ప్రతిభా భారతి,ఎంపీలు కలిశెట్టి అప్పల నాయుడు, సీఎం రమేష్, శ్రీభరత్ ఈ ఉత్సవాల్లో పాల్గొన్నారు. డాక్టర్ పీవీజీ రాజు జీవిత చరిత్రపై రూపొందించిన పుస్తకాన్ని ప్రజా ప్రతినిధులు, టీడీపీ నాయకులు ఈ సందర్భంగా ఆవిష్కరించారు. పీవీజీ మనుమరాలు, విజయనగరం ఎమ్మెల్యే పూసపాటి అదితి గజపతి రాజుతో పాటు ఉత్తరాంధ్రాకు చెందిన పలువురు శాసనసభ్యులు, శాసన మండలి సభ్యులు, కలెక్టర్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్, ఎస్పీ వకుల్ జిందల్, మన్యం జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు శ్రీనివాసరావు, జనసేన, బీజేపీకి చెందిన పలువురు నాయకులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బాలయ్య 50 యేళ్ల సినీ ప్రస్థానం

## చంద్రబాబుకు ఆహ్వానం



**చంద్రబాబును బాలయ్య 50 ఏళ్ల సినీ ప్రస్థానం కార్యక్రమానికి ఆహ్వానిస్తున్న చలనచిత్ర పరిశ్రమకు చెందిన ప్రతినిధులు**

**విజయవాడ ఆగస్టు 26 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రఖ్యాత చలనచిత్రనటుడు,హిందుపురం ఎంఎల్ఏ నందమూరి బాలకృష్ణ చలనచిత్ర రంగంలో ప్రవేశించి 50ఏళ్ళు అవుతుంది.ఈ సందర్భంగా సెప్టెంబర ఒకటో తేదీన గ్రాండ్‌గా వేడుకను నిర్వహిస్తోంది.ఇందుకు సంబంధించిన ఆహ్వానపత్రాన్ని చలనచిత్ర మండలి తరపున నటసింహా నందమూరి బాలకృష్ణ సినీ రంగ ప్రవేశం చేసి 50 వసంతాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా సెప్టెంబర్ 1న హైదరాబాద్ హైటెక్స్ నోవోటెల్ హోటల్లో తెలుగు సినీ పరిశ్రమ ఆధ్వర్యంలో గ్రాండ్ గా సెలబ్రేషన్స్ ని ప్లాన్ చేశారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుని సినీ ఇండస్ట్రీ సీఎం చంద్రబాబుకు అందించి,తప్పనిసరంగా కార్యక్రమానికి రావాలని ఆహ్వానించారు.ఇందుకు సానుకూలరీతిలో చంద్రబాబు స్పందించారు. తరపున ఆహ్వానించారు. తెలుగు ఫిలిం ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ హానరబుల్ సెక్రటరీ టి.ప్రసన్నకుమార్ తెలుగు ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ హానరబుల్ ప్రెసిడెంట్ భరత్ భూషణ్, నిర్మాత కె.ఎల్.నారాయణ , నిర్మాత జెమినీ కిరణ్, నిర్మాత డిస్ట్రిబ్యూటర్ కొమ్మినేని వెంకటేశ్వరరరావు తదితరులు హైదరాబాద్ లో ఉన్న చంద్రబాబుని నేడు కలిశారు. ఈ వేడుకకు రావాల్సిందిగా సీఎం కు ఆహ్వానపత్రం అందజేశారు. దీనికి చంద్రబాబుకి సానుకూలంగా స్పందించారు. అలాగే ఇండస్ట్రీ సమస్యలను విశేషాలను వారినుంచి అడిగి తెలుసుకున్నారు.



# ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ ప్రారంభం

**విశాఖపట్నం, ఆగస్టు 26, ప్రభాతవార్త** సోమవారం తెల్లవారు జామున ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ స్థానిక ఆర్ కె బీచ్ వద్ద ప్రారంభమయ్యింది. ర్యాలీ నిర్వహణకు పోర్టు స్టేడియంలో అన్ని ఏర్పాట్లూ చేసినప్పటికి రాత్రి వర్షం కారణంగా ట్రాక్ అంతా తడిసిపోయింది. బురదగా ఉండి జారుతుందనే కారణంతో జిల్లా కలెక్టర్ ఎం ఎన్ హారేంధిర ప్రసాద్ సూచనతో అధికారులు ర్యాలీని బీచ్ రోడ్లు నిర్వహించారు. వర్షం కురుస్తున్నా లెక్క చేయకుండా అభ్యర్థులు ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొన్నారు. అధికారులు దానికి తగిన ఏర్పాట్లు చేశారు.

# యాంటీ నార్కోటెక్ పంజా, భారీగా గంజాయి, సొత్తు స్వాధీనం



**అక్రమ గంజాయి రవాణాదారులను విలేకరులకు ప్రదర్శిస్తున్న ఎన్టీఆర్ జిల్లా పోలీసు కమీషనర్**

**విజయవాడ ఆగస్టు 26 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రాన్ని మాదక ద్రవ్య రహిత రాష్ట్రంగా మార్చాలనే ఉద్దేశంతో పటిష్టమైన కార్యాచరణతో వంద రోజుల యాక్షన్ ప్లాన్ ఎన్టీఆర్ జిల్లా పోలీసు కమీషనరేట్ అమలు చేస్తోంది. ఇందులో భాగంగా అను మానమున్న ప్రాంతాల్లో నిఘాను ఏర్పాటు చేసి నిందితులను అదుపు లోకి తీసుకుంటుంది. ఈ క్రమంలో తాజాగా విజయవాడ పోలీస్ కమి షనరేట్ పరిధిలో గంజాయి క్రయ విక్రయాలు జరుపుతున్న 11 మంది నిందితులను అదుపులోకి తీసుకోవడంతో పాటు వారి వద్దనుంచి సుమారు 24 కేజీల గంజాయిని దొంగిలించబడిన రూ.3లక్షల సొత్తును స్వాధీనం చేసుకున్నారు.నిందితులను పోలీసులు మీడియా ఎదుట ప్రదర్శించారు.ఈ నిందితులను జ్యుడిషియల్ రిమాండ్ నిమిత్తం కోర్టుకు పంపించారు. ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు పర్యవేక్షణలోని యాంటీ నార్కోటెక్ సెల్ కమిషనరేట్ పరిధిలో ఉన్న సిటీ టాస్క్ ఫోర్స్ లా అండ్ ఆర్డర్ పోలీసులు సంయుక్తంగా గంజాయి రవాణా విక్రయం కొనుగోలు సరఫరా వంటి అంశాల్లో కీలకంగా ఉన్న నిందితులను అరెస్ట్ చేస్తున్నారు. ప్రత్యేక బృందాలుగా విడిపోతున్న యాంటీనార్కోటిక్ సెల్ గంజాయి నిందితులపై ఉక్కుపాదం మోపుతోందని ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు తెలిపారు. డ్రగ్స్ నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

# ఘనంగా శ్రీకృష్ణుని జన్మాష్టమి వేడుకలు

## - నమోకృష్ణ, నమోకృష్ణ అంటూ పులకించిన భక్తజనం

**ఇంద్రకీలాద్రి, ఆగస్టు 26, ప్రభాత'వార్త' :** దుర్గమ్మ ఆలయంలో జగదాచార్యుడు శ్రీకృష్ణ భగవానునికి కృష్ణాష్టమి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆలయ ఇఓ కెఎస్ రామారావు, ఆలయాధికారులు, సిబ్బంది ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా భక్తజనులకు గీతను అందించిన శ్రీకృష్ణునికి ముగ్గమనోహరంగా పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. ధూప, దీప నైవేద్యాలు సమర్పించారు. ఈ సందర్భంగా గోవింద నామస్మరణతో మార్మోగిన వేళ గోవింద పట్టాభిషేకంతో పులకాంకితుడైన శ్రీకృష్ణునికి అత్యంత ప్రీతిపాత్రమైన గోమాతకు పసుపు, కుంకుమలతో పూజలు నిర్వహించి గ్రాసం అందించారు. దివ్యమంగళహారతులు పట్టి భగవానుని అనుగ్రహం కోసం వేడుకున్నారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. ఆలయ రాజగోపురం వద్ద ఉదయం 8 గంటలకు రుక్మిణి సత్యభామ సమేత శ్రీ కృష్ణునికి పూజాది కార్యక్రమాలు, అనంతరం గోపూజ, సాయంత్రం 5 గంటల కు దేవస్థాన పురాణ పండితులతో ఉపన్యాసం కార్యక్రమాలు జరిగాయి.

**- ఉట్టికొట్టిన వేళ వేడుకగా ఉల్లాసంగా పర్వదినం:** సాయం త్రం శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినాన పెద్దఎత్తున పాల్గొన్న భక్తజనం నడుమ ఆలయ ఇఓ కెఎస్ రామారావు, వైదిక పండితుల సమక్షంలో ఉట్టికొట్టే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇఓ కెఎస్ రామారావు, నగర పోలీస్ కమీషర్ ఎస్వి రాజశేఖర్‌బాబు లు భక్తజనుల కేరింతల నడుమ ఉట్టికొట్టారు. కార్యక్రమంలో ఆలయాధికారులు, పోలీస్ అదికారులు, సిబ్బంది, భక్తజనం పాల్గొన్నారు.

**- భక్తుల భద్రతా ప్రమాణాలకు పెద్దపీట:** దుర్గమ్మను దర్శించుకునే భక్తుల భద్రతా ప్రమాణాలకు పెద్దపీట వేయాలని నగర పోలీస్ కమీషనర్ ఎస్వి రాజశేఖర్‌బాబు అన్నారు. సోమవారం ఆయన దుర్గమ్మ ఆలయంలోని క్యూలైన్లు, ఎంట్రీ, ఎగ్జిట్‌పాయింట్లు, పూజలు నిర్వహించే ప్రదేశం, శ్రీ మల్లేశ్వర స్వామివార్ల ఆలయం, అన్నదానం, ప్రసాదకౌంటర్లు, ఘాట్‌రోడ్డు లను పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ చేసిన ఏర్పాట్లపై ఇఓ కెఎస్ రామారావును అడిగి తెలుసుకుని అధికారులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో నగర పోలీస్ అధికారులు, సిబ్బంది, ఆలయాధికారులు పాల్గొన్నారు.



**జన్మాష్టమి పూజాదికాలు నిర్వహిస్తున్న పండితులు**



**ఉట్టికొట్టే వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్న నగర పోలీస్ కమీషనర్ ఎస్వి రాజశేఖర్‌బాబు**



**జన్మాష్టమి ఉత్సవాల్లో బాల శ్రీకృష్ణునిగా వేడుకల్లో పాల్గొన్న చిన్నారులు**

**- అలరించిన బాల శ్రీకృష్ణులు:** దుర్గమ్మ ఆలయంలో జరిగిన శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకల్లో భాగంగా జరిగిన సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా పలువురు తమ పిల్లలను అపర బాల శ్రీకృష్ణులుగా ముచ్చటగా అలంకరించి వేడుకల్లో ప్రదర్శనలిప్పించారు. ఈ సందర్భంగా ఆలయ సిబ్బంది పిల్లలు శ్రీకృష్ణ వేషధారణలో మురిపించారు.

**- హరికథాగానంతో మైమరిచిన భక్తజనం:** దుర్గమ్మ ఆలయంలో శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ధూళిపాళ శివరామకృష్ణ శర్మ గానం చేసిన హరికథ తో భక్తులు మైమరచిపోయారు. గజేంద్ర మోక్షం ను హరికథగా గానం చేస్తూ, పోతనామాత్యులవారు రచించిన పలు తెలుగు పద్యాలను అలవోకగా ఆలపిస్తూ శ్రీహరి గజేంద్రుని మకరం నుండి రక్షించి మోక్షప్రాప్తం

# అన్నా క్యాంటీన్ నిర్వహణకు సెల్‌కాన్ సిఎండి వై.గురుస్వామినాయుడు భూరి విరాళం

## సిఎం చంద్రబాబుకు రూ.26.35లక్షల చెక్కు అందచేత



**విజయవాడ,ఆగస్టు26,ప్రభాతవార్తప్రతినిధి:** అన్నా క్యాంటీన్ నిర్వహణకు సెల్‌కాన్ సీఎండీ వై.గురుస్వామినాయుడు భూరి విరాళం ఇచ్చారు.ఈ నెల 31 తన జన్మదినం సందర్భంగా రాష్ట్రంలో ఇప్పుడు నడుస్తున్న 100 క్యాంటీన్లులో ఒక్క రోజు భోజన ఖర్చు కింద రూ.26.25లక్షల చెక్కును సీఎం చంద్రబాబుకు అందజేసారు. పేదల ఆకలి తీర్చే అన్న క్యాంటీన్లుకు విరాళం ఇచ్చినందుకు చంద్రబాబు ఆయన్ని అభినందించారు.అన్న క్యాంటీన్ నిర్వాహణతో అమరావతి నిర్మాణానికి ప్రజలు విరివిగా సహకారం అందించాలని కోరారు.అన్నా క్యాంటీన్లుకు ఎవ్వరికి వారు తమ స్థాయికి తగినట్లుగా విరాళాలను అందించవచ్చునని సీఎం చంద్రబాబు తెలిపారు.కేవలం రూ.అయిదులతో అన్న క్యాంటీన్లులో నాణ్యమైన ఆహారం అందించబడుతుందన్నారు. పేదలుకు కడపు నింపే కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు.జన్మదిన కార్యక్రమాలకు,ఇతర సందర్భాల్లో అన్న క్యాంటీన్లు నిర్వహణకు విరివిగా విరాళాలు ఇవ్వాలన్నారు.ఇందుకు ప్రభుత్వం తిరుపతి నిత్యాన్నదాన ట్రస్టు ద్వారా ప్రత్యేక నిధిని ఏర్పాటు చేస్తుందన్నారు.హారే కృష్ణ సంస్థ ద్వారా ఇక్కడ భోజనం అందిస్తోందన్నారు.నిజానికి భోజనం తయారీ ఖర్చు ఎక్కువైనా ప్రభుత్వ భరిస్తుందన్నారు.పేదవాడికి పట్టెడన్న పెట్టడం ఈ పథకం ఉద్దేశమన్నారు.

# వాడ వాడల గోకులాష్టమి వేడుకలు

**శ్రీకాళహస్తి, ఆగస్టు 26 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో వాడ వాడల్లో సోమవారం గోకులాష్టమి సందర్భంగా ప్రత్యేక పూజలు, సంబరాలు నిర్వహించారు. పలు సంస్థలు, యాదవ్ సంఘాలు, పాఠశాలల్లో అంగరంగ వైభవంగా కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో సోమవారం గోకులాష్టమి సందర్భంగా 'సప్త గోకులంలో' భక్తి శ్రద్దలతో గోకులాష్టమి పూజలు నిర్వహించారు. పండగలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. సప్త గోకులంలో వెలసిన శ్రీకృష్ణుని విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంప్రదాయ బద్ధంగా ఆలయ పారోహితులు అర్థగిరి స్వామి పూజలు నిర్వహించగా ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్వియస్ఎన్ మూర్తి, డెప్యూటీ ఇవో ఎన్ ఆర్ కృష్ణారెడ్డి,ఎసి మల్లికార్జున్ ప్రసాద్‌లు హాజరయ్యారు. సోమవారం కావటంతో ఆలయానికి వచ్చిన భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు.కాగా శ్రీకాళహస్తీశ్వ రాలయానికి అనుబంధంగా భరద్వాజతీర్థంలో ఉన్న గోశాలలో వెలసిన శ్రీకృష్ణుని విగ్రహానికి పూజలు నిర్వహించారు.

# సింధుదుర్గ్ జిల్లాలో కుప్పకూలిన ఛత్రపతి భారీ విగ్రహం





**ముంబయి, ఆగస్టు 26:** ప్రధాని నరేంద్రమోడీ గత ఏడాదిఅట్టహాసంగా ప్రారంభించిన ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహం కుప్పకూలింది. సోమవారం హటాత్తుగా ఈ 35 అడుగులవిగ్రహం కూలిపోవడంపై విపక్షాల విమర్శలకు కేంద్రంగా మారింది. మహారాష్ట్రలోని సింధుదుర్గ్ జిల్లా రాజ్‌కోట్ పోర్ట్‌లో ఈ విగ్రహం మధానయహ్నాం ఒంటిగంట ప్రాంతంలో కూలిపోయినట్లు అదికారులు తెలిపారు.

విగ్రహం కూలిపోవడానికి ఇదమిద్ధమైన కారణం తెలియరాలేదు. అయితే గడచిన రెండుమూడు రోజులుగా జిల్లాలో భారీ వర్షాలు ఈదురుగాలులు అందుకు కారణం కావచ్చని అనుమానిస్తున్నారు. సీనియర్ అధికా రులు జిల్లా యంత్రాంగం హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకోగా విగ్రహం కూలిపోవడానికి కారణాలు ఏమేరకు నష్టం జరిగిందనే దానిపై నిపుణులు అంచనావేస్తున్నారు. ప్రధాని నరేంద్ర మోడీ గత ఏడాది డిసెంబరు నాలుగున నేవిడే సందర్భంగా ఈ విగ్రహం ఆవిష్కరించారు.

రాజ్‌కోట్ పోర్టులో జరిగిన వేడుకల్లో కూడా ఆనాడు పాల్గొన్నారు. విగ్రహం కూలిపోవడానికి ప్రభుత్వానిదే బాధ్యత అని ఎన్సీపీ రాష్ట్ర అధ్యక్షుడు మాజీ మంత్రి జయంత్‌పటేల్ ఆరోపించారు. ప్రభుత్వం తగిన జాగ్రత్తలు తీసుకోలేదని చెప్పారు. నాణ్యతా ప్రమాణాలను ప్రభుత్వం పెద్దగా పట్టించు కోలేదని కేవలం ప్రధానితో విగ్రహావిష్కరణ చేయిం చడంపైనే దృష్టిపెట్టిందని విమర్శించారు. కొత్త టెండర్లు పిలవడం, కమిషన్లు తీసుకుని కాంట్రాక్టులు ఇవ్వడమే ప్రభుత్వం పనిగా పెట్టుకుందని ఎద్దేవాచేసారు.

కాగా విగ్రహ నిర్మాణంలో నాసిరకం ప్రమాణాలు పాటించారని శివసేన థాకరే ఎమ్మెల్యే వైభవ్ నాయక్ ఆరోపించారు. బాధ్యతనుంచి తప్పించుకునేందుకే ప్రభుత్వం ప్రయత్నిస్తోందని, విగ్రహ నిర్మాణం, ఏర్పాటు చేసిన వ్యక్తులపై సమగ్ర దర్యాప్తు జరిపించాలని డిమాండ్‌చేసారు. భారీ విగ్రహం కుప్పకూలిన ఘటనపై సమగ్ర సమాచారం తనకు రాలేదని మహారాష్ట్ర మంత్రి దీపక్ కేసర్కర్ తెలిపారు.

అయితే ఘటనపై సమగ్ర విచారణజరుపుతామని సింధుదుర్గ్ గార్డియన్ మంత్రి అయిన ప్రజాపనులశాఖ మంత్రి రవీంద్రచవాన్ చెప్పినట్లు వివరించారు.

# స్థానిక ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరవేయాలి




**సభ్యత్వ నమోదులో గుజరాత్‌తో పోటీపడాలి**

**రంగారెడ్డి జిల్లా సభ్యత్వ నమోదు కార్యక్రమంలో మెదక్ ఎంపి రఘునందనరావు పిలుపు**

**జాతీయవాదం ఉన్న ఏకైకపార్టీ బిజెపి: చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి**

**మొయినాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త :** బిజెపి పుట్టినప్పుడు దేశంలో రెండు ఎంపీ సీట్లు గెలిచింది, అది ఒక్కటి గుజరాత్, తెలంగాణలో మాత్రమే గెలిచిందని, గుజరాత్‌లో బిజెపి 7 సార్లు అధికారంలోకి వచ్చింది, తెలంగాణలో ఏమైందని తెలంగాణలో అధికారంలోకి రావడం ఇంకా ఎంతో దూరంలో లేమని, గట్టిగా పనిచేసి సభ్యత్వ నమోదును సక్రమంగా చేయగలిగితే వచ్చే స్థానిక ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరడం ఖాయమని, స్థానిక ఎన్నికల్లో సత్తా చాటితే వచ్చే ఎన్నికల్లో అధికారం మనదేనని మెదక్ ఎంపి రఘునందన్ రావు అన్నారు. సోమవారం మొయినాబాద్ మండ లంలోని అజీజ్‌నగర్ చౌరస్తాలో ఉన్న చాందిని గార్డెన్‌లో రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బోక్క నర్సింహారెడ్డి అధ్యక్షతన భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మెదక్ ఎంపీ రంగారెడ్డి జిల్లా సభ్యత్వ నమోదు ఇన్‌చార్జ్, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి హాజరయ్యారు, ఈ సందర్భంగా రఘునందర్‌రావు మాట్లాడుతూ బిజెపి పార్టీ కార్యాకర్తల పునాదుల నుండి ఎదిగిన పార్టీ అని, పార్టీ ఎదుగాలంటే పార్టీ బలం సభ్య త్వ నమోదు ప్రధానమైనదన్నారు. అధికారానికి బిజెపి దగ్గరలో ఉందని, 16 ఎంపీల్లో 8 గెలిచామన్నారు, రాష్ట్రంలో బిజెపి పార్టీ అధికారంలోకి రావాలంటే సభ్యత్వనమోదు అతికీలకమన్నారు. సభ్యత్వ నమోదులో గుజరాత్‌తో తెలంగాణ పోటీ పడాలన్నారు, తెలంగాణలో రంగారెడ్డి జిల్లా ముందుండాలన్నారు, నాకు పార్టీ పెద్దలు రంగారెడ్డి జిల్లా కు సభ్యత్వ నమోదు ఇన్‌చార్జ్‌గా ఏ నమ్మకంతో పంపించారో, రంగారెడ్డి జిల్లా పార్టీ నాయకులు, కార్యాకర్తలు ఆ నమ్మకం నిల బెట్టాలన్నారు, సెప్టెంబర్ 1న దేశప్రధాని నరేంద్ర మోడీ, నడ్డా సమక్షంలో మొదటి సభ్యత్వ నమోదు తీసుకోని ఈ కార్యాక్రమానికి ప్రారం భిస్తారని తెలంగాణలో సెప్టెంబర్ 3న మొదలవు తుందన్నారు. చేవెళ్ల ఎంపీ కోండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలో అత్యధికంగా సభ్యత్వ నమోదు 18కోట్ల పైన బిజెపి పార్టీ కి మాత్రమే ఉందన్నారు, దేశంలో జాతీయవాదం ఉన్న ఏకైక పార్టీ బిజెపి పార్టీనే అన్నారు, కాంగ్రెస్ పార్టీకి ఏ వాదం ఉందో వారికి తెలియని స్థితిలో ఉన్నారని, రంగారెడ్డి జిల్లా సభ్యత్వ నమోదు కార్యాక్రమాన్ని విజయవంతం చేయాలని, రంగారెడ్డి జిల్లాకు రఘునందన్ లాంటి మంచి మేదస్సు కలిగాన వ్యక్తిని ఇన్‌చార్జ్‌గా నియమించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.

## సెప్టెంబర్ 1 నుంచి ధరల పెరుగుదలపై

# దేశవ్యాప్త నిరసనలు

## హైడ్రా కొనసాగిస్తేనే సిఎం రేవంత్‌కు ప్రజల మద్దతు: సిపిఐ నారాయణ

**హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త :** కేంద్రంలో ప్రధాని మోడీ నేతృత్వం లోని బీజేపీ ప్రభుత్వంలో పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలకు వ్యతిరేకంగా దేశవ్యాప్త ఉద్యమానికి శ్రీకారం చుట్టనున్నట్టు సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ తెలిపారు. అందులో భాగంగానే సెప్టెంబర్ 1 నుంచి 7వ వరకు దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలను నిర్వహించ నున్నట్టు తెలిపారు. రాష్ట్రంలో హైడ్రా పేరుతో అక్రమ కూల్చివేతలు పులి మీద స్వారీ లాంటిదని.. దానికి భయపడి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పులి మీదనుంచి దిగితే పులి ఆయననే తినేస్తుందని.. అలా కాకుండా కూల్చి వేతలతో ముందుకెళితే ప్రజల మద్దతు లభిస్తుందని నారాయణ అన్నారు. సోమవారం హైదరాబాద్‌లోని సీపీఐ రాష్ట్ర కార్యాలయం ముగ్ధూమ్ భవన్‌లో పార్టీ జాతీయ కార్యదర్శి సయ్యద్ అజీజ్‌పాష, జాతీయ కార్యవర్గ సభ్యురాలు పశ్య పద్మ, రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్ బాలమల్లేష్‌తో కలిసి నారాయణ మీడియాతో మాట్లాడారు. గవర్నర్ చేత కర్ణాటక ప్రభుత్వాన్ని దెబ్బకొట్టాలని మోడీ ప్రభుత్వం చూస్తోందని.. ఇది ఫెడరల్ స్ఫూర్తిని దెబ్బ తీస్తుందని.. ఇటువంటి చర్యలు ప్రమాదకరమని, బీజేపీనే మోడీపై తిరుగు బాటు చేస్తుందని నారాయణ హెచ్చరించారు. బడాబాబుల కట్టడాలను కాపాడుకునేందుకు ప్రభుత్వ కార్యాలయాలను సాకుగా చూపే ప్రయత్నం జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. హైడ్రా అంశంలో రేవంత్ రెడ్డి నిర్ణయాన్ని తాము స్వాగతిస్తున్నామని అయితే.. పేదలు, మధ్యతరగతి వారి ఇళ్లస్థలాల జోలకి వెళ్లకూడదని సూచించిన నారాయణ.. వారి స్థలాలను క్రమబద్ధీకరించాలని లేదా వారికిప్రత్యామ్నాయం చూపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ నాయకులు కేటీఆర్, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, హీరో నాగార్జున తాము చెరువుల్లో నిర్మించలేదని, టేపులతో కొల వాలని చెబుతున్నారని.. చెరువులు కబ్జాచేసిన తరువాత ఇంకా టేపు లతో కొలవడం ఏమిటని నారాయణ ప్రశ్నించారు.

## అసెంబ్లీ స్పీకర్ సోషల్ మీడియా అకౌంట్ హ్యాక్

### ఎక్స్ వేదికగా వెల్లడి

**హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త:** తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ సోషల్ మీడియా ఎక్స్ ఖాతాను కొందరు హాకింగ్ చేశారు. హ్యాకింగ్ జరిగిన సమయంలో హ్యాకర్ ముష్కరులు కొని వీడియోలను పోస్టు చేశారు. ఈ విషయాన్ని స్పీకర్ టెక్నికల్ టీమ్ వెంటనే అందుకు సంబంధించిన చర్యలు తీసుకొంది.ఈ విషయం స్వయంగా తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ ఎక్స్‌వేదికపై నుంచి ట్వీట్ చేశారు. ఎక్స్‌వేదికను హ్యాకర్‌లు వారి అదుపులోకి తీసుకొని ఖాతాల నుంచి అభ్యంతరకరమైన వీడియోలు పోస్ట్ చేశారని అన్నారు.

# త్వరలో రెగ్యులర్ డిహెచ్ నియామకం

## ప్రభుత్వానికి ఐదుగురి పేర్లతో జాబితా

## వారం రోజుల్లో ప్రధాన ఆస్పత్రులకు సూపరింటెండెంట్లు

**హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త :** తెలంగాణ ప్రజారోగ్య సంచాలకుడి (డైరెక్టర్ ఆఫ్ హెల్త్) పోస్టు రెగ్యులర్ హోదాలో త్వరలో భర్తీ కానుంది. ప్రస్తుతం ఇన్‌చార్జి డిహెచ్‌గా డా.రవీందర్ నాయక్ కొనసాగుతున్నారు. ఇటీవలే వైద్య, ఆరోగ్య శాఖలో బదిలీల ప్రక్రియ పూర్తయిన నేపథ్యంలో ప్రభుత్వం రెగ్యులర్ డిహెచ్ నియామకంపై దృష్టి సారించింది. ఈ పోస్టుకు అర్హత ఉన్న వారి జాబితాను పంపాలని ఆరోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టినా ఇన్‌చార్జి డిహెచ్‌ను ఆదేశించారు. దీంతో ఇన్‌చార్జి డిహెచ్ సీనియార్టీ ప్రకారం ఐదుగురి పేర్లతో జాబితాను పంపారు. ఈ జాబితాలో ప్రస్తుతం ఇన్‌చార్జిగా కొనసాగుతున్న డా.రవీందర్‌నాయక్‌తో పాటు అమర్‌సింగ్ నాయక్, మోజీరాం రాథోడ్, డా.కె.పద్మజ, డా.పుష్ప ఉన్నారు. కాగా, సీనియార్టీ ప్రకారం ముందు వరుసలో ఉన్న వారికి డిహెచ్ బాధ్యతలు అప్పగించాలనే నిబంధనలు ఉన్నందున డా.రవీందర్ నాయక్‌కే ఆ పదవి దక్కే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు పేర్కొంటున్నాయి. ప్రభుత్వం కూడా సీనియార్టీనే ప్రాతిపదికగా తీసుకునే అవకాశం ఉందని ఆ వర్గాలు పేర్కొంటున్నాయి. ఇదిలా ఉండగా, రాష్ట్రంలోని 18 బోధనాసుపత్రులకు ఈనెలాఖరు నాటికి సూపరిండెంట్ల నియామకం జరుగనుంది.

27-8Pg5.qxd:27-8Pg5.qxd 1/1/02 5:45 AM Page 1



# పాలీగ్రాఫ్ పరీక్షలో నిందితుని తప్పుడు సమాధానాలు

## కోలకతా వైద్యురాలి హత్యాచార ఘటన..

**కోల్‌కతా, ఆగస్టు 26:** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన కోల్‌కతా వైద్యురాలిపై హత్యాచార ఘటనలో ప్రధాన నిందితుడు సంజయ్‌రాయ్‌కి ఇటీవల పాలీగ్రాఫ్ పరీక్షలు నిర్వహించారు. జ్యుడీషియల్ కస్టడీలో భాగంగా ప్రస్తుతం అతడు కోల్‌కతాలోని ప్రెసిడెన్సీ జైల్లో ఉండగా అక్కడే ఈ లై డిటెక్టర్ పరీక్ష చేపట్టారు. ఇందులో నిందితుడు ఏం చెప్పారన్న వివరాలను అధికారులు గోప్యంగా ఉంచారు. అయితే పాలీగ్రాఫ్ పరీక్షలో నిందితుడు అసత్యం, పొంతన లేని సమాధానాలు చెప్పినట్లు తెలుస్తోంది. తాను వెళ్లేసరికే వైద్యురాలు చనిపోయిందని అతడు చెప్పినట్లు సమాచారం. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ పలు ఆంగ్ల మీడియా కథనాలు వెల్లడించాయి. పశ్చిమబెంగాల్ రాజధాని కోల్‌కతాలోని ఆర్‌జి కర్ మెడికల్ కాలేజీలో ఆగస్టు 9న ఈ దారుణం వెలుగు చూసిన సంగతి తెలిసిందే. ఆ మరుసటి రోజే



సివిక్ వాలంటీర్ అయిన సంజయ్‌రాయ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. ప్రస్తుతం కేసును దర్యాప్తు చేస్తున్న సిబిఐ కోర్టు ఆదేశాలతో నిందితుడికి పాలీగ్రాఫ్ పరీక్ష నిర్వహించింది. ఈ పరీక్ష సమయంలో సంజయ్ అనాలోచితంగా, ఆత్రుతగా ఉన్నట్లు సదరు కథనాలు పేర్కొన్నాయి. అధికారులు అడిగిన ప్రశ్నలకు అవాస్తవాలు, సరిపోలని సమాధానాలు చెప్పినట్లు తెలుస్తోంది. దర్యాప్తు బృందం ఆధారాలు చూపించినప్పుడు ఆ సమయంలో తాను అక్కడ లేనని నిందితుడు చెప్పాడట. అంతేగాక, తాను సెమినార్ హాల్‌కు వెళ్లేసరికి వైద్యురాలు అప్పటికే చనిపోయి ఉందని, భయంతో తాను అక్కడి నుంచి పారిపోయానని సంజయ్ చెప్పినట్లు సదరు కథనాలు వెల్లడించాయి. మరోవైపు, నిందితుడికి పాలీగ్రాఫ్ పరీక్ష నిర్వహించే సమయంలో అతడి తరఫు డిఫెన్స్ లాయర్ లేకపోవడం చర్చనీయాంశమైంది. దీనిపై న్యాయవాది స్పందిస్తూ పరీక్ష ఎక్కడ నిర్వహిస్తామన్నది అధికారులు తమకు ముందస్తు సమాచారం ఇవ్వలేదని, ఇది మానవహక్కుల ఉల్లంఘన కిందకే వస్తుందని ఆరోపించారు. కాగా, వైద్యురాలిపై అఘాయిత్యానికి పాల్పడింది తానేనంటూ అంతకుముందు కోల్‌కతా పోలీసుల ఎదుట నిందితుడు నేరం అంగీకరించినట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. ఇటీవల సెంట్రల్ ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీకి చెందిన వైద్య బృందం నిందితుడి మానసిక తీరును విశ్లేషించింది. ఘటన సమయంలో ప్రతి నిమిషం చోటుచేసుకున్న విషయాలను నిందితుడు గుక్కతిప్పకుండా మొత్తం ఎపిసోడ్‌ను వివరించాడని, అతడిలో పశ్చాత్తాపమే లేనట్లు కనిపించిందని కేసు దర్యాప్తులో పాల్గొన్న ఓ సిబిఐ అధికారి చెప్పినట్లు కథనాలు వెలువడ్డాయి. అయితే ఆ తర్వాత అతడిని కోర్టులో హాజరుపరచగా సంచలన ఆరోపణలు చేశాడు. తానే తప్పు చేయలేదని, కావాలనే తనను ఇందులో ఇరికించారని న్యాయస్థానంలో కన్నీళ్లు పెట్టుకున్నాడు.

# భారత్‌లోని ఇద్దరు దౌత్యవేత్తలపై బంగ్లా వేటు

**ఢాకా, ఆగస్టు 26:** బంగ్లాదేశ్‌లో అనిశ్చిత పరిస్థితుల వేళ భారత్‌లోని రాయబార కార్యాలయాల్లో పనిచేస్తున్న ఇద్దరు అధికారులపై సస్పెన్షన్ వేటు పడింది. ఈ మేరకు మహ్మద్ యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం ఓ నిర్ణయం తీసుకుంది. న్యూఢిల్లీలోని బంగ్లాదేశ్ హై కమిషన్‌లో ఫస్ట్ సెక్రటరీగా కొనసాగుతున్న షబాన్ మహ్మద్, కోల్‌కతాలోని బంగ్లాదేశ్ కాన్సులేట్‌లో పనిచేస్తున్న రంజన్ సేన్‌పై ఈ వేటు వేసింది. తన పదవీకాలం ముగియడానికి ముందే రాజీనామా చేయాలని షబాన్‌ను బంగ్లా ప్రభుత్వం ఆదేశించింది. అలాగే రంజన్‌ను విధుల నుంచి తొలగించింది. ఇటీవల రిజర్వేషన్లకు వ్యతిరేకంగా విద్యార్థులు చేపట్టిన ఆందోళన తీవ్ర హింసాత్మకంగా మారి వందల మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. ఈ ఘర్షణల నేపథ్యంలో షేక్ హసీనా ప్రధాని పీఠం నుంచి దిగిపోయి దేశాన్ని వీడాల్సి వచ్చింది. ప్రస్తుతం ఆమె భారత్‌లోనే ఉన్నారు. హసీనా ప్రభుత్వం రద్దవడంతో అక్కడ నోబెల్ శాంతి బహుమతి గ్రహీత మహ్మద్ యూనస్ నేతృత్వంలో తాత్కా



లిక ప్రభుత్వం ఏర్పాటయింది. తమ ప్రభుత్వం అన్ని దేశాలతో స్నేహసంబంధాలు కొనసాగిస్తుందని యూనస్ తెలిపారు. ఇదిలా ఉంటే బంగ్లాదేశ్‌లో అడపాదడపా అల్లర్ల ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. ఢాకాలో విద్యార్థులకు పారామిలిటరీ దళమైన అన్సార్ సభ్యులకు మధ్య ఘర్షణలు చోటుచేసుకున్నాయి. ఈ ఘటనలో కనీసం 50 మంది వరకు గాయపడ్డారు. విలేజ్ డిఫెన్స్ ఫోర్స్‌గా పిలిచే అన్సార్ సభ్యులు తమ ఉద్యోగాలను ప్రభుత్వ పరిధిలోకి తీసుకురావాలని డిమాండ్ చేస్తూ గత రెండు రోజులుగా ఆందోళన చేపట్టారు. దీనిపై తాత్కాలిక ప్రభుత్వం సానుకూలంగా స్పందించడంతో వారు ఆందోళన విరమించారు. ఇది తెలుసుకున్న విద్యార్థి సంఘాలు నిరసన చేపట్టాయి. ఢాకా యూనివర్సిటీ నుంచి సెక్రటేరియట్ వరకు మార్చ్ చేపట్టాయి. దీన్ని అన్సార్ సభ్యులు అడ్డుకున్నారు. తాత్కాలిక ప్రభుత్వంలో అడ్వైజర్‌గా ఉన్న విద్యార్థి నాయకుడు నహీద్ ఇస్లామ్ సహా పలువురు విద్యార్థులను అదుపులోకి తీసుకున్నారు. ఈ క్రమంలోనే విద్యార్థులు మళ్లీ ఆందోళన చేపట్టారు. ఇది కాస్త హింసాత్మకంగా మారి ఘర్షణకు దారితీసింది.

# లడఖ్‌లో 5 కొత్త జిల్లాలు..

## అమిత్ షా కీలక ప్రకటన



**న్యూఢిల్లీ, ఆగస్టు 26:** కేంద్ర పాలిత ప్రాంతం లద్దాఖ్‌కు సంబంధించి కేంద్రం ఓ కీలక నిర్ణయం తీసుకుంది. అక్కడ కొత్తగా అయిదు జిల్లాలను ఏర్పాటుచేసుకుంది. ఈ మేరకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా సోమవారం సామాజిక మాధ్యమాల వేదికగా ప్రకటించారు. అభివృద్ధి చెందిన, సుసంపన్నమైన లద్దాఖ్‌ను నిర్మించాలనే ప్రధాని మోడీ సంకల్పంలో భాగంగా ఈ కేంద్ర పాలిత ప్రాంతంలో అయిదు కొత్త జిల్లాలను ఏర్పాటు చేయాలని కేంద్ర హోంమంత్రిత్వ శాఖ నిర్ణయించింది. కొత్తగా ఏర్పాటు చేయబోయే జన్స్కర్, ద్రాస్, షామ్, నుబ్రా, చాంగ్‌థాంగ్ జిల్లాలతో ప్రభుత్వ పాలన మరింత పటిష్టమవుతుంది. ప్రతిఇంటికి ప్రభుత్వ ఫలాలు అందుతాయి. లద్దాఖ్ ప్రజలకు అవకాశాలను సమృద్ధిగా అందించేందుకు మా ప్రభుత్వం సిద్ధంగా ఉంది అని అమిత్‌షా అన్నారు. తాజా నిర్ణయంపై ప్రధాని మోడీ స్పందించారు. లద్దాఖ్ ప్రజల శ్రేయస్సు, మెరుగైన పాలనకు ఇదో ముందడుగు. కొత్త జిల్లాల ఏర్పాటుతో ప్రజలకు అవకాశాలు, సేవలు మరింత చేరువవుతాయి అని మోడీ హర్షం వ్యక్తం చేశారు. అక్కడి ప్రజలకు అభినందనలు తెలియజేశారు. 2019లో ఆర్టికల్ 370ని రద్దు చేసిన తర్వాత జమ్మూకశ్మీర్‌ను రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజించిన సంగతి తెలిసిందే. శాసనసభ లేని కేంద్ర పాలిత ప్రాంతంగా లద్దాఖ్ కేంద్ర హోంమంత్రిత్వ శాఖ పాలనా నియంత్రణలో ఉంటుంది. ప్రస్తుతం అక్కడ లేహ్, కార్గిల్ రెండు జిల్లాలు ఉన్నాయి. తాజా నిర్ణయంతో ఈ జిల్లాల సంఖ్య ఏడుకు పెరగనుంది. లడక్‌లో కొత్త జిల్లాల ఏర్పాటుపై ప్రధానినరేంద్రమోడీ ఆజిల్లాలప్రజలకు అభినం దనలు తెలిపారు. కొత్తజిల్లాలతో ప్రజలు మరిం త మేలయిన సేవలు అందుతాయని ఆయన ఆకాంక్షించారు.

# అభిషేక్ బెనర్జీ కుమార్తెకు అత్యాచార బెదరింపులు..

## బాలల హక్కుల కమిషన్ సీరియస్

**కోల్‌కతా, ఆగస్టు 26:** కోల్‌కతా వైద్య విద్యార్థిని ఘటనపై దేశవ్యాప్తంగా తీవ్ర ఆందోళనలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో నిరసన కార్యక్రమాల్లో పాల్గొన్న ఓ వ్యక్తి తృణమూల్ కాంగ్రెస్ ఎంపి కుమార్తెను అత్యాచారం చేస్తామని, అలా చేసిన వారికి భారీ రివార్డు అందచేస్తానని బెదిరించడం కలకలం రేపింది. ఈ వీడియో కాస్త సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. దీనిని తీవ్రంగా పరిగణించిన ఆ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సదరు వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు సూచించింది. నిరసనల్లో పాల్గొన్న ఓ వ్యక్తి అభిషేక్ బెనర్జీ మైనర్ కుమార్తెపై అత్యాచారం చేస్తామని బెదిరించినట్లు వినిపించింది. అంతేకాకుండా అలా చేసిన వ్యక్తికి



భారీ నగదు అందచేస్తానని బహిరంగంగా ప్రకటించాడు. ఈ అసభ్యకరమైన వ్యాఖ్యలు, అతడి నీచమైన ఉద్దేశాన్ని తెలియచేస్తున్నాయి. అవి సదరు మైనర్ బాలిక గౌరవానికి భంగం కలిగించడంతో పాటు చిన్నారి భద్రతకు ముప్పు కలిగించేవే అని పశ్చిమ బెంగాల్ బాలల పరిరక్షణ కమిషన్ పేర్కొంది. ఈ ఘటనపై పోక్సో చట్టం కింద చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పోలీసులకు విజ్ఞప్తి చేసింది.



# సూడాన్‌లో కూలిపోయిన డ్యామ్..

## పదుల సంఖ్యలో స్థానికుల గల్లంతు

**కైరో, ఆగస్టు 26:** భారీ వర్షాల కారణంగా సూడాన్‌లో ఓ డ్యామ్ కుప్పకూలింది. దీంతో సమీప గ్రామాల్లోకి భారీగా వరద చేరింది. ఈ ఘటనలో పదుల సంఖ్యలో ప్రజలు గల్లంతైనట్లు స్థానిక మీడియా వెల్లడించింది. ఆచూకీ లభించని వారితోపాటు ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య భారీగానే ఉన్నట్లు అంచనా వేసింది. సూడాన్‌లోని రెడ్ సీ స్టేట్‌లో కురుస్తున్న భారీ వర్షాలకు అక్కడి అర్బాత్ డ్యామ్ కూలిపోయింది. ఈ ఘటనలో నలుగురు ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం. సుమారు 60 మంది వరకు మరణించి ఉండవచ్చని, అనేకమంది గల్లంతైనట్లు సూడాన్ వార్తా ఛానెల్ పేర్కొంది. మరో వార్తా సంస్థ మాత్రం 100 మంది ఆచూకీ లభించలేదని వెల్లడించింది. మొత్తంగా ఈ ఘటనలో నష్టం తీవ్రస్థాయిలో ఉందని రెడ్ సీ స్టేట్ నీటిపారుదల శాఖ అధికారి పేర్కొన్నారు. మొబైల్ నెట్‌వర్క్ పనిచేయకపోవడంతో సమాచార సేకరణ ఇబ్బందిగా మారినట్లు స్థానిక మీడియా వెల్లడించింది.

# 44 మందితో తొలిజాబితాను రద్దు చేసిన బిజెపి

## మళ్లీ 12 మందితో జాబితా విడుదల

## కొత్తనేతలకు సీట్లిచ్చారన్న నిరసనలే కారణం

## జమ్ముకాశ్మీర్‌లో బిజెపికి అంతర్గత అసమ్మతిపోరు

**శ్రీనగర్, ఆగస్టు 26:** జమ్ముకాశ్మీర్ అసెంబ్లీ మూడు దశల్లో జరిగే ఎన్నికలకోసం 44 మంది అభ్యర్థు లజాబితాను సిద్ధంచేసిన బిజెపి తర్వాత మళ్లీ వెంటనే తొలగించింది. ఆ తర్వాత కొన్ని గంటలకు మరోజాబితాను విడుదలచేసింది. మొదటిదశ ఎన్నికలకుగాను కేవలం 15మందితోకూడిన అభ్యర్థుల జాబితాను ప్రకటించింది. మొదటిదశ ఎన్నికల్లో అభ్యర్థుల్లో ఎలాంటి మార్పులు చేయలేదు. ఆతర్వాత కొన్ని గంటలకు కేవలం ఒకే ఒక్కపేరుతో మరో జాబితానుకూడా విడుదలచేసారు. తొలగించిన జాబితాలో మూడు కీలకపేర్లు గల్లంతయ్యాయి. జమ్ముకాశ్మీర్ బిజెపి అధ్యక్షుడు రవీందర్‌రైనా, మాజీ డిప్యూటి ముఖ్యమంత్రులు నిర్మల్‌సింగ్, కవీందర్‌గుప్తాలపేర్లు కూడా కనిపించడంలేదు. కేంద్రమంత్రి జితేందర్‌సింగ్ సోదరుడు దేవేంద్ర రాణా పేరు కనిపించింది. ఇటీవలే నేషనల్ కాన్ఫరెన్స్ నుంచి బిజెపిలోచేరిన ఆతనికి సీటు ఇచ్చారు. ఇద్దరు కాశ్మీరీ పండిట్లు, 14 మంది



ముస్లిం అభ్యర్థులతో మొదటి జాబితాను సిద్ధంచేసింది. కాంగ్రెస్‌పార్టీ, నేషనల్ కాన్ఫరెన్స్, పిడిపి, పాంథర్స్ పార్టీలకు చెందిన అనేకమంది నేతలు బిజెపిలో చేరారు. వీరిపేర్లు కూడా తొలుత ప్రకటించి తర్వాత నిలిపివేసిన జాబితాలో ఉన్నాయి. కొన్ని కీలకమైన తొలగింపులకు కారణాలు కేవలం నాయకులనుంచి వచ్చిన వ్యతిరేకతలేనని తేలింది. మూడుదశలకు ఒకేసారి జాబితాలను ఇవ్వకుండా నిలిపివేసి దశలవారీగానే జాబితాలు ఇవ్వాలని నిర్ణయించింది. అందువల్లనే మళ్లీ మొదటి విడత ఎన్నికల జాబితాను విగులచేసింది. జమ్ముకాశ్మీర్ మూడుదశల్లో ఎన్నికలకు వస్తున్న సంగతి తెలిసిందే. అక్టోబరు నాలుగో తేదీ ఓట్లలెక్కింపునకు వస్తుంది. బిజెపి కేంద్ర ఎన్నికల కమిటీ ఖరారుచేసినతర్వాత మొదటి జాబితా విడుదలయింది. ప్రధాని మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, బిజెపి చీఫ్ జెపినడ్డాలు ముందురోజు కీలక సమావేశం జరిపి అభ్యర్థుల జాబితాను ఖరారుచేసారు. 2014లో ఎన్నికలు జరిగిన జమ్ముకాశ్మీర్ తర్వాత 370వ అధికరణం రద్దు కావడం రాష్ట్రపతి పాలనకువెళ్లడం వంటివి తెలిసిందే. ఆనాటి ఎన్నికల్లో బిజెపి జమ్ముప్రాంతంలో 25స్థానాలు గెలిచింది. పిడిపి 28 స్థానాలతో గెలిచి ఏకైక అతిపెద్ద పార్టీగా వచ్చింది. నేషనల్ కాన్ఫరెన్స్ 15 స్థానాలు, కాంగ్రెస్ 12 స్థానాలు గెలిచాయి. ఆ తర్వాత పిడిపి, బిజెపి కలిసి ప్రభుత్వం ఏర్పాటుచేసినాకొన్నాళ్లకే పరిమితం కాగా ప్రభుత్వానికి బిజెపి మద్దతు ఉపసంహరించి రాష్ట్రపతిపాలన విధించారు. ఇపుడు నేటి ఎన్నికల్లో జమ్ముకాశ్మీర్‌లో త్రిముఖ పోటీ నడుస్తోంది. బిజెపి పిడిపి నేషనల్ కాన్ఫరెన్స్ కాంగ్రెస్‌ల కూటమి మధ్య పోటీ జరుగుతోంది. దీనితో బిజెపి గట్టిపోటీ ఎదుర్కొంటుందనడంలో ఎలాంటి సందేహంలేదు. అంతకుముందు ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున్‌ఖర్గే, ఐడియా కూటమి లోక్‌సభ నేత రాహుల్‌గాంధీ నేషనల్ కాన్ఫరెన్స్ నాయకులు ఫరూక్ అబ్దుల్లా, ఉపాధ్యక్షుడు ఒమర్ అబ్దుల్లాలనుకలిసి సంప్ర దింపులు జరిపి తమ పొత్తులనుప్రకటించారు. జమ్ముకాశ్మీర్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎన్సీ కూటమి పేకమేడలా కూలిపోతుందని బిజెపి రాష్ట్ర ఇన్‌ఛార్జి తరుణ్ ఛుగ్ ఎద్దేవా చేసారు.

# ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ చేతికి 'సూసైడ్ డ్రోన్'

## ప్రయోగాన్ని స్వయంగా పర్యవేక్షించిన నియంత!



**సియోల్, ఆగస్టు 26:** నిత్యం క్షిపణులు, శక్తిమంతమైన బాంబుల పరీక్షలతో వార్తల్లో నిలిచే ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్ చేతికి మరో కొత్త ఆయుధం చిక్కింది. అదే సూసైడ్ డ్రోన్. వీటి పనితీరును కిమ్ శనివారం స్వయంగా పర్యవేక్షించారు వీటికి సంబంధించిన చిత్రాలను ఆ దేశ అధికారిక మీడియా సోమవారం విడుదల చేసింది. తమ యుద్ధ సన్నద్ధతను మరింత మెరుగుపర్చుకోవడానికి సూసైడ్ డ్రోన్ల తయారీని వేగవంతం చేస్తామని కిమ్ వెల్లడించారు ఎక్స్ ఆకారపు రెక్కలు ఉన్న ఓ తెల్లటి డ్రోన్.. దక్షిణ కొరియాకు చెందిన కె-2 యుద్ధ ట్యాంకును పోలి ఉన్న లక్ష్యాన్ని ధ్వంసం చేసినట్లు ఫొటోల్లో కనిపిస్తోంది. సాధారణ డ్రోన్లు లక్ష్యానికి కొంత దూరంలో ఉండి క్షిపణుల ద్వారా దాడి చేస్తాయి. తాజాగా ఉత్తర కొరియా ప్రయోగించినవి మాత్రం అవే నేరుగా లక్ష్యంలోకి దూసుకెళ్లి విధ్వంసం సృష్టిస్తాయి.

ఉత్తర కొరియా నుంచి దక్షిణ కొరియా, అమెరికాకు తరచూ అణ్వస్త్ర ప్రయోగ బెదరింపులు వస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ ఇరు దేశాలు కలిసి సంయుక్త సైనిక విన్యాసాలు నిర్వహిస్తున్నాయి. తద్వారా తమ ఆత్మరక్షణ సామర్థ్యాన్ని ఎప్పటికప్పుడు మెరుగుపర్చుకుంటున్నాయి. యుద్ధ సన్నద్ధతను పరీక్షించుకుంటున్నాయి. ఈ తరుణంలో కిమ్ సూసైడ్ డ్రోన్ల ప్రయోగాలు తెరపైకి రావడం గమనార్హం. వివిధ దూరాలను ప్రయాణించగలిగే సామర్థ్యం ఉన్న పలు రకాల డ్రోన్లను శనివారం పరీక్షించినట్లు కెసిఎన్ఎ వెల్లడించింది. భూమితోపాటు సముద్రంలోని లక్ష్యాలను సైతం ఈ డ్రోన్లు ఛేదిస్తాయని పేర్కొంది. లక్ష్యాలను అత్యంత కచ్చితత్వంతో దాడి చేయడానికి ముందు ఈ డ్రోన్లు వివిధ మార్గాల్లో ప్రయాణించాయని తెలిపింది. అంతర్జాతీయ సైనిక సామర్థ్యాలు, ఆత్మరక్షణ వ్యవవస్థలను పరిశీలిస్తే డ్రోన్లు వంటి అత్యాధునిక సాంకేతికత ఎంత అవసరమో తెలుస్తోందని కిమ్ అన్నారు. ఈ నేపథ్యంలో వీటిని వీలైనంత త్వరంగా సైన్యంలో చేర్చాలని అధికారులను ఆదేశించారు. యావత్ ప్రపంచం రష్యా-ఉక్రెయిన్, ఇజ్రాయెల్-హమాస్‌లపై దృష్టి సారించిన తరుణంలో కిమ్ తమ అణ్వస్త్ర సామర్థ్యాన్ని బలోపేతం చేసుకోవడంపై దృష్టి సారించారు తరచూ అమెరికా, దక్షిణ కొరియాకు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. అమెరికాలోని లక్ష్యాలను సైతం చేరుకునే దీర్ఘశ్రేణి క్షిపణులను రూపొందిస్తున్నారు. అదే సమయంలో పొరుగున ఉన్న దక్షిణ కొరియాను లక్ష్యంగా చేసుకునే స్వల్పశ్రేణి ఆయుధాలను సైతం సిద్ధం చేసుకుంటున్నారు. అమెరికాలో ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఆ దేశంపై ఒత్తిడి పెంచాలనేదే కిమ్ లక్ష్యమని నిపుణులు విశ్లేషిస్తున్నారు. తద్వారా తమ దేశాన్ని అణ్వస్త్ర దేశంగా గుర్తించాలని కిమ్ ఆశిస్తున్నారని పేర్కొన్నారు. ఫలితంగా ఆర్థిక, సైనికపరమైన ఆంక్షలనుంచి ఉపశమనం పొందాలనేది ఆయన లక్ష్యమని వివరించారు.

# వరదనీటిలో కొట్టుకుపోయిన ట్రాక్టర్ ట్రాలీ

## 10మందిని రక్షించినా, ఏడుగురి ఆచూకీ గల్లంతు

**అహ్మదాబాద్, ఆగస్టు 26:** ట్రాక్టర్‌ట్రాలి ఒకటి వరదల్లో కొట్టుకునిపోవడంతో మొత్తం 17 మంది వరదల్లో చిక్కుకున్నారు. గుజరాత్‌లోని ధవానా గ్రామంలో భారీ వర్షాలకు వచ్చిన వరదలకుగాను ప్రయాణీకులతో వస్తున్న ట్రాక్టర్‌ట్రాలీ కొట్టుకునిపోయింది. ఈ సంఘటనలో పదిమందిని రక్షించిన ఎస్డీఆర్‌ఎఫ్ సిబ్బంది మరో ఏడుగురి



ఆచూకీకోసం గాలిస్తున్నారు. కేంద్రానికి సమాచారం అందడంతో హోంమంత్రి అమిత్‌షా వెంటనే ముఖ్యమంత్రి భూపేంద్రపటేల్‌తో చర్చలు జరిపారు. రాష్ట్ర హోంమంత్రి హర్ష్‌సంఘావి కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. సమావేశంలో అధికారులు భారీ వర్షాలు మరికొన్ని రోజులు ఉంటాయని వాతావరణ శాఖ నివేదికలను అందచేసారు. కాగా ట్రాక్టర్‌ట్రాలీ ఘటనకు సంబంధించి మోర్బి కలెక్టర్ ముఖ్యమంత్రికి సమగ్ర నివేదిక ఇచ్చారు. కాజ్‌వేను భారీ వరదనీరు ముంచెత్తడంతో ఈప్రమాదం జరి గిందని, ఎస్‌డిఆర్‌ఎఫ్ సిబ్బందికూడా ఇప్పటివరకూ పదిమందిని రక్షించారని, మిగిలిన వారికోసం గాలిస్తున్నట్లు తెలిపారు. ఈసంఘటనతో ముఖ్యమంత్రి అన్ని జిల్లాల కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లు, జిల్లా అదికారులతో విడియో సమావేశం నిర్వహించారు. ఇప్పటి వరకూ 17,827 మందిని ఖాళీచేయించారు. 1653 మందిని వరదనీటిలో కొట్టుకునిపోకుండా కాపాడగలిగారు. ఎన్డీఆర్‌ఎఫ్ 13 దళాలుంటే ఎస్డీఆర్‌ఎఫ్ 22 టీమ్‌లు న్నాయి. మొత్తం 33 జిల్లా ల్లోని 244 తాలూకాల్లో ఈ తుపాను ప్రభావం ఉంది. ఇటీ వలికాలంలోనే 63.36 మిల్లీ మీటర్ల వర్షం కురిసింది. నవ్ సారి జిల్లాలోని ఖేర్‌గామ్‌లో అత్యధికంగా 356 మిల్లీమీటర్లు కురిసింది. మొత్తం 206 రిజర్వాయర్లలో 59 రిజర్వాయర్లు పూర్తిగా నిండిపోయాయి. ప్రస్తుతం 72 రిజర్వాయర్లు హై అలర్ట్‌లో ఉన్నాయి. 22 సాధారణ అలర్ట్‌లు జారీచేసారు. తొమ్మిది రిజర్వాయర్లకు వరదహెచ్చరికలు ఉన్నాయి. ఏడు నదులు పొంగి ప్రవహిస్తున్నాయి. సర్దార్ సరోవర్ డామ్ 88.75శాతం స్టోరేజి సామర్థ్యంతో ఉంది.

7009 గ్రామాలకు విద్యుత్‌సరఫరాల్లో తరచూ అంతరాయం ఏర్పడింది. ఇప్పటివరకూ 6977 గ్రామాల్లో పునరుద్ధరించారు. 6090 విద్యుత్ స్తంభాలు కూలిపోగా వాటిలో 5961 వరకూ పునరుద్ధరణ జరిగింది. 523రోడ్లు పూర్తిగా మూసి వేసారు. సూరత్, నవ్‌సారి, వల్సాద్, తాపి, డాంగ్; ఛోటౌదేపూర్ జిల్లాలు తీవ్రస్థాయి వాతావరణ పరిస్థితులకు గురయి అపార నష్టం జరిగింది.



# గర్ల్‌ఫ్రెండ్ కదలికలపై నిఘాతోనే టెలిగ్రామ్ సిఇఒ అరెస్టు

**పారిస్, ఆగస్టు 26:** టెలిగ్రామ్ సిఇఒ పావెల్ దురోవ్ అరెస్టుకు ఆతని స్నేహితురాలే కీలకంగా వ్యవహరించిందా, దురోవ్‌తో ఉన్న ఫోటోలను ఆమె ఎప్పటికప్పుడు తన ఇన్‌స్టాలో పోస్టు చేయడంతో దర్యాప్తు అధికారులకు దురోవ్ ఉన్న లొకేషన్లు క్లియర్‌గా తెలిసిందని, అందువల్లనే ఎయిర్‌పోర్టులోనే దురోవ్‌ను అరెస్టుచేయగలిగారని అనుమానాలువ్యక్తం అవుతున్నాయి. రష్యా మార్క్‌జుకర్ బెర్గ్‌గా పిలిచే దురోవ్ టెలిగ్రామ్‌కు 90 కోట్లమంది యూజర్లు ఉన్నారు. అయితే టెలిగ్రామ్‌లో నేరపూరిత సమాచారం వ్యాప్తిచేస్తున్నారన్న అభియోగాలు నమోదయ్యాయి. ఇపుడు తాజాగా దురోవ్ అరెస్టు సమయంలో ఆతను ఒక్కడే లేడని ఆతని వెంట ఒక మహిళ కూడా ఉందని తేలింది. దురోవ్ గర్ల్‌ఫ్రెండ్‌పైనే నిఘా సంస్థలు ఫోకస్ పెట్టాయని అందువల్లనే దురోవ్ కదలికలు సులువుగా తెలుసుకున్నాయని తెలుస్తోంది. 24 ఏళ్ల జులి వావిలోవా పేరు ఇపుడు ఇంటర్నెట్‌ను షేక్‌చేస్తోంది. క్రిప్టోకోచ్, స్ట్రీమర్ దబాయ్ కేంద్రంగా ఆమె పనిచేస్తోంది. ఆమెకు 20వేలమందికిపైగా ఫాలోవర్లు ఉన్నారు.

# ఫాస్ట్‌ట్రాక్ కోర్టులు మంజూరుచేస్తే అవి ఇప్పటికీ పనిచేయలేదు

## బెంగాల్ సిఎం మమతా లేఖపై కేంద్రమంత్రి అన్నపూర్ణాదేవి స్పందన

**న్యూఢిల్లీ, ఆగస్టు 26:** పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ రాసిన లేఖపై కేంద్రం వెంటనే స్పందించింది. దేశంలో చోటుచేసుకుంటున్న అత్యాచార సంఘటనలు ప్రస్తావించిన మమతా దీదీకి కేంద్రం తక్షణ స్పందన ఇచ్చింది. బెంగాల్‌కు 123 ఫాస్ట్‌ట్రాక్‌కోర్టులు మంజూరు చేసామని, చిన్నారులపై లైంగిక వేధింపులు, అత్యాచారాల కేసులు సత్వర విచారణకు మంజూరుచేస్తే ఇప్పటికీ అనేక కోర్టులు వాటిలో పనిచేయడంలేదని కేంద్రం వివరించింది. కేంద్ర మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి అన్నపూర్ణదేవి మమతా లేఖపై స్పందించారు. కొత్తగా వచ్చిన భారతీయ న్యాయసంహిత చట్టంలోనే నిందితులకు కఠిన శిక్షలువిధించేవిధంగా వచ్చాయన్నారు. ఫాస్ట్‌ట్రాక్ కోర్టులపరంగా మంత్రి మాట్లాడుతూ కేంద్ర ప్రాయోజిత పథకం ఒకటి ప్రవేశపెట్టామని 2019 అక్టోబరులోనే ప్రారంభించామన్నారు. మొత్తం 409 పోక్సో ప్రత్యేక కోర్టులు 30 రాష్ట్రాలు, కేంద్రపాలితప్రాంతాల్లో



పనిచేస్తున్నా యన్నారు. ఇప్పటివరకూ 2.53 లక్షలకేసులు పరిష్కారం అయ్యాయన్నారు. ఈ స్కీం కింద పశ్చిమబెంగాల్‌కు 123 కోర్టులు వచ్చాయని, వాటిలో 20 పోక్సో కేసుల విచారణ కోర్టులు న్నాయని, 103 ఎఫ్‌టిఎస్‌సి కోర్టులు కూడా ఉన్నాయన్నారు. అయితే ఈ కోర్టుల్లో ఏ ఒక్కటి కూడా ఇప్పటికీ పనిచేయ డంలేదని మంత్రి గుర్తు చేసారు. ఏడు ఫాస్ట్‌ట్రాక్‌కోర్టులు ప్రారంభిస్తామని బెంగాల్‌ప్రభుత్వం చెప్పిందని మొత్తం 17 ఫాస్ట్‌ట్రాక్‌కోర్టులు మళ్లీ సవరించి మంజూరయితే వీటిలో ఆరు పోక్సో కోర్టులు న్నాయన్నారు. ఇప్పటికీ 48,600 అత్యాచారాలు, పోక్సో కేసులు న్నాయని, మిగిలిన 11 ఫాస్ట్‌ట్రాక్ కోర్టుల్లో పెండింగ్‌లోనే ఉన్నట్లు తెలిపారు. మిగిలిన 11 కోర్టులప్రారంభించేందుకు బెంగాల్‌ప్రభుత్వం ఎటుంటి చర్యలు తీసుకోలేదన్నారు. అంతేకా కుండా తృణమూల్‌కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రం ఏర్పాటుచేసిన హెల్ప్‌లైన్ నంబరును కూడా ప్రారంభించలేదని మహిళలు, చిన్నారులనుంచి నేరుగా ఫిర్యాదులకోసం ఏర్పాటుచేసిన హెల్ప్ లైన్ నంబరు బెంగాల్‌లో ఎందుకు ఏర్పాటు చేయలేదని ఆమెప్రశ్నించారు. 181 మహిళా హెల్ప్‌లైన్, అత్యవసర స్పందన వ్యవస్థ 112, ఛైల్డ్‌హెల్ప్‌లైన్ 1098, సైబర్‌క్రైమ్ హెల్ప్‌లైన్ 1930వంటివి కేంద్రంఏర్పాటు చేసిందని, బెంగాల్‌లో వీటిని ఏర్పాటు చేసారా అని ప్రశ్నించారు. మహిళలు, చిన్నారులపైజరిగే అత్యాచారాలు, దాడులను, హింసను అరికట్టేందుకు కేంద్రప్రభుత్వం కృతనిశ్చయంతోఉందని, బెంగాల్ ప్రభుత్వం కలిసి రావాలని ఆమె కోరారు.

# పొత్తుల్లో తకరారు..కాశ్మీర్‌కు కాంగ్రెస్ ట్రబుల్ షూటర్లు..

**శ్రీనగర్, ఆగస్టు 26:** అసెంబ్లీ ఎన్నికలకు కేంద్రపాలితప్రాంతం జమ్ముకాశ్మీర్ సిద్ధం అవుతోంది. ఈక్రమంలో నేషనల్ కాన్ఫరెన్స్, కాంగ్రెస్‌లమధ్య పొత్తులు కుదిరాయి. అయితే సీట్ల పంపకాలపై ఇరుపార్టీల్లో చర్చలవేళ విభేదాలు వచ్చాయి. అభ్యర్థులను ప్రకటించే సమయం సమీపిస్తున్న తరుణంలో ఈసమస్య పరిష్కరించేందుకు కాంగ్రెస్ విశ్వప్రయత్నాలు చేస్తోంది. ఈక్రమంలోనే పార్టీలోని ఇద్దరు సీనియర్ నాయకులను ట్రబుల్ షూటర్లుగా శ్రీనగర్‌కు పంపించింది. ఎన్సీ నాయకుడు ఫరూక్ అబ్దుల్లా కాంగ్రెస్‌తో పొత్తుకు అంగీకరించిన సంగతి తెలిసిందే. తొలి విడత ఎన్నికల నామినేషన్ల దాఖలుప్రక్రియకు రేపే తుదిగడువు. దీనితో విభేదాలు తొలగించేందుకు హస్తం పార్టీ సీనియర్ నాయకులు కెసి వేణుగోపాల్, సల్మాన్ ఖుర్షీద్‌లను శ్రీనగర్‌కు పంపించింది. ఫరూక్ అబ్దుల్లాతోపాటు ఆయన కుమారుడు ఒమర్ అబ్దుల్లాతో భేటీ కానున్నట్లు సమాచారం. ఇటీవల రెండు పార్టీల సమావేశంలో కశ్మీర్‌లోయలో కాంగ్రెస్‌కు ఐదు స్థానాలు జమ్ముకాశ్మీర్‌లో 28 నుంచి 30 సీట్లలో పోటీచేయాలనిఎన్సీ



ప్రతిపాదించింది. అయితే దీనిపై అభ్యంతరం వ్యక్తంచేసిన కాంగ్రెస్ మరికొన్ని స్థానాలు కావాలని డిమాండ్ చేసింది. దీనితో ఈ అంశం ఇరుపార్టీలమధ్య విభేదాలకు కారణం అయింది.



# ప్రపంచ వృద్ధుల దినోత్సవం

## డాక్టర్ కుప్పిలి సురేష్‌బాబు

మధురవాడ, ఆగస్టు 26, ప్రభాతవార్త

ప్రతిరోజు కు ఏదో ఒక ప్రత్యేకత ఉంటుంది. అది పెళ్లిరోజు గాని పుట్టినరోజు గాని అమ్మల రోజు గాని నాన్నల రోజు గాని ప్రేమికుల రోజు గాని ఇలా ఏదో ఒకటి జరుపుకుంటూ వాటి తాలూకా జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటారు. ఇలానే సాంప్రదాయాలను కాపాడుట కోసం ఇలా ఏది ఎక్కడ చేసినా అది ప్రపంచ మానవాళి శ్రేయస్సు కోసం మా త్రమే ఈ ఆగస్టు 21న ప్రపంచ వృద్ధులను ప్రభావితం చేసే సమస్యలను గూర్చి అవగాహన పెంపొందించడానికి, వృద్ధులకు మద్దతు ప్రశంసలు వారి విజయాలను గుర్తించి అనుసరించి అవగాహన పెంచుట కోసము ఈరోజు జరుపుకుంటాము ఈ రోజు యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ ఆమెరికాలో వృద్ధులకు, వారి సమస్యల పరిష్కారానికి ఒకరోజు అంకితం చేయడానికి అధికారికంగా స్థాపించారు. కొమ్మకు పూసినపూలు వాడక తప్పవు చెట్టు కాసిన కాయలు ఫలాలు కిందకు పడక తప్పదు తమ తల్లిదండ్రులు తమ వృద్ధాప్యంలో కొడుకులు కూతుర్లు తమను కళ్ళల్లో పెట్టుకుని చూసుకోవాలని ఆరాటపడుతుంటారు. నేటి ఆధునిక సమాజంలో చాలామంది పిల్లలు వృద్ధాశ్రమంలో చేర్పిస్తూ చేతులు దులుపుకుంటున్నారు.మరికొందరు ఆ వయసులో వాళ్ళ చిన్న పలకరింపులు మాత్రమే కోరుకుంటారు. ఆత్మీయుల కోసం ఎంతో ఎదురు చూస్తుంటారు. కానీ ఈరోజుల్లో వృద్ధాశ్రమంలో తప్పనిసరి పరిస్థితుల్లో ఉండవలసి వస్తుంది వృద్ధులకు ప్రభుత్వం అనేక రకాల రాయితీలు ఇచ్చినప్పటికి వాటిపై వారికి సరైన అవగాహన లేక వాటిని సరైన దారిలో వినియోగించలేకపోతున్నారు. ఈనాడు, వృద్ధులు అందరూ ఉండి అనాధల్లా బతకడం వల్ల ఆత్మ నున్యత భావానికి గురై రకరకాల వ్యాధులకు గురి అవుతున్నారు వృద్ధాప్యంలో కుంటుంబ సభ్యులే శత్రువులుగా మారుతున్నారు. వాస్తవితకు వృద్ధులు జాతి సంపద వారి అనుభవాలే ముందు తరాలకు మూల్యమైన పాఠాలు మన భారత దేశము వృద్ధుల శ్రేయస్సు దిశగా చట్టాలు చేసి వారి అభివృద్ధికి పాటుపడుతుంది అని పై విధంగా వృద్ధుల సమస్యలపై దిపిఎం అసోసియేషన్ ఆఫ్ ఇండియా విశాఖ జిల్లా కన్వీనర్ సామాజిక ప్రజా వైద్యులు డాక్టర్ కుప్పిలి సురేష్‌బాబు తమ అభిప్రాయాలను తెలిపారు.

# కలకత్తా వైద్యురాలి హత్యోదంతంపై నిరసన

జగదాంబ, ఆగస్టు 26, ప్రభాతవార్త



కలకత్తాలోని జూనియర్ వైద్యురాలిపై హత్యాచారం ఘటనపట్ల నిరసన వ్యక్తం చేస్తు 95వ వార్డు పరిధి పురుషోత్తమపురంలోని హెచ్‌బి కాలనీ కంఫర్ట్‌హోమ్స్ నివాసితులు సంఘీభావం వ్యక్తం చేసారు. మహిళా వైద్యులకు కల్పించాల్సిన రక్షణ చర్యల పై దృష్టిపెట్టాలని, ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగు జాగ్రత్తలు పాటించాలని నివాసితుల సంక్షేమ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు వి.రామకృష్ణ, ఎం.సత్యనారాయణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా సెంట్రల్ పార్కులో కొవ్వొత్తులతో నివాళులర్పించి అనంతరం రహదారిగుండా ర్యాలీ సాగించారు. ఈ కార్యక్రమంలో కమిటి సభ్యులు ఎంఎస్ శ్రీనివాస్,ఎల్ సూర్యభాస్కర్ ప్రభృతులు వెంటరాగా అధిక సంఖ్యలో చిన్నారులు, మహిళలు, కాలనీ పెద్దలు పాల్గొని అత్యాచారాలకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని ప్లకార్డులు, నినాదాలతో హోరెత్తించారు.

# టీడీపీ టాప్ పెర్ఫార్మర్ దాట్లకు లోకేష్ అభినందనలు



విశాఖపట్నం, ఆగస్టు 26, ప్రభాతవార్త

టీడీపీ యాప్ ద్వారా టీడీపీ కంటెంట్ను ప్రజలకు విస్తృత స్థాయిలో షేర్ చేసి టాప్ పెర్ఫార్మర్గా నిలిచిన హితేష్ రాజ్ వర్మ దాట్లకు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి విద్యా శాఖ మంత్రి నారాలోకేష్ అభినందనలు తెలియజేస్తూ పంపిన ప్రశంసాపత్రాన్ని విశాఖ దక్షిణ నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి సీతం రాజు సుధాకర్ సోమవారం దాట్లకు అందజేశారు. యువగళం పాదయాత్ర మొదలు...గత ఎన్నికల్లో కూటమి అద్భుత విజయం సాధించే వరకు అనేక రకాలుగా పార్టీకి అండగా నిలిచిన దాట్ల వంటి కార్యకర్తల ఋణం ఏమిచ్చినా తీర్చుకోలేనిదన్నారు. మీ కృషిని ఇలాగే కొనసాగిస్తూ టీడీపీ మాప్ను మరింతగా ప్రజలకు చేరువ చేయాలని నారా లోకేష్ కోరారు. తనను ఓడించారన్న కక్షతో రాష్ట్ర ఇమేజ్ను దెబ్బతీయడానికి జగన్ చేస్తున్న అబద్ధపు ప్రచారాలను తిప్పికొట్టి అప్రమత్తంగా ఉండాలి మీ నిబద్ధతను కష్టాన్ని పార్టీ ఎప్పుడూ గుర్తుంచుకుంటుందన్నారు. ఈ సందర్భంగా సుధాకర్ కూడా హితేష్‌రాజ్‌వర్మ దాట్లను అభినందించారు. ఈకార్యక్రమంలో కార్పొరేటర్ ఊరుకుటి నారాయణరావు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీకృష్ణజన్మాష్టమి వేడులు



జగదాంబ, ఆగస్టు 26, ప్రభాతవార్త

శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకలను పురస్కరించుకుని కుసుమహరనాధ ఆశ్రమంలో ఆశ్రమ కమిటీ ఆధ్వర్యంలో దివ్యమందిరంలో శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సన్నిధిలో వేంచేసి ఉన్న శ్రీరాధాకృష్ణ అభిన్న స్వరూపులు శ్రీకుసుమ హరనాధుల దివ్యమూర్తులను నూతన వస్త్రాలు, పూలమాలలతో సర్వాంగసుందరంగా అలంకరించి గోపాలబాల కృష్ణునికి ప్రత్యేక పూజలు,అర్చనలు నిర్వహించారు. ఒక ప్రక్క మిళిత నామంతో ఏకాహం నిర్వహిస్తూ మరోపక్క భాలకృష్ణుని ఉయ్యాల ఉత్సవం కన్నుల పండువగా నిర్వహించారు. వివిధ ప్రాంతల నుండి 1000మందికిపైగా విచ్చేసిన భక్తులు దివ్యమూర్తులను బాలకృష్ణుని దర్శించుకుని తీర్థప్రసాదాలు, అన్నప్రసాదంస్వీకరించి ఆధ్యాత్మిక అనుభూతి పొందారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవిరాజశేఖర్,ఆశ్రమ అధ్యక్షులు బివి బాబాజీ, కార్యదర్శి ఆర్‌విఎస్‌రమేష్, సంయుక్త కార్యదర్శి కె.మంగరాజు, ఆశ్రమప్రతినిధులు బి.శివసతారాం, నానికృష్ణ, పి.సూర్యకుమారి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య యువజన సంఘంలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు




## చిన్నారులకు పోటీలు, బహుమతులు

జగదాంబ, ఆగస్టు 26, ప్రభాతవార్త

వన్‌టౌన్ ప్రాంతంలో గల ఆర్యవైశ్య యువజన సంఘంలో నిర్వహిస్తున్న శ్రావణమాసం సంబరాల్లో భాగంగా కృష్ణాష్టమిని పురస్కరించుకుని 12 సంవత్సరాల లోపు బాలబాలికలచే కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రావణమాసం సందర్భంగా మహిళలచేకృష్ణాష్టమి వేడుకలు 'ముద్దులొలుకు గోపికలతో అల్లరి కృష్ణయ్య' ఉపశీర్షికతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్నారులచే ఉట్టికొట్టించటం, చిన్ని కృషుణడు, రాధ, గోపికలు వేషధారణ పోటీలు, చిన్నారి కృష్ణ చిలిపి పనుల వంటి కార్యక్రమాలు ఉత్సాహభరితంగా నిర్వహించారు. సుమారు 45 మంది చిన్నారులు పాల్గొన్న ఈ కార్యక్రమం ఆద్యంతం ఉత్సాహంగా ఆనందంగా సాగింది. కార్యక్రమ నిర్వహణ కమిటీ ఛైర్మన్ పర్సన్స్ బాదం కమలశ్రీ, కంకటాల శ్రీలక్ష్మి మాట్లాడుతూ చిన్నారుల్లో దేవునిపట్ల భక్తి భావం, కృష్ణతత్వం, మన సంస్కృతి, సంప్రదాయాలపట్ల విశ్వాసం ఫరిడవిల్లేలా వారికి అర్థమయ్యే రీతిలో శ్రీకృష్ణుని ఆటపాటలు, గీతాలతో వివరించారు.న ఈకార్యక్రమానికి యాంకర్‌గా వ్యవహరించిన బత్తుల జయశ్రీ, కో యాంకర్ మాదేటి జ్యోతి, టీం మెంబర్స్ వి.గీత, వి.సుజన, పి.అనితల సహాయంతో చిన్నారులను ఉత్సాహభరితంగా ఉంచేందుకు చిన్నారులకు కృష్ణుణి పట్ల అవగాహన కలిగించేందుకు చిన్ని కృష్ణుని విషయాలను వివరించి ఉత్తేజపిచారు.కార్యక్రమానికి విచ్చేసిన మహిళలందరికి 'తులసికోట' డెకరేషన్‌లో పోటీలు నిర్వహించి బహుమతులు అందచేసారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష కార్యదర్శులు దుర్గాసోమేశ్వరరావు, కెఎస్.రామారావు (రాంబాబు), కోశాధికారి పిఎస్ఎన్‌వి సాంబమూర్తి, చిన్ని రాధాకృష్ణుల తల్లితండ్రులు, ఆర్యవైశ్య సంఘం సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అలరించిన 'అమెరికా బాలకామేశ్వరరావు' సినీ సంగీత విభావరి

జగదాంబ, ఆగస్టు 26, ప్రభాతవార్త



శ్రీదశావతార వెంకటేశ్వరస్వామి దేవస్థానం వారి దివ్య ఆశీస్సులతో స్వరార్చన సిరీస్-అమెరికా, ఎంవిఆర్ ఈవెంట్స్ సంయుక్త ఆధ్వర్యంలో మధురగానమౌళి డా.సత్యశ్రీనివాసదాసభాస్కర్ అమెరికా సమర్పించిన సినీ సంగీత విభావరి ఆద్యంతం సంగీత ప్రియులను ఆకట్టుకుంది.ఈ సందర్భంగా డా.సత్యశ్రీనివాసదాస భాస్కర్‌వలు చిత్రాల్లోని సినీ గీతాలను గాయణీమని, స్వరకోకిల జ్యోతి గాన సహకారంతో మధురంగా ఆలపించారు. ఈకార్యక్రమానికి ప్రోగ్రాం కో ఆర్డినేటర్‌గా ఎంవిఆర్ నాగేశ్వరరావు వ్యవహరించగా, ఘంటసాల గాయక శ్రేష్ఠ బాలకామేశ్వరరావు తదితర ప్రముఖులు పాల్గొన్నారు. కీబోర్డ్ సోమేష్,పాడ్స్ కృష్ణ, తబలా సూరి వాద్యసహకారం అందించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో సంగీతప్రియులు పాల్గొని ఆనందించారు.

# అలరించిన డా.కెశివప్రసాద్ ఈలపాట కచేరీ



జగదాంబ, ఆగస్టు 26, ప్రభాతవార్త

విశాఖ మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమి ఆధ్వర్యంలో మద్దిలపాలెం కళాభారతిలో ఈనెల 24వ తేదీ నుండి జరుగుతున్న ఆరు రోజుల జాతీయ పురస్కారర సంగీత, నృత్య, నాటక వాఙ్ఞక ఉత్సవాల్లో 3వ రోజున ఎం.మురళీ మోహన్‌రాజు, ఛీఫ్ ఆఫ్ స్టాఫ్ ఆఫీసర్, (పర్సనల్ అండ్ అడ్మినిస్ట్రేషన్) ఈస్టరన్ నేవల్‌కమాండర్, విశాఖపట్నం ముఖ్యఅతిధిగా విచ్చేసి అధ్యక్షుల మంతెన సత్యనారాయణరాజు, కార్యదర్శి డాక్టర్ గుమ్ములూరి రాంబాబు, ట్రెజరర్ పైడాకృష్ణప్రసాద్, డాక్టర్ విజయకుమార్ నేటి ఈలపాట కళాకారుడు డా.కె.శివప్రసాద్ ఈలపాట చేరిలో విశ్వవిఖ్యాత కర్ణాటక ఈలపాట కళాకారుడు డాక్టర్ కె.శివప్రసాద్ బృందంతో కచేరి అద్భుతంగా చేసారు. మామూలుగా ఎవరైనా ఊపిరి ఒక్క 30 సెకండ్లు బిఘపట్టడమే చాలాకష్టం, అటువంటిది కష్టమైన రాగాలాపన, స్వరకల్పనలతో ఈలపాట 2 గంటలు పాటు కచేరి చేసి అందర్నీ ఆశ్చర్యపరిచ ప్రేక్షకుల కరతాలధ్వనులతో హాలు మారుమ్రోగింది.

# అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఎంఎల్ఏ వంశీకృష్ణ ..

## మథర్ థెరిసా సేవలు ఘనమైనవి -- వంశీకృష్ణ

జ్ఞానాపురం, ఆగస్టు 26, ప్రభాతవార్త



జ్ఞానాపురంలో మధర్ థెరిస్సా జన్మదినం పురష్కరించుకుని నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ ప్రారంభించారు. 41వ వార్డులో మధర్ జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు. జనసేన అధ్యక్షులు అంతోని శేఖర్ నేతృత్వంలో సుమారు రెండువేలకు పైబడిన స్థానికులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సోమవారం మద్యాహ్నం వంశీకృష్ణ పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంబించారు. మధర్ థెరిసీ సేవలు మరచిపోలేనివిగా వంశీ పేర్కొన్నారు. ఏటా జనసేన నేతృత్వంలో మథర్ థెరిసా జన్మదినాన్ని నిర్వహించడం మంచి పరిణామంగా ఆయన అన్నారు. ఈ బారీ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా కృష్ణాష్టమి ఉత్సవాలు



జ్ఞానాపురం, ఆగస్టు 26, ప్రభాతవార్త

జ్ఞానాపురంలో కృష్ణాష్టమి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక సిరిల్‌వీది మహిళలు శ్రీకృష్ణ పరమాత్మని విగ్రహానికి విశేష పూజలు నిర్వహించారు. స్థానికులు కృష్ణ భగవానునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం సాయంత్రం ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. భారీగా యువత ఉట్టి కార్యక్రమంలో పాల్గొని ఉట్టి కొట్టే ప్రయత్నాలు చేశారు. ఒకపక్క నీటితో కొట్టడం, ఉట్టి కర్రతో ఉట్టి కొట్టడంతో యువత కేరింతలు కొట్టారు. ఈ పూజాది కార్యక్రమంలో విజయకుమారి, శ్రీలక్ష్మి, రోహిణి, లావణ్య, శ్రీనివాస్, గణేష్, ముఖేష్, గౌతమ్, పుష్కర్ తదితరులు పాల్గొని పూజదికార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.

# ఘనంగా శ్రీనివాసనగర్‌లో శ్రీకృష్ణుని జన్మష్టమి వేడుకలు

జ్ఞానాపురం, ఆగస్టు 26, ప్రభాతవార్త



బర్మాక్యాంపు శ్రీనివాసనగర్‌లో శ్రీకృష్ణుని జన్మష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం తెల్లవారు జామున 4 గంటలకు కృష్ణ భగవానునికి తొలిపూజను నిర్వహించారు. స్వామివారికి పంచామృత అభిషేకము, సుగంధ ద్రవ్య జలాభిషేకం, అలంకరణ అర్చన నీరాజనము, మంత్ర పుష్పములు, తీర్థ ప్రసాద గోష్టి నిర్వహించారు. శ్రీ శ్రీ గోపాల కృష్ణ స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో బర్మాక్యాంపు, మాధవదార, మురళీ నగర్, జ్ఞానాపురం, కంచరపాలెం తదితర ప్రాంతాల నుంచి బారీగా మహిళలు పాల్గొని కృష్ణ పరమాత్మని తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. ఈ నెల 7వ తేదీన ఆలయ సమీపంలో కొండదేవతల మహిళ కోలాటం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు కమిటీ సభ్యులు తెలిపారు. అలాగే ఈ నెల 28వ తేదీన సాయంత్రం 5 గంటలకు శ్రీనివాసనగర్ ఆలయం నుంచి సిఐఎస్ఎఫ్ క్వార్టర్లు, ఎన్‌జిజిఓ కాలనీ, పట్టాబిరెడ్డి తోటల మీదుగా స్వామివారి ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు కమిటీ సభ్యులు తెలిపారు.భక్తులు విశేషంగా పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని కమిటీ కోరింది.

# ఆరోగ్యమే మహాభాగ్యం

## -జేసిఐ వైజాగ్ అచివేర్స్ అధ్యక్షులు దిలీప్‌కుమార్



విశాఖపట్నం, ఆగస్టు 26, ప్రభాతవార్త

అనంతగిరి మండలం గల కొండిభ పంచాయితీ గరిగుడి గ్రామంలో జేసిఐ ఆచివర్‌స వర్క్ ఆఫ్ క్రిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ సంయుక్తంగా ప్రజా మరుగుదొడ్డి నిర్మించి గిరిజనుల ఆరోగ్య పరిరక్షణకు శ్రీకారం చుట్టారు జేసిఐ వైజాగ్ అచివేర్స్ అధ్యక్షులు దిలీప్‌కుమార్ చేతుల మీదుగా ప్రారంభం చేశారు. నేటికీ గిరిజన ప్రాంతాల్లో మరుగుదొడ్లు సరిగ్గా లేకపోవడం బహిర్భుమికి ఆరు బయట వెళ్లడం వలన అనేక రకాలు రోగాలు వ్యాధులు ప్రభలుతున్నాయి అన్నారు. ముఖ్యఅతిధిగా హాజరైన జోన్ ప్రెసిడెంట్ సురేష్ గొంపా మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మారుతున్న గిరిజన బ్రతుకుల్లో మార్పు అభివృద్ధి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. స్వచ్ఛంద సంస్థలు సేవా కార్యక్రమాల ద్వారా ప్రజల అవసరాలు తీర్చడం సంతోషకరంగా ఉందని మరుగుదొడ్లు నిర్మించడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రశంసించారు. ఈకార్యక్రమంలో జేసిఐ కార్యనిర్వాహక సభ్యులు వర్కప్ క్రియేట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు తెలగంజి సాల్మన్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంవిపి కిడ్స్ గార్డెన్స్ స్కూల్లో ఘనంగా జరిగిన శ్రీకృష్ణ జన్మష్టమి వేడుకలు

విశాఖపట్నం, ఆగస్టు 26, ప్రభాతవార్త



విద్యార్థులకు మన సంస్కృతి సాంప్రదాయాలను తెలియజేయడంతో పాటు అధ్యాత్మికత పెంపొందించడం ద్వారా వారిలో విజ్ఞానాన్ని ఇనుమడింపచేయవచ్చునని ఎంవిపి కిడ్స్ గార్డెన్స్ స్కూల్ ప్రిన్సిపాల్ డా. బి సాయి లక్ష్మి స్పష్టం చేశారు. కృష్ణాష్టమికని పురస్కరించుకొని స్కూల్ ఆవరణలో చిన్నారులతో జన్మష్టమి వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. రాధ కృష్ణుడు, గోపికలు వేషధారణతో ఉట్టిని కొట్టే కార్యక్రమం నిర్వహించారు. అనంతరం చిన్నారులు భగవద్గీత పఠనం చేసి అందరిని మెప్పించారు. సాయిలక్ష్మి మాట్లాడుతూ కృష్ణాష్టమి ప్రముఖ్యతను వివరించారు. అన్ని పండుగలను తమ విద్యాసంస్థలో నిర్వహించుకుని వాటిలో విద్యార్థులు భాగస్వామ్యులను చేస్తు మన పండుగల విశిష్టతను తెలియజేయడం జరిగింది. ఈకార్యరకమంలో చిన్నారులతో పాటు విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాద్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

# బోల్డ్ అండ్ ఫ్యాషన్-ఫార్వర్డ్ మెటల్ సిరీస్‌ను ఆవిష్కరించిన ఫాస్ట్రాక్ స్మార్ట్

ఆరిలోవ, ఆగస్టు 26, ప్రభాతవార్త

యువత కోసం భారతదేశపు ప్రముఖ ఫ్యాషర్-టెక్ బ్రాండ్, ఫాస్ట్రాక్ స్మార్ట్ తమ నూతన శ్రేణి ఆకర్షణీయమైన మెటల్, సాంకేతికంగా అధునాతన స్మార్ట్‌వాచ్‌ల యొక్క కొత్త శ్రేణిని పరిచయం చేసింది. యువ భారతదేశం కోసం ప్రత్యేకంగా రూపొందించబడిన, ఈ శక్తివంతమైన కొత్త కలెక్షన్ సజావుగా నాణ్యమైన డిజైన్‌ను, అత్యాధునిక ఫీచర్లతో సరసమైన ధరను మిళితం చేస్తుంది. ఈ విభా గానికి నూతన ప్రమాణాలను నిర్దేశిస్తుంది. టైటాన్ సంస్థ నుంచి వచ్చిన ఫాస్ట్రాక్ భారతదేశ యువత కసం ఫ్యాషన్ పరంగా ఆధునాతన టైమ్‌పీస్‌లను సాంకేతికతతో ప్రీమియం మెటాలిక్ సౌందర్యాన్ని మిళితం చేస్తుంది. ఈ కలెక్షన్ ఫాస్ట్రాక్ డీఎన్ఏ యొక్క పరిపూర్ణ స్వరూపంగా నిలుస్తుంది. ఖచ్చితమైన సామరస్యంతో శైలి, అందాన్ని అందిస్తుంది. ఉక్కు నాణ్యత మన్నికైనదని, దీర్ఘకాలం ఉండేలా నిలిచి ఉంటుందని, భరోసా పొందేందుకు ఈ ఉత్పత్తులు బహుళ కఠినమైన పరీక్షా ప్రక్రియలను కూడా ఎదుర్కొన్నాయి. ఈ మెటల్ సిరీస్ విడుదల సందర్భంగా ఆదిత్యరాజ్, హెడ్ సేల్స్, మార్కెటిం గ్-వేరబుల్స్, టైటాన్ కంపెనీ లిమిటెడ్వారు మాట్లాడుతూ ఫాస్ట్రాక్ స్మార్ట్ దాని ప్రత్యేక శైలి మరియు సాంకేతికతతో యూత్ ఫ్యాషన్‌ని పునర్నిర్వచించింది. ట్రెండ్‌సెట్టింగ్‌ను అందించడంలో మా నిబద్ధతకు మెటల్ సిరీస్ నిదర్శనం అన్నారు.

# గణనీయమైన స్థాయిలో అమేజాన్ పే యుపిఐ డిజిటల్ చెల్లింపులు

విశాఖపట్నం, ఆగస్టు 26, ప్రభాతవార్త

వంద మిలియన్‌కు పైగా కస్టమర్లు ఇప్పుడు సేవలను ఉపయోగిస్తున్నందున దేశవ్యాప్తంగా అమేజాన్ పే యూపీఐని విస్తృతంగా అనుసరిస్తున్నారు. ప్రముఖ వాడకం కేసులలో మొబైల్ రీఛార్జ్‌లు యుటిలిటి బిల్లు చెల్లింపులు ఈ కామర్స్ లావేదేవీలు ఉన్నాయి. ఈ సమగ్రమైన చెల్లింపు పరిష్కారం తన లైటి న్గింగ్ ఫాస్ట్ లావాదేవీలు ఐఫోన్ పై తక్కువ లైటింగ్ స్కానింక్ కోసం ఆటో టార్చ్ నిరంతరంగా రిమైండర్స్, బిల్ల చెల్లింపుల నిర్వహణ 10వేలప్లస్ కి పైగా ఆన్‌లైన్ నుంచి బహుళ ఆఫ్ లైన్ బ్రాండ్స్ ద్వారా సౌకర్యాన్ని అందిస్తోంది. అమేజాన్ పే యుపిఐ గణనీయమైన విజయంగా మారింది. అమెజాన్ డాట్ ఇన్ షాపింగ్ యాప్ పై బయటి ప్లాట్ ఫాంల విస్తృత శ్రేణిలో రెండిటిలో లావాదేవీలను సాఫీ చేస్తుంది ఈ నిరంతరం సమీకృత విధానం తమ డిజిటల్ చెల్లింపులను సులభంగా నిర్వహించడంలో యూజర్లకు సహాయపడుతోంది. ప్రతిరోజూ లావాదేవీలను మరింత సురక్షితమైనవిగా సౌకర్యవంతంగా చేసింది. 2019లో ఇది ప్రారంబమైన నాటి నుంచి అమేజాన్ పే యుపిఐ మహారాష్ట్ర యుపి బీహార్ పశ్చిమ బెంగాల్ కర్ణాటక వంటి పెద్ద రాష్ట్రాల ఉంచి ఆశక్తివంతమైన యూజర్‌ప్రాధాన్యత ఈ విజయం గురించి మాట్లాడుతూ అమెజాన్ పే ఇండియా సీఈవో వికాస్ బన్సల్ మాట్లాడుతూ కస్టమర్ల కోసం సురక్షింతమైన వేగవంతమైన అంతటా విస్తరించిన బహుమానపూర్వకమైన చెల్లింపు అనుభవం అందించడానికి పే కట్టుబడిందని తెలిపారు.

# టెలిస్కోపిక్ బూమ్ ఫ్లాట్‌ఫామ్ టీ65డీ ని ప్రవేశపెట్టిన జేసీబీ

విశాఖపట్నం, ఆగస్టు 26, ప్రభాతవార్త

మెటీరియల్ హ్యాండ్లింగ్ పరికరాలకు సంబంధించి ప్రపంచ ప్రముఖ తయారీసంస్థ అయినజేసీబీ నేడిక్కడ ఏరియల్ ప్లాట్‌ఫామ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా కాన్ఫరెన్స్ సందర్భంగా గోవాలో తన మొట్టమొదటి డీజిల్ టెలిస్కోపిక్ ఫ్లాట్‌ఫామ్ టీ 65డీని ప్రారంబించింది. జేసీబీ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ దీపక్ శెట్టి మాట్లాడుతూ ఈ ప్రపంచస్థాయి యంత్రం భద్రత ఉత్పాదకతలను దృష్టిలో ఉంచుకొని రూపొందించడింది. మా వినియోగదారులకు పూర్తి ఉత్పాతన మద్దతుతో మేడ్‌ఇన్‌ఇండియా యంత్రాలను కొనుగోలు చేసే అవకాశాన్ని కల్పిస్తుంది. మేం మా జైపుర్ కేంద్రంలో గణనీయంగా పెట్టుబడి పెట్టాం తద్వారా ఈ యంత్రాలను ఒకే అంతర్జాతీయ నాణ్యత ప్రమాణానికి అనుగుణంగా నిర్మించవచ్చు అని అన్నారు. ఇది 8అడుగుల పొడవైన ప్లాట్‌ఫామ్‌ను కలిగి ఉంటుంది. యంత్రం గరిష్ట బరువు 12, 500కిలోలు ఇది స్టాండర్డ్ ఫీచర్‌గా ఫోర్ వీల్ డ్రైవ్‌ను కలిగి ఉంటుంది. ఇది ఎల్లప్పుడూ ఆపరేటర్‌ను రక్షించే సెకండరీ గార్డింగ్ సిస్టమ్ క్రష్ హజార్డ్ వంటి మెరుగైన భద్రతా లక్షణాలను కలిగి ఉంటుంది.

# అనిత బాధ్యతల నిర్వహణలో పూర్తిగా విఫలం

## ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి



విశాఖపట్నం ఆగస్టు 26, ప్రభాతవార్త

హోం మంత్రిగా వంగలపూడి అనిత పూర్తిగా విఫలమయ్యారని వైఎస్ఆర్ సీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి ధ్వజమెత్తారు. బాధ్యతల నిర్వహణలో విఫలమైన అని తన హోదాను మర్చి అనుచిత విమర్శలు చేస్తూ, నిందలు వేస్తున్నారని కనీసం విజ్ఞత, గౌరవ మర్యాదలూ వదిలేశారని ఆమె ఆక్షేపించారు. రోజూ తమ పార్టీపై జగన్‌పై విమర్శలు చేయడమే అనిత ఎజెండాగా మారిందని అన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయని ఎక్కడిక్కడ హత్యలు, హత్యాయత్నాలు, దాడులు, ఆస్తుల విధ్వంసం కొనసాగుతున్నా హోం మంత్రి ఏనాడూ స్పందించలేదని చివరకు ముచ్చుమర్రిలో అత్యాచారానికి గురై అదృవశ్యమైన బాలిక కుటుంబాన్ని కూడా పరామర్శించలేదని గుర్తు చేశారు. అనితకు సన్మానాలపై ఉన్న శ్రద్ద ప్రజలపై లేనే లేదని వరుదు కళ్యాణి తేల్చి చెప్పారు. అచ్చుతాపురం సెజ్‌లోని ఫార్మా కంపెనీలో జరిగిన బ్లాస్ట్‌పైనా హోం మంత్రి అసత్యాలు చెబుతున్నారని వైఎస్ఆర్ మహిళా విభాగం అధ్యక్షురాలు ఆ ఘటనలో బాధితులను ఆదుకోవడంలోనూ కంపెనీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవడంలోనూ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆగ్రహించారు. మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో అగ్ని ప్రమాదం జరిగితే హుటాహుటిన డీజీపీ, సీఐడీ చీఫ్‌ను హెలికాప్టర్‌లో పంపిన విషయాన్ని గుర్తు చేసిన ఆమె అచ్చుతాపురం సెజ్‌లో బ్లాస్ట్ తర్వాత సహాయ చర్యల పర్యవేక్షణకు ఎవరినీ ఎందుకు పంపలేదని నిలదీశారు. అంటే కాగితాలకు ఇచ్చిన విలువ ఉత్తరాంధ్ర ప్రజలపై లేదా అని ఆమె ప్రశ్నించారు. తమ అధినేత జగన్‌ను ఏకవచనంతో సంబోధిస్తూ హోం మంత్రి చేస్తున్న విమర్శలు సంస్కారహీతంగా చేస్తున్న వ్యాఖ్యలు మహిళా లోకానికే సిగ్గుచేటు అని వరుదు కళ్యాణి అభివర్ణించారు. గతంలో ఏ మహిళా హోం మంత్రి కూడా అతిత మదిరిగా దిగజారి మాట్లాడలేదని గుర్తు చేసారు. కేవలం రాజకీయ విమర్శలకే పరిమితమైన అనిత హోం మంత్రిగా బాధ్యతలు పూర్తిగా మార్చారని దుయ్యబట్టారు. చివరకు ఆమె సొంత జిల్లాలో ఒక బాలికపై అత్యాచారం జరిగితే ఆమె మృతి చెందిన కనీసం ఆ కుటుంబాన్ని పరామర్శించలేదని ఆ బాలిక మృతదేహం మార్చరీలో ఉన్నప్పుడు ఆ కుటుంబసభ్యులు కూడా అక్కడే ఉన్నప్పుడే మరో ఊరిలో సన్మానం కోసం అక్కడనుంచే వెళ్లిన ఆమె కనీసం వారిపైపు కన్నెత్తి కూడా చూడలేదని గుర్తు చేసారు. నాడు ఎల్‌జీ పాలిమర్స్ గ్యాస్ లీకేజ్ జరిగితే అప్పటి సీఎం జగన్ రాలేదని హోం మంత్రి అని చెబుతున్నారని ఎమ్మెల్సీ కనీస వాస్తవాలు గుర్తించి మాట్లాడాలని చూరకలంటించారు. తెల్లవారేసరికి మంత్రులతో సహా ప్రభుత్వ యంత్రాగమంతా అక్కడికి తరలి వెళ్లగా మధ్యాహ్నానికే సీఎం కూడా వచ్చారని అప్పటి వరకు దేశంలో ఎక్కడా జరగని విధంగా బాధితులకు ఏకంగా కోటి రూపాయల పరిహారం ఇప్పించారని బాధితుల్లో ప్రతి ఒక్కరిని ఆదుకున్నారని గుర్తుచేసారు. ఇకనైనా మంత్రి బాధ్యతతో వ్యవహరించాలని అనవసర విమర్శలు, నిందలు మానాలని లేని పక్షంలో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని ఆమె స్పష్టం చేసారు.


# సినర్జిస్ ప్రమాదంలో చికిత్సపొందుతూ మరో ఇద్దరు మృతి

## మృతుల కుటుంబాలకు రూ.కోటి పరిహారం



విశాఖపట్నం ఆగస్టు 26, ప్రభాతవార్త

సినర్జిస్ ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మరో ఇద్దరు సోమవారం మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. శనివారం చికిత్స పొందుతూ జార్ఖంగ్‌కు కు చెందిన రొయ్య అంగిరియా (22) మృతి చందగా మరో ఇద్దరు సోమవారం మృతి చెందారు. మరొకరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. శుక్రవారం పరవాడ ఫార్మాసిటీలో సెనర్జిస్‌లో యాక్టివ్ ఇన్ గ్రేడియంట్స్‌లో ప్రమాదం జరిగింది ఈ సంఘటలనలో నలుగురు కార్మికులు రోయా అంగిరియా, కె.సూర్యనారాయణ, పి.లాల్‌సింగ్, కె.వైభవ్ తీవ్ర గాయాల పాలైయ్యారు. దీంతో వారిని చికిత్సకోసం వీరిని ఇండస్ ఆసుపత్రిలో చేర్పించారు.



## మృతుల కుటుంబాలకు రూ.కోటి పరిహారం...హోంమంత్రి అనిత

అనకాపల్లి జిల్లా పరవాడలోని సినర్జిస్ కంపెనీ బాధితులకు పరిహారం ఇస్తున్నట్లు హోంమంత్రి అనిత తెలిపారు. ఈ ప్రమాదంలో మృతి చెందిన ముగ్గురి కుటుంబాలకు రూ.కోటి చొప్పున పరిహారం ఇస్తున్నట్లు చెప్పారు. అచ్యుతాపురం సెజ్, పరవాడసినర్జిస్ కెంపెనీ ఈ రెండు ప్రమాదాల్లోనూ బాధితులను ఆదుకున్నది కూటమి ప్రభుత్వమేనన్నారు. కార్మికుల కుటుంబాలను అడ్డం పెట్టుకొని వైకాపా నేతలు రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. ప్రమాదం జరిగిన కొన్ని గంటల్లోనే సీఎం చంద్రబాబు విశాఖ వచ్చి బాధితులకు భరోసా కల్పించారని గుర్తుచేసారు. రెండు ఘటనలపై హోంమంత్రిగా తాను ఇక్కడే ఉండి పర్యవేక్షించానని అనిత చెప్పారు.

# చింతూరులో ఘనంగా క్రిష్ణాష్టమి వేడుకలు

## శ్రీకృష్ణుని వేషధారలో అలరించిన చిన్నారులు

చింతూరు ఆగష్టు26 ప్రభాతవార్త



చింతూరులోని సినిమాహాల్ రోడ్డులో క్రిష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు.రాత్రి 8గంటలకు ప్రారంభమైన కార్యక్రమములో పొద్దుపోయోవరకు కొనసాగింది.చింతూరులోని చాలమంది తల్లిదండ్రులు తమ చిన్నారులను గోపికలు,శ్రీకృష్ణుని వేషధారలో వేదిక వద్దకు తీసుకొని వచ్చారు.ఈ చిన్నారుల వేషధారణ అక్కడకు వచ్చిన ప్రేక్షకులను ఆలరించింది.ఉట్టికొట్టె కార్యక్రమాన్ని మూడు దఫలుగా నిర్వహించారు.మొదటిసారి జరిగిన పోటిలో విజేత ఫజల్(రూ500),రెండపోటిలో విజేత వంశీ(రూ2116), మూడ సారి ఫైనల్ పోటి విజేత కూర మహేష్ (రూ3116) సతీష్,సాయి,దుర్గప్రసాద్,చైతన్య,ఆకోజు సురేష్,లక్ష్మణ్,రాజు,సాయిచందు,సమీర్,కప్పు,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# శ్రీప్రకాష్ విద్యానికేతన్‌లో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

విశాఖపట్నం, ఆగస్టు 26, ప్రభాతవార్త

శ్రీ ప్రకాష్ విద్యానికేతన్‌లో శ్రీకృష్ణజన్మదిన వేడుకలు చాలా ఘనంగా జరిగాయి. శ్రీకృష్ణుని ప్రతిమ వద్ద జ్యోతి ప్రజ్వలన గావించారు. పూజా కార్యక్రమాలు జరిపించారు. ఈకార్యక్రమంలో మొదటిగా కొందరు చిన్నారులు, శ్రీకృష్ణుని సంబంధించి ఆలపించిన పాటలు వీనుల విందు చేశాయి. శ్రీకృష్ణగానామృతంతో కలగలసిన నృత్య ప్రదర్శన ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది తరువాత కృష్ణ కుచేల స్నేహానికి సంబంధించిన అంశంపై నాటికను ప్రదర్శించారు. నర్సరీ నుంచి 2వ తరగతి విద్యార్థుల వరకు నిర్వహించిన ఫాన్సీడ్రెస్కు ప్రదర్శనలో కృష్ణ బలరామ, యశోధలతో శ్రీ ప్రకాష్ విద్యానికేతన్ ఆవరణ కళకళలాడింది. ఈకార్యక్రమంలో చిన్నారులు వారి తల్లిదండ్రులు ఉఫాధ్యాయులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన వారందరికి శ్రీప్రకాష్ విద్యానికేతన్ డైరెక్టర్ చిట్టూరి వాసు ప్రకాష్ శ్రీకృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు తెలియజేశారు.

# భారీగా గంజాయి..

అనకాపల్లి, ఆగస్టు 26, ప్రభాతవార్త

గంజాయిపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నప్పటికీ అక్రమ రవాణా మాత్రం ఆగడం లేదు అనకాపల్లి జిల్లా సబ్బవరం పోలీసులు వాహన తనిఖీల్లో భారీగా గంజాయి లభ్యమైందని జిల్లా ఎస్పీ దీపికా పాటిల్ అన్నారు జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పత్రికా సమావేశంలో ఆమె వివరాలను వెల్లడించారు. సబ్బవరం మండలం పోలీసు స్టేషన్ ఎస్ హెచ్ఓ పన్నింటి రమణకి రాబడిన నమ్మకమైన సమాచారం మేరకు ఎస్సై ఆర్ ధణుంజయ్ సిబ్బందితో సబ్బవరం నుంచి కొత్తవలస వెళ్లే ఆర్‌బీ తారు రోడ్లు గుల్లేపల్లి జంక్షన్ వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా ఒక లారీలో 912 కేజీల గంజాయిని సుమారు దీని విలువ సుమారు 50లక్షలు వలరకూ ఉంటుందని తెలిపారు. గంజాయిని అక్రమ రవాణా చేస్తూ ఏ 1, బారావత్ తరుణ్ (22) లారీ డ్రైవర్, కొండాపూర్ గ్రామం పాలకుర్తి మండలం, జనగామ జిల్లా తెంగాణ రాష్ట్రం, ఏ 2 సేతి మలేష్‌రావు (24) క్లీనర్ పనసపట్టు గ్రామం, మల్కనగిరి జిల్లా ఒడిస్సా రాష్ట్రం అను ఇద్దరు అదుపులోకి తీసుకొని విచారణ చేయగా సహాయకులుగా మరో ఐదుగురు ఉన్నట్లు గుర్తించామని అన్నారు. పరారీలో ఉన్న నిందితులు ఏ 3, వీరయ్య రెడ్డి, ఏ 4. అజ్మీరా నగేష్, ఏ5. రాకేష్ లను త్వరలో అరెస్ట్ చేస్తామని వీరిని పట్టుకోవడం కోసం 3 టీంలను పంపించడం జరిగిందన్నారు. 456 గోధుమ కలర్ ప్యాకెట్లో ఉన్న గంజాయిని లారీ క్యాబిన్‌లోని రహస ఆరల్లో పెట్టి అక్రమ రవాణా చేస్తుండగా పట్టుబడ్డారన్నారు. కనకదుర్గ లారీ సర్వీసెస్‌కు చెందిన ఏపీ 31 టీఏ 4789నెంబర్ గల లారీలో గంజాయి తరలించేందుకు ప్రత్యేక ఆరలు తయారు చేయించి డ్రైవర్ క్యాబిన్ లోని డ్రైవర్ సీటు వెనుక భాగంలో డ్రైవర్ సీటుపై భాగంలో గంజాయి ప్యాకెట్లను రహస్య అరలలో గంజాయిని అమర్చి పెట్టి రవాణా చేస్తూ పట్టుబడ్డారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 100రోజులు గంజాయి అక్రమ రవాణా మార్గాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడమైందని స్టాటిక్ చెక్ పోస్టు డైనమిక్ చెక్ పోస్టులను ఏర్పాటు చేసి వాహన తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. రాబడిన నమ్మకమైన సమాచారం మేరకు ఇద్దరు నిందితులను ఆరెస్టు చేసి 912 కేజీల గంజాయి విలువ సుమారు 50లక్షలు, రూ. 10లక్షల విలువ గల ఒక లారీ 4మొబైల్ ఫోన్‌లు నగదు రూ.15,000 మొత్తం సుమారు రూ.55,75.000విలువగలవి మధ్యవర్తుల సమక్షంలో స్వాధీనం చేసుకున్న సబ్బవరం పోలీసులు ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అధికారులను సిబ్బందిని అభినందించి నగదు రివార్డులను అందించారు.

# కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న ఎంపీ శ్రీభరత్

గాజువాక, ఆగస్టు 26, ప్రభాతవార్త

విశాఖ పశ్చిమ నియోజకవర్గం నక్కవానిపాలెం ఆర్టీసీ డిపో వద్దగల యాదవ సామాజికభవనంలో నిర్వహించిన కృష్ణాష్టమి వేడుకల్లో విశాఖ ఎంపీ శ్రీభరత్ విశాఖ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గణబాబు పాల్గొన్నారు. ఈసందర్భంగా శ్రీకృష్ణభగవానుడికి విశేష పూజలు అర్చనలు, అబిషేకాలు నిర్వహించారు. ఎంపీ భరత్ మాట్లాడుతూ శ్రీకృష్ణ భగవానుడి ఆశీస్సులు అందరిపై ఉండాలన్నారు. ఆయన బోధనలు మనందరికి మార్గదర్శకం అన్నారు. ఈకార్యక్రమంలో యాదవ సామాజికవర్గం పెద్దలు నక్క లక్ష్మణరావు మహేష్ యాదవ్ ఎదిరి నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీప్రకాష్ విద్యానికేతన్‌లో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



6లో



ఆర్థిక సదస్సును

# విజయవంతం చేయాలి

## అధికారులకు ఆదేశించిన కలెక్టర్ ఎంఎన్ హరేంధిర ప్రసాద్



విశాఖపట్నం, ఆగస్టు 26, ప్రభాతవార్త

ఈనెల 29వ తేదీన జరగనున్న ఆర్థిక వ్యవస్థ -అమలు విధానం సదస్సు ను అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎం ఎన్ హరేంధిర ప్రసాద్ తెలిపారు. గురువారం నొవాటెల్‌లో జరగనున్న సదస్సు ఏర్పాట్లను జాయింట్ కలెక్టర్ కె మయూర్ కుమార్, ఆర్డిఓ డి హుస్సేన్ సాహెబ్‌లతో కలిసి కసోమవారం ఉదయం కలెక్టర్ కె మయూర్ అశోక్, జీవీఎంసీ కమిషనర్ పి సంపత్ కుమార్, ఆర్డిఓ డి హుస్సేన్ సాహెబ్‌లతో కలిసి సోమవారం ఉదయం కలెక్టర్ పరిశీలించారు. హోటల్లోని పరిస్థితులను గమనించిన ఆయన అధికారులకు పలు సూచనలు చేశారు. సదస్సుకు పలు రాష్ట్రాల నుంచి ప్రముఖులు ప్రతినిధులు, ఉన్నతాధికారులు విచ్చేస్తున్నందున ఏర్పాట్లలో ఎక్కడా లోటుపాట్లు ఉండరాదని అధికారులను ఆదేశించారు. అలాగే వారికి కేటాయించే వసతి, భోజనం, రవాణా సదుపాయాలు పక్కాగా ఉండాలని తెలిపారు. సదస్సు ముందు రోజు నుంచి సదస్సు ముగిసే వరకు ఎక్కడా ఏ సమస్య తలెత్తకుండా చూడాలని చెప్పారు జీవీఎంసీ రెవెన్యూ శాఖ పోలీస్ శాఖ, ఈపీడీసీఎల్, వైద్య తదితర విభాగాల అధికారులు సమన్వయంతో వ్యవహరించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, జీవీఎంసీ కమిషనర్ సంపత్‌కుమార్, ఆర్డివో డి హుస్సేన్ సాహెబ్ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ

# ప్రారంభం



సోమవారం తెల్లవారు జామున ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ స్థానిక ఆర్‌కె బీచ్ వద్ద ప్రారంభమయ్యింది. ర్యాలీ నిర్వహణకు పోర్టు స్టేడియంలో అన్ని ఏర్పాట్లూ చేసినప్పటికి రాత్రి వర్షం కారణంగా ట్రాక్ అంతా తడిసిపోయింది. బురదగా ఉండి జారుతుందనే కారణంతో జిల్లా కలెక్టర్ ఎంఎన్ హరేంధిర ప్రసాద్ సూచనతో అధికారులు ర్యాలీని బీచ్ రోడ్లో నిర్వహించారు. వర్షం కురుస్తున్నా లెక్క చేయకుండా అభ్యర్థులు ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొన్నారు. అధికారులు దానికి తగిన ఏర్పాట్లు చేశారు.
(విశాఖపట్నం, ప్రభాతవార్త)

# కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న ఎంపీ శ్రీభరత్



6లో

# కృష్ణతత్వం అనుసరణీయం

## భీమిలి ఎమ్మెల్యే గంటా



విశాఖపట్నం ఆగస్టు 26, ప్రభాతవార్త

శ్రీకృష్ణుని భగవద్గీత సారం అందరికీ అనుసరణీయమని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. ఎంవిపి కాలనీ, టీటీడీ కళ్యాణమండపంలో ఆధ్యాత్మిక జీవన సంఘం ఆధ్వర్యంలో సోమవారం జరిగిన కృష్ణాష్టమి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. విద్యార్థి దశ నుంచే కృష్ణతత్వంపై అవగహన పెంచుకుంటే భవిష్యత్వంపై అవగాహన పెంచుకుంటే భవిష్యత్‌లో ఎదురయ్యే సవాళ్లను సునాయాసంగా ఎదుర్కొనే సమార్థ్యం అలవడుతుందని ఉద్బోదించారు. ధ్యాన సాధన వల్ల మానసిక రుగ్మతలు తగ్గుముఖం పట్టి శారీరక ఆరోగ్యం మెరుగుపడు తుందని తెలిపారు. గురు శిక్షణలో ధ్యానాన్ని నేర్చుకోవడంతో అనేక సమస్యలను అధిగమించవచ్చని పేర్కొన్నారు. ఆరోగ్యకరమైన జీవన మార్గాన్ని చూపుతున్న ఆధ్యాత్మిక జీవన సంఘం అందిస్తున్న సేవలను ప్రశంసించారు. కార్యక్రమంలో సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ఎస్ఆర్ మూర్తి పాల్గొన్నారు.

# కృష్ణ పరమాత్మ అందరినీ చల్లగా చూడాలి..



రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడు ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్

9లో

# ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



విశాఖపట్నం ఆగస్టు 26, ప్రభాతవార్త

శ్రీ కృష్ణాష్టమి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. వేకువజాము నుండే ఆలయాల్లో స్వామివారి దర్శనం కోసం భక్తులు బారులు తీరారు. స్వామి వారం ఉదయం పంచామృత అభిషేకములు చేసి తరువాత ప్రత్యేక పూజలు చేసారు. భక్తులకు మిగతా 9లో

# సినర్జీస్ ప్రమాదంలో చికిత్స పొందుతూ మరో ఇద్దరు మృతి

మృతుల కుటుంబాలకు రూ.కోటి పరిహారం 6లో

# ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

## పాల్గొన్న విశాఖ నగర జనసేన పార్టీ అధ్యక్షులు, దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్



9లో

భారీగా గంజాయి

# పట్టివేత

సుమారు రూ.50లక్షలు విలువ గల 912 కేజీలు -అదుపులో ఇద్దరు నిందితులు -పట్టుకునేందుకు మూడు ప్రత్యేక బృందాలు : జిల్లా ఎస్పీ దీపికా పాటిల్



6లో

శ్రీశైలం స్వామి సన్నిధిలో

# సతీసమేతంగా మాజీ మంత్రి ముత్తంశెట్టి



9లో

## అబ్దుల్ కలాం పాఠశాలలో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు



వి.ఆర్.పురం, ఆగస్టు, 26, ప్రభాతవార్త

మండల కేంద్రం వి.ఆర్. పురంలోని అబ్దుల్ కలాం పాఠశాలలో సోమవారం ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలను నిర్వహించారు. శ్రీ కృష్ణుడి జన్మదినం సందర్భంగా, నిర్వహించిన ఈ వేడుకల్లో, చిన్నారులు వివిధ వేషధారణలు చేసి, మన సంస్కృతి, సంప్రదాయాలను చాటి చెప్పారు. తమ ఆట పాటలతో భగవద్గీత శ్లోకాలు, ఉట్టి ఉత్సవం, శ్రీ కృష్ణ వైభవం తెలియచేసే నృత్యాలు చేసి ఆహుతులను ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సాదత్ మాట్లాడారు. పండుగ యొక్క విశిష్టతను వివరించారు. విద్యార్థులు కేవలం పుస్తక జ్ఞానంతోనే సరిపెట్టుకో వద్దని, మన సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. అప్పుడే మన పండుగలు, మన సంస్కృతి, సంప్రదాయాలు పదికాలాల పాటు పదిలంగా ఉంటాయని, తద్వారా భావి తరాలకు అవి చేరతాయన్నారు. కార్యక్రమాన్ని పురస్కరించుకొని, పలువురు తల్లిదండ్రులు మాట్లాడారు. పాఠశాలల్లో ఇటు వంటి కార్యక్రమాలు నిర్వహించటం ద్వారా విద్యార్థులకు భిన్నత్వం లో ఏకత్వం పట్ల అవగాహన కల్గుతుందన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు , ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, ప్రిన్సిపాల్ రామలక్ష్మి, ఉపాధ్యాయులు రమ్య, జి.భవాని, మీన, రేణుక ,హేమ జగదీశ్వరి ,భవాని తదితరులు పాల్గొన్నారు.

## కసింకోటలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

కసింకోట ఆగస్టు, 26, ప్రభాతవార్త





కసింకోటలో సోమవారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు శ్రీ యశోద కృష్ణ యాద సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగాయి. స్థానిక కోనేరు గట్టు వద్ద ఉన్న శ్రీకృష్ణ ఆలయంలో సోమవారం ఉదయం నుండి ప్రత్యేక పూజలు నిర్వహించారు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని శ్రీకృష్ణ భగవానునికి పూజలు జరిపారు. సర్కిల్ ఇన్స్పెక్టర్లు అల్లు స్వామి నాయుడు, గొలగాని అప్పారావు, జిల్లా బిజెపి అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, మాజీ వైస్ ఎంపీపీ వేగి గోపికృష్ణ, మాజీ ఎంపీపీలు పంచదార లక్ష్మీ సూరిబాబు, పెంటకోట సుబ్బలక్ష్మి రాము, మాజీ డిసిసిబి డైరెక్టర్ సిదిరెడ్డి శ్రీనివాసరావు శ్రీకృష్ణుని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపారు అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు వీరిని ఉత్సవ కమిటీ సభ్యులు సాదరంగా ఆహ్వానించారు. మధ్యాహ్నం 12 గంటలకి సిఐలు అల్లు స్వామి నాయుడు గొలగాని అప్పారావు అన్న సమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సుమారు 4000 మంది స్వామి వారి ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం శ్రీకృష్ణుని ఆలయం నుండి ఉట్ల సంబరం ప్రారంభం అయ్యి కసింకోట పుర వీధుల్లో వుట్లు కొట్టి ఉట్ల సంబరం జరిపారు. ఆలయంలో పూజార్లు రాయవరపు నర్సింగరావు రాయవరపు నాగేశ్వరరావు పూజలు జరిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు పంచదార్ల సూరిబాబు ఏదుర అప్పలరాజు, మొల్లి అప్పారావు, దాకారపు శ్రీనివాసరావు, పళ్ళ ఈశ్వరరావు, నంబారు సత్యారావు, పల్లా రమణ, పంచదార శ్రీనివాసరావు (కరెంటు,) పుర్రె గోపి, దేవర వెంక నాయుడు, పంచదార్ల శ్రీనివాసరావు (ఆటో) పళ్ళ ముసీలి అప్పారావు, బర్ల దుర్గారావు, పల్లా రాకేష్ గ్రామ పెద్దలు సి ష్టి అప్పారావు ఆడారి నరసింగ్రావు పాల్గొన్నారు

## వికలాంగుని కుటుంబాని సందర్శించిన ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్



ఎటపాక, ఆగస్టు, 26, ప్రభాతవార్త

మండలంలోని ఆర్చి వీధిలో రెండు కాళ్లు వ్యాధి సోకి కోల్పోయిన గోడేటి జగపతిరావు కుటుంబాన్ని ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్ సోమవారం పరామర్శించారు. వెరికోస్ వ్యాధి సోకటంతో 2021 సంవత్సరంలో కుడి కాలును కోల్పోవడం జరిగిందని తదుపరి ఎడమ కాలు కూడా మూడు నెలల క్రితం తీసివేయటంతో రెండు కాళు కోల్పోయి కుటుంబ భారం మీద పడి దీనావస్థలో ఉన్న జగతి రావు కుటుంబానికి ఆయుర్వేద వైద్యులు ధైర్యం చెబుతూ కాళ్లకు కృత్రిమంగా ఏర్పాటు చేసే ప్రయత్నం చేస్తానని మరియు ఇల్లు లేనందున దానికి కూడా కొంత ప్రభుత్వం తరఫున సహాయ సహకారాలు అందజేస్తానని సహాయ సహకారాలు అందజేస్తానని భరోసా కల్పించి ధైర్యాన్ని ఇవ్వడం జరిగింది. జగప తిరావుకు ఇద్దరు పిల్లలు ఉన్నారు జ్ఞాన దీప్తి ఆరో తరగతి దీక్షిత ఐదో తరగతి లో విద్యనభ్యసిస్తున్నారు. పిల్లల భవిష్యత్తు కుటుంబ నేపథ్యం దృష్టిలో పెట్టుకొని భవిష్యత్తులో కుటుంబ ఎటువంటి ఒడిదడుగులకు గురికాకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కారం వెంకయ్య. మాజీ జెడ్పిటిసి గోడేటి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గురు కార్మికులు మృతి

### పరిహారం అందించిన జిల్లా కలెక్టర్

అనకాపల్లి, ఆగస్టు, 26, ప్రభాతవార్త

పరవాడ ఫార్మాసిటీలోని సినర్జిన్ యాక్టివ్ ఇన్గ్రేడియంట్స్ సంస్థ, యూనిట్ -111 లో గురువారం అర్ధరాత్రి జరిగిన ప్రమాదంలో గాయపడి ఇండస్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులలో ముగ్గురు కార్మికులు మృతి చెందారని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ తెలిపారు. వీరిలో ఇద్దరు జార?ండ్ వాసులు కాగా, ఒకరు విజయనగరం జిల్లాకు చెందినవారిగా గుర్తించినట్లు ఆమె తెలిపారు. అదే రోజు చికిత్స పొందుతూ ఒకరు మరణించగా, 22 సంవత్సరాల వయస్సు గల రోయ అంగిరియా చికిత్స పొందుతూ తేదీ 24 న తెల్లవారుజామున మరణించగా, 21 సంవత్సరాల వయస్సు గల లాల్ సింగ్ పుర్తి తేదీ 25 రాత్రి 8-15 గంటల సమయంలో మరణించారని తెలిపారు. వీరిద్దరూ జార?ండ్ వాసులని, వారి కుటుంబ సభ్యులకు, ఒక్కొక్కరికి కోటి రూపాయలు చొప్పున చెక్కులను తేదీ 25 న అందజేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా విజయనగరం జిల్లా వాసి 35 సంవత్సరముల వయస్సు గల కె. సూర్యనారాయణ ఇండస్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం ఉదయం 6-50 గంటలకు మరణించారని అన్నారు. వీరి కుటుంబ సభ్యులకు మంగళవారం కోటి రూపాయలు ఎక్స్గ్రేషియా చెక్కును అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు.

## వాహన తనిఖీలను నిర్వహించిన పోలీసులు

రాజవొమ్మంగి ఆగస్టు, 26, ప్రభాతవార్త



సోమవారం జడ్డంగి పోలీస్ స్టేషన్ ఎదురుగా చెక్ పోస్ట్ వద్ద ఇంచార్జ్ ఎస్.ఐ విజయ్ కుమార్ ఆద్వర్యంలో పోలీసులు వాహన తనిఖీలను నిర్వహించారు. ప్రతీ వాహనదారుడు ప్రయాణ సమయంలో రికార్డులు వెంట ఉండాలని అన్నారు. ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ ను తప్పనిసరిగా ధరించాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఇన్ చార్జ్ ఎస్. ఐ. విజయకుమార్, ఏ. ఎస్. ఐ సురేష్, మహిళా కానిస్టేబుల్ బి.విజయలక్ష్మి, హెూంగార్డ్ అర్జున్ , ఏ. పి.ఎస్. పి.పోలీసులు విధులను నిర్వహించారు.

## రాజవొమ్మంగిలో కృష్టాష్టమి వేడుకలు


రాజవొమ్మంగి ఆగస్టు, 26, ప్రభాతవార్త



సోమవారం రాజవొమ్మంగి చీడిపల్లి వారి వీధి వద్ద కృష్టాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఉదయం నుండే ఆలయంలో భక్తులు బారులు తీరి పూజలను చేశారు. అనంతరం కొప్పు సూరిబాబు, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. భారీ స్థాయిలో భక్తులు పాల్గొని భోజనా లు చేశారు. రాత్రి ఆలయం వద్ద ఉట్టికొట్టే కార్యక్రమంలో అందరూ పాల్గొన్నారు.

## నిత్యావసరానికి నిత్యం నడవాల్సిందే..!

### డిఆర్ డిపో కోసం నాలుగు గ్రామాల గిరిజనుల వినతి



కొయ్యూరు, ఆగస్టు, 26, ప్రభాతవార్త

నిత్యవసర సరుకుల కై నిత్యం 12 కిలోమీటర్లు కాలినడకన రాకపోకలు సాగించాల్సి వస్తుందని, తమకు ప్రత్యేకంగా డిఆర్ డిపో మంజూరు చేస్తే రేషన్ సరుకుల కై తాము పడుతున్న కష్టాలు తీరుతాయని మండలంలోని మంప పంచాయితీ, అతి మారుమూల గల పి. గంగవరం, టిటోరాళ్ల వీధి, రాళ్లగడ్డ దొడ్డవరం, గొడుగులమ్మ బంధ గ్రామాల గిరిజనులు కోరుతున్నారు. తమ గ్రామాలకు రోడ్డు మార్గం ద్వారా చేరుకోవాలంటే సుమారు 50 కిలోమీటర్లు ప్రయాణించాల్సి వస్తుందని, అదే కాలినడకన అయితే సుమారు 12 కిలోమీటర్లు ప్రయాణించాలని ఆ నాలుగు గ్రామాల గిరిజనులు తెలిపారు. ప్రతినెల డిఆర్ డిపో ద్వారా ఇచ్చే రేషన్ సరుకుల కై మంప గ్రామం వెళ్లాలంటే 12 కిలోమీటర్లు కాలినడకన వెళ్లాల్సి వస్తోందని, నడవలేని పక్షంలో సుమారు 50 కిలోమీటర్లు డబ్బులు వెచ్చించి ప్రయాణించాల్సి వస్తుందని వాపోయారు. తమ నాలుగు గ్రామాలకు ప్రత్యేకంగా జిసిసి ద్వారా డి ఆర్ డిపో ఏర్పాటుకు ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు చర్యలు తీసుకొని తమ కష్టాలను గట్టెక్కించాలని ప్రాధేయ పడుతున్నారు.

## ముందే గొప్పు.. పక్కకుదిగితే ముప్పు..!

### రోడ్డుకి ఇరువైపులా గుంతలతో వాహనచోదకుల అవస్థలు

కొయ్యూరు, ఆగస్టు, 26, ప్రభాతవార్త



అది ముందే గొప్పు, దానికి తోడు రోడ్డుకి ఇరువైపులా గుంతలు ఉండడంతో వాహన చోధకులు పడుతున్న అవస్థలు అన్ని ఇన్ని కావు. మండల కేంద్రానికి ప్రధాన రహదారియైన కాకరపాడు కొయ్యూరు మధ్యగల రోడ్డు వెడల్పు లేక, అటు పై రోడ్డుకిరువైపులా తుప్పలు ఉండడంతో వాహన చోదకులు నిత్యం ఇబ్బంది పడుతూనే ఉన్నారు. దీనికి తోడు కాకరపాడు దగ్గరలోని బ్రిడ్జి వద్ద మలుపుతో కూడిన గొప్పు గల రోడ్డుకిరువైపులా పెద్ద పెద్ద గుంతలు ఏర్పడడంతో ఇక్కడ వాహనాలు ఎదురెదురుపడినప్పుడు రోడ్డు దిగలేక, అలాగని ముందుకు వెళ్లలేక, తప్పని పరిస్థితులలో ఏదో ఒక వాహనం వెనకకు వెళ్లక తప్పడం లేదు. ఇక్కడ నిత్యం ఇదే పరిస్థితి చోటు చేసుకుంటుంది. దీనిపై సంబంధిత శాఖ అధికారులు స్పందించి ఇక్కడ రోడ్డు వెడల్పు చేయడంతో పాటు, రోడ్డుకి ఇరువైపులా గల గుంతలు పూడ్చాలని పలువురు వాహన చోదకులు కోరుతున్నారు.

## ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు..!

### విశ్వ హిందూ పరిషత్ 60 వ షష్ట్యాబ్ది ఉత్సవాలు



కొయ్యూరు, ఆగస్టు, 26, ప్రభాతవార్త

మండలంలోని శింగవరం గ్రామంలో సోమవారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు మరియు విశ్వ హిందూ పరిషత్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విశ్వ హిందూ పరిషత్ మండల కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఈ వేడుకలను నిర్వహించారు. జిల్లా కో ఆర్డినేటర్ ఈరే మల్లిబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రాంత పరియోజనా ప్రముఖ్ అమలేశ్వరి, జిల్లా ధర్మాచార్య బండారు సోమరాజు, జిల్లా ధర్మ ప్రచారకులు రీమెల అప్పలరాజు, జిల్లా అర్చక సంఘం ప్రతినిధి డి.ధర్మ రాజు, అల్లూరి జిల్లా ధర్మ రక్షకులు కాకూరు వీర్రాజు, కె. మత్యరాజు,నర్సింగరావు , సూర్య నారాయణ, రాఘరామాచారి, జి చిన్నబ్బాయి , కృష్ణారెడ్డి మండల అధ్యక్షులు కె సోమరాజు,చింతపల్లి మండల అధ్యక్షులు సెగ్గే నెహ్రూ, జికెవీధి మండల అధ్యక్షులు ఎమ్ సూర్య నారాయణ తదితర ఆధ్వర్యంలో మండల నలుమూలల నుండి సుమారు 25 గ్రామాల గ్రామ సభ్యులు 217 మంది సభ్యులు హాజరై మండల కేంద్రంలో ర్యాలీనిర్వహించారు. ఇదిలా ఉండగా మండలంలోని సింగవరం, బాలారం గ్రామాల్లో స్థానికులు కృష్ణాష్టమి వేడుకలను ప్రత్యేకంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలో అన్నసంతర్పణనిర్వహించారు. అటుపై రాత్రి గ్రామంలో నిర్వహించిన ఉట్టి కొట్టుడు కార్యక్రమం చూపరులను ఆకట్టుకుంది.

## కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలి

### సిఐటియు డిమాండ్

అరకులోయ, ఆగస్టు, 26, ప్రభాతవార్త




రైల్వే కాంట్రాక్టర్ల వద్ద పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని సీఐటీయూ డిమాండ్ చేసింది. సోమవారం స్థానిక గిరిజన సంఘం కార్యాలయం లో కె సన్యాసిరావు అధ్యకతన ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సమావేశం లో పాల్గొన్న సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి వి ఉమా మహేశ్వరవు మాట్లాడుతూఅరుకు, అనంతగిరి మండలాల పరిధిలో గత ఆరు సంవత్సరాలుగా రైల్వే లైన్ లో సుమారు 200 మంది కార్మికులు కాంట్రాక్ట్ వద్ద పనులు చేస్తున్నారని, వీరికి అతి తక్కువ కూలి చెల్లించి కాంట్రాక్టర్ చేతులు దులుపుకుంటున్నారని చెప్పారు. చట్ట ప్రకారం కార్మికులకు కనీస వేతనం 26,000 చెల్లించాలని డిమాండ్ చేశారు. పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలన్నారు. కాంట్రాక్ట్ మారిన కార్మికుల్ని కొనసాగించాలని అన్నారు. కార్మికులకు కనీస వేతనం ఇతర మౌలిక సౌకర్యాలు కల్పించే విధంగా రైల్వే శాఖ కాంట్రాక్టర్లపై ఒత్తిడి చేసి అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మండల కన్వీనర్ జాన్నీ. భగత్ రామ్, బొర్రా, బొడ్డవర, కరకవలస, చిమిడిపల్లి, తైడ స్టేషన్ పరిధిలో ఉన్న కార్మికుల హాజరయ్యారు.

## పాడేరు ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు ఘన సన్మానం

పాడేరు, ఆగస్టు, 26, ప్రభాతవార్త



వైఎస్సార్ సీపీ ఎస్టీ విభాగం రాష్ట్ర అధ్యక్షుడిగా నియమితులైన పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజు పాడేరు విఆర్ ఫ%శీ%క్షన్ హాలులో ఘనంగా సన్మాన కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు ను సన్మానించిన వారిలో అరకు ఎంపీ తనూజ రాణి, జెడ్పీ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర, ఎమ్మెల్సీ డాక్టర్ కుంభ రవిబాబు, మాజీ ఎమ్మెల్యే శోభా హైమావతి. పాడేరు నియోజకవర్గంలోని సర్పంచులు,ఎంపీటీసీలు, మండల అధ్యక్షులు సర్పంచ్ లు తదితరులు ఉన్నారు.

## ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

పాడేరు, ఆగస్టు, 26, ప్రభాతవార్త



అత్యంత భక్తిశ్రద్ధలతో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు. అల్లూరి జిల్లా పాడేరు కేంద్రంలో ఉన్న అతి పురాతన క్షేత్రము శ్రీ ఉమా నీలకంఠేశ్వర స్వామి వారి దేవాలయం వద్ద అత్యంత వైభవముగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు నిర్వహించారు. దేవాలయం వద్ద ఉదయం నుంచి భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది, సోమవారం కావడంతో శ్రీ స్వామివారికి అభిషేకాల తో పాటు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలలో భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. శ్రీ కాశీ అన్నపూర్ణేశ్వరి దేవి అన్నప్రసాద కార్యక్రమాన్ని గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఐ.కొండలరావు పంపిణీ చేశారు, ఆలయ ధర్మకర్త కే సింహాచలం నాయుడు,అశోక్, దారెల సర్పంచ్ పాండురంగ స్వామి, ఆధ్యాత్మిక సేవా బృంద సభ్యులు ఉప్పల వెంకటరత్నం, వెయ్యాకుల సత్యనారాయణ, డిబాబురావు, సిద్ధాంతి కొండలరావు, కొట్టగుళ్ళి రామారావు, వంతిని బా రాజబాబు,ముకుందరావు, శివరాత్రి శ్రీనివాస్, దేవుడు, సలుగు మోహన్, బెహరా నాని, నాగు, గణేష్ దిలీప్, ఎమ్మెస్ టైలర్స్ రాజు. పాల్గొన్నారు.

## ఆర్మీ సెలెక్షన్స్‌కు వచ్చే గిరి యువతకు ఉచిత వసతి

### అరకు మాజీ ఎంపి గొడ్డేటి మాధవి వెల్లడి

కొయ్యూరు, ఆగస్టు, 26, ప్రభాతవార్త



విశాఖ లో నిర్వహిస్తున్న అగ్ని వీర్ నియామక ప్రక్రియలో భాగంగా అరకు పార్లమెంట్ పరిధిలో నుంచి వచ్చే గిరి యువతకు విశాఖ లోనే ఉచిత వసతి సౌకర్యం కల్పిస్తున్నట్టు అరకు మాజీ ఎంపి గొడ్డేటిమాధవి తెలిపారు. ఈ మేరకు అరకు, పాడేరు, రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గాల నుండి విశాఖ వచ్చి సెలక్షన్స్ లో పాల్గొనే గిరిజన యువతకు ఈ వసతి సౌకర్యం కల్పిస్తున్నట్టు మాజీ ఎంపి గొడ్డేటిమాధవి తెలియజేసారు. ఇందుకోసం అవసరమైన వారు 8466007978, 9581279999 ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చని ఆమె ఈ ప్రకటన లో పేర్కొన్నారు

## అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్‌కి సత్కారం



పాడేరు, ఆగస్టు, 26, ప్రభాతవార్త

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అల్లూరి జిల్లా కలెక్టర్ నుంచి ఉత్తమ సేవా పురస్కారాలు అందుకున్న చోడవరం అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ పి. సూర్యనారాయణ కి సోమవారం సానిక ఉమా నీలకంఠేశ్వర సమేత రాజరాజేశ్వరి ఆలయం ప్రాంగణంలో ఆలయ ప్రధాన అర్చకులు రామం ఆశీర్వదనం ఇచ్చి అనంతరం యూనియన్ సభ్యులు ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఎలక్ట్రికల్ యూనియన్ గౌరవ అధ్యక్షులు కొట్టగుల్లి రామారావు మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో అన్ని వర్గాల కార్మికులకు ఉద్యోగ పరంగా తన సేవలు అందించిన అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ గా పి సూర్యనారాయణ ఈ జిల్లాలో పనిచేయడం చాలా సంతోషమన్నారు. అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ సూర్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వం కార్మిక శాఖ ద్వారా కార్మికులకు ఈ శ్రమ్ కార్డుల ద్వారా ఎంతగానో దోహదపడుతుందని ఇక భవన కార్మికుల కైతే చాలావరకు ఉపయోగపడిందని కొంతమంది కార్మికులు ప్రమాదవశాత్తు మరణించిన వారికి వారి కుటుంబానికి రెండు లక్షల రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కొట్టగుల్లి రామారావు,రత్నం, ముకుంద, శివరాత్రి శ్రీనివాస్ కుమార్,ఎస్.డి రవి,శ్రీనివాస్,గిరి పాత్రుడు,రామం,కొండలరావు బాలరాజు పాల్గొన్నారు.

## దండకారణ్య ఉద్యోగ సమితి రాష్ట్ర కమిటీ రద్దు

### సెప్టెంబర్ 15న నూతన కార్యవర్గం ఎన్నిక: రాష్ట్ర అధ్యక్షులు మాణిక్యం వెల్లడి:

పాడేరు, ఆగస్టు, 26, ప్రభాతవార్త

దండకారణ్య ఉద్యోగ సమితి రాష్ట్ర కమిటీ కాలపరిమితి ముగియడంతో, ప్రస్తుత రాష్ట్ర కార్యావర్గాన్ని రద్దు చేస్తూ ఉద్యోగ సమితి రాష్ట్ర సలహాదారులు డా.చెండా కేశవరావు ప్రకటించారు. విశాఖపట్నం గిరిజన్ భవన్ లో జరిగిన రాష్ట్ర కమిటీ కార్యవర్గ సమావేశంలో జరిగింది. గత రెండున్నర ఏళ్లుగా ఆదివాసీ చట్టాలు, హక్కులు రక్షణకై ఆదివాసీ ప్రజానికానికి చైతన్యం చేసే ప్రక్రియలో భాగంగా ఇతరాత్ర రాష్ట్రాల్లో జిల్లాల్లో రాష్ట్ర కమిటీ చేపట్టిన వివిధ కార్యక్రమాలపై చర్చించారు. అనంతరం సెప్టెంబర్ 15న నూతన కార్యవర్గం ఎన్నిక జరపాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమానికి సలహాదారులు డా..కేశవరావు, ప్రస్తుత రాష్ట్ర కమిటీ అధ్యక్షులు సమరెడ్డి మాణిక్యం, ప్రధాన కార్యదర్శి ఎల్.బి.కామేశ్వరావు, మన్యం జిల్లా డీ ఈ ఓ ,రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలక పురుషోత్తం, రాష్ట్ర చీఫ్ కోర్డినేటర్ నరాజీ మల్లేశ్వరవు, అల్లూరి జిల్లా అధ్యక్షులు ఓ.సత్యనారాయణ, కవడం కాసులమ్మ, కుడుముల సావిత్రి, హేమ మాలిని రాష్ట్రంలో గల ఆదివాసీ జిల్లాలైన అల్లూరి జిల్లా, మన్యం జిల్లా అంతేకాకుండా శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల నుండి కార్యవర్గ సభ్యులు హాజరయ్యారు.

## పాడేరు బీజేపీ సభ్యత్వ ప్రముఖ్‌లుగా ముగ్గురితో కమిటీ

పాడేరు, ఆగస్టు, 26, ప్రభాతవార్త




పాడేరు బీజేపీ సభ్యత్వం ప్రముఖ్ లకే అబ్బయి దొర,కుడుముల వెంకట రమణ,నందోలి ఉమామహేష్ ని నియామకం చేసినట్టు బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సల్లా రామకృష్ణ, బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ కూడా కృష్ణారావు సోమవారం ప్రకటించారు, పాడేరు బీజేపీ మండల అధ్యక్షుడు పాంగి రవిచంద్ర అధ్యక్షతన జరిగిన బీజేపీ మండల సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు,ప్రతీ బీజేపీ కార్యకర్తలు సెప్టెంబర్ 3 తేదీ నుండి బీజేపీ సభ్యత్వం తీసుకుని ప్రతీ బూత్ లో బీజేపీ సభ్యత్వాల్లో చురుగ్గా పాల్గొని ప్రతీ వర్గాలు ని చేర్పించాలి అని బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ కూడ కృష్ణా రావు కోరారు,ఆన్లైన్ సభ్యత్వం మొబైల్ ఫోన్ ద్వారా 88 00 00 2024 కి మిస్సిడ్ కాల్ చేస్తే నమోదు నంబర్ ద్వారా ఆన్లైన్ లో పూర్తి వివరాలు ఈ మెయిల్ ఫోన్ నంబర్ నమోదు చేస్తే ఆన్లైన్ లో కార్డు పొందవచ్చు అన్నారు,ఈ కార్యక్రమంలో బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు రాస పాపిటి రాజు,బీజేపీ నాయకులు సింహాచలం, బీజేపీ పాడేరు సభ్యత్వ ప్రముఖులు కుడుముల వెంకట రమణ, లకే అబ్బయి దొర ,నందోలి ఉమామహేష్, తదితరులు పాల్గొన్నారు.

## టి.నగరపాలెం గొల్లవీదిలో కృష్ణాష్టమి వేడుకలు

భీమునిపట్నం ఆగస్టు, 26, ప్రభాతవార్త





స్థానిక మండలం కృష్ణా అష్టమి సందర్భంగా తగరపువలస %ు% నగరపాలెం గొల్ల వీధిలో ఉదయం స్వామి వారికీ పంచామృత అభిషేకం, సుగంధ ద్రవ్య అభిషేకం.. తదుపరి.. రుక్మిణి కళ్యాణం.. దేవత హెూమం.. జరిపించబడింది... సాయంత్రం స్వామి వారికీ పల్లకి ఊరేగింపు.. ఉట్టి సంబరాలు... భజన కార్యక్రమం లు ఆలయ ప్రధాన అర్చకులు.. పెంట. వెంకటరమణ శర్మ చే.. మరియు యూత్ .. గ్రామ పెద్దల సహాయ సహకారం తో జరిపించి బడ్డాయి..

## భక్తిశ్రద్ధలతో కృష్టాష్టమి వేడుకలు

గొలుగొండ ఆగస్టు, 26, ప్రభాతవార్త



మండలంలో పలు గ్రామాల్లో కృష్టాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండే ఆలయంలో భక్తులు బారులు తీరి పూజలను చేశారు. గొలుగొండ,కృష్ణాదేవిపేట, చోద్యం గ్రామాల్లో ఉన్న ఆలయాలు వద్ద భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గొలుగొండ లో భారీ స్థాయిలో అన్నసంతర్పణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. అలాగే సాయంత్రం పలు గ్రామాల్లో ఉట్టుకొట్టే కార్యక్రమం ఎంతో వైభవంగా పిల్లలు పెద్దలు పాల్గొని నిర్వహించారు. జానకిరాంపురం గ్రామంలో శ్రీ కోదండరామ ఆలయ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు ఎంతో వైభవంగా నిర్వహించి గ్రామస్తులందరు సమక్షంలో ఉట్టి కొట్టే కార్యక్రమం వైభవంగా సాగింది.

## కృష్ణ పరమాత్మ అందరినీ చల్లగా చూడాలి

### రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడు ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్

గాజువాక, ఆగస్టు, 26, ప్రభాతవార్త



రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, గాజువాక, విశాఖ నగరాల్లో పలుచోట్ల సోమవారం జరిగిన కృష్ణాష్టమి వేడుకల్లో సతీసమేతంగా పాల్గొన్నారు. ఆలయాల్లో విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కృష్ణ పరమాత్మ అందరినీ చల్లగా చూడాలని ప్రార్థించినట్లు పేర్కొన్నారు. దుష్టులను శిక్షించి ధర్మాన్ని రక్షించేందుకు శ్రీమన్నారాయణుడు శ్రీకృష్ణుడిగా అవతరించినట్లు పేర్కొన్నారు.

## జనసేన పార్టీ మండల కమిటీ ఆత్మీయ సమావేశం

భీమునిపట్నం ఆగస్టు, 26, ప్రభాతవార్త





జనసేన పార్టీ భీమిలి మండల అధ్యక్షుడు శ్రీ నక్క శ్రీధర్ ఆధ్వర్యంలో మండల కమిటీ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం చేపట్టడం జరిగినది ఈ కార్యక్రమం లో 16పంచాయతీ ల జనసేన నాయకులు , జనసేన హాజరయ్యారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా భీమిలి నియోజకవర్గం జనసేన ఇంచార్జి డాక్టర్ పంచకర్ల సందీప్ విచ్చేసి ప్రతి గ్రామ పంచాయతీ లో జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేయాలనీ తెలిపారు అలాగే క్రింది నెల జూలై లో జరిగిన సభ్యత్వం కార్యక్రమం లో 350పైన సభ్యత్వం చేసిన నాగయ్యపాలెం చెందిన బొడ్డు రాజు కు సన్మానం చేశారు 100సభ్యత్వం దాటిన క్రియా వాలంటీర్ కు షీల్డ్ అందించడం జరిగింది ఈ కార్యక్రమం లో నియోజకవర్గం బూత్ కమిటీ ఇంచార్జి శాఖరి శ్రీనుబాబు, జిల్లా జాయింట్ సెక్రటరీ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు రాజగిరి సురేష్, మండల ఉపాధ్యక్షులు ఎరుసు సూరి రెడ్డి, గిడిజాల పాపారావు మండల సెక్రటరీలు పోట్నూరు కొండబాబు, కొయ్య శ్రీను,ముద్దాడ శ్రీను పాల్గొన్నారు

## ఘనంగా మదర్ థెరిసా 114వ జయంతి వేడుకలు

గాజువాక, ఆగస్టు, 26, ప్రభాతవార్త



వై సి పి రాష్ట్ర ఎస్సి సెల్ ప్రధానకార్యదర్శి మార్డుపూడి పరదేశి ఆధ్వర్యంలో మదర్ థెరిసా 114 వ జయంతి సందర్భంగా సోమవారం గాజువాక మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి మదర్ థెరిసా చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం నాగిరెడ్డి మాట్లాడుతూ మదర్ థెరిసా 1910 ఆగష్టు 26వ తేదీన ఆమె స్కోప్జే మేసిడోనియ్ జన్మించిన అలబేనియా దేశానికీ చెందిన రోమన్ కేథలిక్ సన్యాసిని ఆమె పేద వారిని ప్రేమగా చూస్తూ పేదల సంరక్షణ కోసం తనను తాను అంకితం చేసుకోవటానికి ధైవిక ప్రరణ భావించి ఎంతో మందికి కుష్టి రోగులకు,ఎయిడ్స్ రోగులకు ప్రేమతో సేవ చేసేవారని అన్నారు. ఆమె భారత దేశం ఎప్పటికి మరువదని అన్నారు. ఈ కార్యక్రమంలో సభ అధ్యక్షులుగా మార్డుపూడి పరదేశి,పల్లా చిన్నతల్లి,ధర్మాల శ్రీనివాస్ రెడ్డి గొందేశీ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఏపీలో కోటి మంది సభ్యులు నమోదే రాష్ట్ర బీజేపీ లక్ష్యం

### మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి రవికుమార్

పాడేరు, ఆగస్టు, 26, ప్రభాతవార్త



రాష్ట్రంలో కోటి సభ్యులు గా చేర్చడమే బీజేపీ లక్ష్యం అని బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి రవికుమార్ పెనుమాక అన్నారు. దేశవ్యాప్తంగా 2014 లో 11 కోట్ల బీజేపీ సభ్యత్వ నమోదు చేసి ప్రపంచంలో అతి పెద్ద పార్టీ గా బీజేపీ నేడు ఉందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 80 లక్షల కార్యకర్తలు గా గతంలో సభ్యులు గా ఉన్నారని, ఈ సారి కోటి సభ్యత్వం బీజేపీ లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని వచ్చే నెల 1వ తేదిన ప్రధాన మంత్రి నరేంద్రమోదీ మొదటి సభ్యులు గా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ద్వారా నరేంద్రమోదీ సభ్యత్వ నమోదు ద్వారా కార్యక్రమాన్ని లాంచనంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రారంభించనున్నారని,రాష్ట్రంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి సెప్టెంబర్ 2 వ తేదీన సభ్యత్వం నమోదు చేసుకుని రాష్ట్రంలో ప్రారంభం చేస్తారని ,అదేవిధంగా ప్రతీ జిల్లా లో 3 వ తేదీ న ఆంధ్రప్రదేశ్ లో అన్ని జిల్లాల్లో బీజేపీ ఆన్లైన్ సభ్యత్వం ప్రారంభం కానుందని అయన తెలిపారు, ప్రతీ మండలం లో కూడా సభ్యత్వ నమోదు3 వ తేదీ నుండి నమోదు చేసుకోవచ్చు అని తెలిపారు, మొబైల్ ఫోన్ ద్వారా మిస్సిడ్ కాల్ ద్వారా 88 00 00 2024 నంబర్ కి మిస్సిడ్ కాల్ చేస్తే సభ్యులు గా నమోదు అయ్యి ఓ టి పి ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు అని తెలిపారు, రాష్ట్రంలో అమరావతి రాజధాని నిర్మాణం, పోలవరం జాతీయ ప్రాజెక్టు నిర్మాణం,అవినీతి రహిత పాలన అభివృద్ధి కి ఎన్డీఏ ప్రభుత్వ విధానం అని బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి రవికుమార్ పెనుమాక అన్నారు.

## నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

దుంబ్రిగుడ రూరల్ ఆగస్టు, 26, ప్రభాతవార్త



మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రాంగణంలోని ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ మానవ హక్కుల నేర నిరోధక సంఘం రూరల్ జిల్లా మహిళా అధ్యక్షురాలు కే కృష్ణకుమారి తెలిపారు. సోమవారం ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ విశాఖపట్నం ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ ప్రోత్సాహంతో 27 మంగళవారంన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందని ఆమె చెప్పారు. కంటికి సంబంధించి పలు రకాలుగా ఇబ్బందులు పడుతున్న ప్రతి ఒక్కరూ ఈ శిబిరానికి పాల్గొని వైద్య చికిత్సలను ఉచితంగా పొందాలన్నారు. అయితే కంటికి సంబంధించి అవసరమైన వ్యక్తులకు ఉచితంగా ఆపరేషన్లు, కళ్లద్దాలు, కంటికి సంబంధించిన డ్రాప్స్ లను వేయడం జరుగుతాయని ఆమె చెప్పారు. శిబిరానికి వచ్చే ప్రతి ఒక్కరూ తమ తమ ఆధార్ కార్డుతో హాజరుకావాలని ఆమె సూచించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## కృష్ణాష్టమి వేడుకలు - కనులవిందుగా చిన్నారులు

మాధవధార, ఆగస్టు, 26, ప్రభాతవార్త



మాధవ నగర్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలను సోమవారం నాడు నిర్వహించుకున్నారు. మాధవ నగర్ ఎమ్ ఎన్ ఆర్ పార్క్ లో నిర్వహించిన కృష్ణాష్టమి వేడుకలలో చిన్నారులు కృష్ణుడు,గోపికల వేషధారణలు వేసి చూపరులను అలరించారు. ఇందులో భాగంగా విద్యార్థులు వేసిన బాలకష్ణుడు ,గోపికలు, రాధ, రుక్మిణి, సత్యభామ, యశోద వంటి సాంస్కతిక కార్యక్రమాలలో భాగంగా విద్యార్థులు వేసిన వేషధారణలు అలరించాయి. అలాగే ఉట్టు కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్ ఎన్ ఆర్ పార్కు గౌరవ అధ్యక్షులు 50వ వార్డు కార్పొరేటర్ వావిలపల్లి ప్రసాద్,విశిష్ట అతిథిగా చౌదరి అప్పారావు విచ్చేసి ముందుగా శ్రీకృష్ణుడిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. ఆట పాటలు నిర్వహించి బహుమతులు అందజేసి కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించామని తెలిపారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ సాంస్కృతిక సంప్రదాయాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విద్యార్థులకు పండుగలు, భారతీయ సంస్కృతి సంప్రదాయాలు తెలుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు అన్నేపు నారాయణ రావు,కార్యదర్శి శ్రీను,ఎస్ ఎస్ రావు,నూకరాజు,చంద్రశేఖర్,శ్రీరామ్ మూర్తి,పాపారావు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా పోలినాయుడుకు ఆత్మీయ వీడ్కోలు

నక్కపల్లి, ఆగస్టు, 26, ప్రభాతవార్త



జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణ అధికారిగా విధులు నిర్వహించి, ఇపుడు వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఓఎస్డీ గా నియమితులైన ఎం. పోలి నాయుడు కు ఘనంగా వీడ్కోలు పలికారు. జిల్లా పరిషత్ అధ్యక్షురాలు జల్లిపల్లి సుభద్ర ఆధ్వర్యంలో ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ సుభద్ర మాట్లాడుతూ పోలినాయుడు విధి నిర్వహణలో చూపిన అంకితభావంను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ కార్యాలయ ముఖ్య కార్య నిర్వహణ అధికారి డి. సత్యనారాయణ, కార్య నిర్వాహక ఇంజనీర్ కె. శ్రీనివాస్, ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ మినిస్ట్రీ ఉద్యోగుల ఉమ్మడి విశాఖపట్నం అధ్యక్షులు ఎస్. సత్తిబాబు, ప్రధాన కార్యదర్శి డి. సీతారామ రాజు, జిల్లా పరిషత్ ఉద్యోగులు జెడ్పీ యూనిట్ అధ్యక్షులు మూర్తి, జిల్లా కార్యవర్గ సభ్యులు, ఎంపీడీవో లు, ఇంజనీర్లు, జిల్లా పరిషత్ ఉద్యోగులు, జెడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీలు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ పోలీస్ కమిషనర్ శంఖ బ్రత బాగ్చి చొరవతో నమ్మిదొడ్డి ప్రాంతానికి ఆర్టీసీ బస్సు ప్రారంభం

గాజువాక, ఆగస్టు, 26, ప్రభాతవార్త



విశాఖ పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి 77వ వార్డు నమ్మి దొడ్డి జంక్షన్ లో ప్రజలతో ముఖాముఖి కార్యక్రమంలో ప్రజల నుంచి సమస్యలు తెలుసుకుని నమ్మిదొడ్డి ప్రాంతానికి బస్సు సౌకర్యం లేదని ప్రజలు సీపీకి తెలియజేయడంతో తక్షణమే స్పందించిన సీపీ ఆర్టీసీ రీజనల్ మేనేజర్ తో మాట్లాడి గాజువాక డిపో నుంచి నమ్మి దొడ్డి జంక్షన్ వరకు బస్సును ప్రారంభించారు. గత నెలలో నమ్మి దొడ్డి ప్రాంతంలో దువ్వాడ సిఐ ఎర్రం నాయుడు ఆధ్వర్యంలో నగర పోలీస్ కమిషనర్, డీసీపీ 2 తుహిన్ సిన్హా తో ప్రజల సమస్యలపై ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. నగర పోలీస్ కమిషనర్ శంఖ బ్రత బాగ్చి తో ప్రజలు తమ సమస్యలను వివరించగా తక్షణమే సిపి స్పందించి సోమవారం నాడు గాజువాక డిపో నుంచి నమ్మి దొడ్డి జంక్షన్ కు బస్సును ప్రారంభించారు. 77 వ వార్డులో ఉన్న సమస్యలు పరిష్కరించినందుకు నగర పోలీస్ కమిషనర్, డిసిపి 2, సౌత్ సబ్ డివిజన్ ఏసిపి, దువ్వాడ సిఐకు జనసేన అధ్యక్షులు కాకి బాబు, ఉప అధ్యక్షులు నక్క శీను, వార్డు ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలియజేసారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం

### వీఎంఆర్డీఏ కమీషనర్ విశ్వనాధన్

విశాఖపట్నం, ఆగస్టు, 26, ప్రభాతవార్త





క్రీడలు మానసిక ఉల్లాసం కలిగిస్తాయనీ వీఎంఆర్డీఏ కమీషనర్ విశ్వనాధన్ అన్నారు..వీఎంఆర్డీఏ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఉద్యోగులకు నిర్వహిస్తున్న "స్పోర్ట్స్ మీట్ -2024" లో భాగంగా సోమవారం ఆంధ్ర విశ్వకళాపరిషత్ జిమ్నాజియం ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన షటిల్ బ్యాడ్మింటన్ క్రీడలను మెట్రోపాలిటన్ కమీషనర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు మరింత ఉత్సాహంగా విధులు నిర్వహించడానికి ఇవి ఎంతో దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి దాట్ల కీర్తి, సంయుక్త కమీషనర్ వి రవీంద్ర, ముఖ్య గణాంకాధికారి హరిప్రసాద్, డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ శాంతి స్వరూప్, ప్రధాన ఇంజనీర్ భవానీ శంకర్, వీకెసిపిఐఆర్ జాయింట్ డైరెక్టర్ శిల్పా, కార్యనిర్వాహక ఇంజినీర్లు రామరాజు, రాంబాబు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## సీఐ కుమారస్వామి సత్కరించిన మత్స్యకారు నాయకులు..

నక్కపల్లి, ఆగస్టు, 26, ప్రభాతవార్త



మండలంలోని బోయపాడు, .రాజయ్యపేట గ్రామాలకు చెందిన మత్స్యకారులు ఆదివారం నక్కపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన కే. కుమార్ స్వామి లను మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు. సత్కరించిన వారిలో మాజీ ఉపాధ్యక్షులు సిరిపల్లి అప్పలరాజు. రాజయ్యపేట ఉప సర్పంచ్ పిక్కి కొండలరావు. జనసేన నాయకులు వాసిపల్లి నూకరాజు. బోయపాడు స్కూల్ చైర్మన్ మఠం అప్పలరాజు. టిడిపి నాయకులు పిక్కి చినతాత.సిరిపల్లి అప్పలరాజు. పిక్కి కొండయ్య, కోడ బలరాం తదితరులు ఉన్నారు.

## సాయి రవీంద్ర స్కూల్ & ఇన్క్రెడిబుల్ ప్లే స్కూల్లో ఘనంగాకృష్ణాష్టమి వేడుకలు





భీమునిపట్నం ఆగస్టు, 26, ప్రభాతవార్త

సాయి రవీంద్ర స్కూల్%ం% ఇన్క్రెడిబుల్ ప్లే స్కూల్లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు మరియు స్కూల్ కరస్పాండెంట్ శ్రీ బోగేలా కృష్ణ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ముందుగా టీచర్స్ మరియు విద్యార్థులు స్కూల్ కరస్పాండెంట్ కిట్టు సార్ తో కేక్ కట్ చేయించి, సత్కరించి జ్ఞాపికని అందించారు.. విద్యార్థుల కృష్ణుడు గోపికమ్మల వేషధారణలు విద్యార్థుల కోలాటం, కర్ర సాము సాంస్కృతి కార్యక్రమాలు అందర్నీ ఆకట్టుకున్నాయి..

## అనాథ మహిళకు సిపి చేయూత

విశాఖ క్రైమ్, ఆగస్టు, 26, ప్రభాతవార్త




మతిస్థిమితం లేకుండా ఒంటరిగా ఆదివారం అర్ధరాత్రి బయట వర్షంలో ఉన్న మహిళను నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి స్వచ్ఛంధ ఆశ్రమంలో చేర్పించారు. ఆదివారం అర్ధరాత్రి నగర సిపి కమిషనరేట్ పరిధిలో పర్యటనలో ఉండగా ఆరిలోవ పోలీసు స్టేషన్ పరిధిలోని జోడుగుళ్ళ పాలెం మలుపు వద్ద అర్ధరాత్రి 02:00 గంటల సమయంలో మతిస్థిమితం లేకుండా వర్షంలో ఒంటరిగా ఉన్న ఒక నడి వయస్సు మహిళను గమనించిన సిపి కంట్రోల్ రూం నకు ఫోన్ చేసి, ఆ మహిళ వద్దకు సంబంధిత స్టేషన్ నుండి పోలీసులను పంపి, సదరు మహిళకు రక్షణ కల్పించారు. అనంతరం సచ్చంధ ఆశ్రమంలో చేర్పించి సదరు ఫోటోను, చేర్పించిన వివరాలను తన వాట్సాప్ కు పంపి ధృవీకరించమని స్టేషన్ స్థాయి అధికారులను ఆదేశించారు. కంట్రోల్ రూం అందించిన సమాచారం మేరకు, సిపి అదేశాలననుసరించి తక్షణం ఆరిలోవ పోలీసు స్టేషన్ నుండి ఒక ఏ.ఎస్.ఐ, ఒక మహిళా హెూం గార్డు తో మహిళ ఉన్న ప్రాంతానికి చేరుకొని, ఆమెను సురక్షితముగా కాపాడి, జి.వి.ఎం.సి లో భాగముగా ఉన్న స్వచ్ఛంధ సేవా సంస్థ యొక్క ఏయుటీడీ (టిఎస్సార్ కాంప్లెక్స్) ఆశ్రమంలో చేర్పించి, సదరు ఫోటో ను పంపడం జరిగిందన్నారు. నగర భద్రతతో పాటుగా, ప్రజల సంక్షేమం కోసం ఎల్లవేళలా పాటుపడే సిపి ఔదార్యానికి సిబ్బందితో పాటుగా, నగర ప్రజలు తమ హర్షం తెలియజేశారు.

## పలు ప్రాంతాల్లో శ్రీకృష్ణాష్టమి వేడుకలో జనసేన నాయకులు

### పాల్గొన్న విశాఖ నగర జనసేన పార్టీ అధ్యక్షులు ,దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీ వంశీకృష్ణ శ్రీనివాస్

విశాఖపట్నం, ఆగస్టు, 26, ప్రభాతవార్త

గాదిరాజ్ ప్యాలెస్, సాగర్ నగర్ , ఎంవిపి సెక్టర్ 11 , జిల్లా పరిషత్ కృష్ణ ఆలయం, 29 వార్డ్ వెంకటేశ్వర నగర్, సీతంపేట ప్రాంతాల్లో జన్మాష్టమి వేడుకలు శ్రీ కృష్ణ భగవానుని సూచించిన భగవద్గీత సమాజానికి మార్గదర్శనమని సౌత్ ఎమ్మెల్యే శ్రీ వంశీకృష్ణ శ్రీనివాస్ గారు అన్నారు. ఈరోజు గాదిరాజ్ ప్యాలెస్, సాగర్ నగర్ , జిల్లా పరిషత్ కృష్ణ ఆలయం, 29 వార్డ్ వెంకటేశ్వర నగర్, సీతంపేట ప్రాంతాల్లో శ్రీ కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్నారు. ప్రపంచవ్యాప్తంగా శ్రీకృష్ణ జన్మాష్టమి ఎంతో ఘనంగా జరుపుకుంటారని సందర్భంగా తెలిపారు. శ్రీకృష్ణ పరమాత్ముని ఆశీస్సులతో ప్రజలందరూ శాంతితో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆయా ప్రాంతాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

## ఆర్మీ ర్యాలీకి పటిష్టమైన చర్యలు : నగర సిపి భాగ్చీ

విశాఖ క్రైమ్, ఆగస్టు, 26, ప్రభాతవార్త



నగరంలో సోమవారం ప్రారంభించిన ఆర్మీ ర్యాలీకి సంబంధించి అన్ని పటిష్టమైన ఏర్పాట్లు చేసినట్టు విశాఖ సిటీ సిపి భాగ్చి తెలిపారు. సోమవారం ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ వద్ద మరోమారు గత అర్ధరాత్రి పోర్టు స్టేడియంనకు చేరుకొని దగ్గరుండి భద్రతా ఏర్పాట్లను నగర పోలీస్ కమిషనర్ డా.శంఖబ్రత బాగ్చి పర్యవేక్షించారు. ఆగస్టు 26 నుంచి వచ్చే నెల సెప్టెంబరు 5 వరకూ 11 రోజులు పాటూ నగరంలో గల పోర్టు స్టేడియం నందు జరుగనున్న ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ నిర్వహణ జరగనున్న నేపథ్యంలో ఏటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అభ్యర్థులు చేరుకునే అర్ధరాత్రి సమయానికి స్వయంగా సిపి చేరుకుని పరిస్థితులను దగ్గరుండి పర్యవేక్షించి, ర్యాలీ నిర్వహించబోవు ప్రాంతాన్ని గమనించి, ప్రణాళికా పరముగా ఏర్పాట్లు పూర్తి అయిన తీరును పరిశీలించారు. అభ్యర్థులకు శరీర ధారుడ్య పరీక్షలు నిర్వహించే మైదానం పరిశీలించారు. అభ్యర్థులు ఎటువంటి ఇబ్బందులకు గురికాకుండా ఏర్పాటు చేసిన బందోబస్తు చర్యలను పరిశీలించారు. ప్రతీ రోజూ హాజరగు అభ్యర్థులు సంఖ్య , అందుకు తగ్గా వసతులను, తొక్కిసలాటకు తావు లేకుండా పూర్తి గా ఏర్పాటు చేసిన దృఢమైన బ్యారికేడింగ్ , ఇతర అవసరమైన వసతులను పరిశీలించారు. ఆర్మీ అధికారులతో ఇతర భద్రతా ఏర్పాట్ల పై చర్చించారు. పోర్టు స్టేడియం పరిసర ప్రాంతాలలో ఎటువంటి ట్రాఫిక్ అంతరాయం ఏర్పడకుండా ఉండేందుకు తగు చర్యలు తీసుకొని, ట్రాఫిక్ అధికారులకు సంబంధిత పోలీసు అధికారులకు తగు ఆదేశాలను జారీ చేశారు.

## కృష్ణ పరమాత్మ అందరినీ చల్లగా చూడాలి..

గాజువాక, ఆగస్టు 26, ప్రభాతవార్త

రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడు గాజవాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు గాజువాక విశాఖ నగరాల్లో పలుచోట్ల సోమవారం జరిగిన కృష్ణాష్టమి వేడుకల్లో సతీసమేతంగా పాల్గొన్నారు. ఆలయాల్లో విశేష పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కృష్ణ పరమాత్మ అందరినీ చల్లాగా చూడాలని ప్రార్థించినట్లు పేర్కొన్నారు. దుష్టులను శిక్షించి ధర్మాన్ని రక్షించేందుకు శ్రీమన్నారాయణుడు శ్రీకృష్ణుడిగా అవతరించినట్లు పేర్కొన్నారు.

## శ్రీశైలం స్వామీ సన్నిధిలో సతీసమేతంగా మాజీ మంత్రి ముత్తంశెట్టి

విశాఖపట్నం, ఆగస్టు 26, ప్రభాతవార్త

శ్రీశైలం మల్లికార్జున భ్రమరాంభికా అమ్మవార్లు, సామ్వి వారి దర్శనానికి సోమవారం భీమిలి ఎమ్మెల్యే మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు సతీసమేతంగా విచ్చేసారు. వారికి ఆలయ అధికారులు ఘనమైన స్వాగతం పలికారు. శ్రీశైలంలో కొలువైన శ్రీ మల్లికార్జునస్వామి వారి దర్శించుకుని అనంతరం వేద పండితులు మంత్రోచ్చారణ మధ్యలోభక్తి శ్రద్ధలతో పూజలో పాల్గొని స్వామి వారి మెండైన ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈనేపధ్యంలో ఆలయ అధికారులు స్వామి వారి తీర్థప్రసాదములు అందజేశారు.

## నగరంలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

7వ పేజీ తరువాయి..

శ్రీ కృష్ణుడు, రాధ సమేతంగా ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. చిన్నారులకు శ్రీకృష్ణుడిగా, రాధగా వేషదరణలు చేసి ఆలయాలకు తీసుకొని వచ్చారు. సాయంత్రం కొన్ని ప్రాంతాలలో ఉట్టిని కొటి స్వామి ఉత్సవాలు నిర్వహించారు.











# భారీగా గంజాయి పట్టివేత



కొత్తవలస, ఆగస్టు 26 ప్రభాతవార్త :

మండలంలోని అప్పన్నపాలెం వద్ద గంజాయి వ్యాన్‌ను పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. కొత్తవలస సి.ఐ షణ్ముఖ రావు తెలిపిన వివరాలు ప్రకారం విశాఖ అరకు రోడ్డులో అరుకు నుంచి వస్తున్న వ్యాన్‌ను బొడ్డవర వద్ద పోలీసులను తప్పించిన వ్యాన్ ఎస్.కోట పోలీసులు సమాచారంతో కొత్తవలస పోలీసు అప్రమత్తమై వ్యాన్‌ను అప్పన్నపాలెం వద్ద రోడ్డు పక్కన నిలిపి డ్రైవర్ పారిపోవడంతో వ్యాన్‌ను పరిశీలించగా అందులో 16 మూటలలో సుమారు 400 కిలోల గంజాయి ఉన్నట్లు వ్యాన్ మధ్య ప్రదేశ్‌కు చెందిందిగా పోలీసులు గుర్తించారు. ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# కోనూరులో అక్రమ క్వారీ తవ్వకాలు



## - తహశీల్దార్‌కు ఫిర్యాదు చేసిన సర్పంచ్

గరివిడి, ఆగస్టు 26 ప్రభాతవార్త :

మండలంలోని కోనూరులో అక్రమ క్వారీ తవ్వకాలు యథేచ్ఛగా సాగుతున్నాయి. ఎటువంటి అనుమతులు లేకుండానే నిరాటకంగా అక్రమ గ్రావెల్ తరలిస్తున్నప్పటికీ రెవెన్యూ అధికారులు చూసి చూడ నట్లు వ్యవహరిస్తున్నారని బాహాటంగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. కోనూరు విఆర్‌ఓకి ఫిర్యాదు చేసిన స్పందించలేదని సర్పంచ్ బూడి శ్రీరాములునాయుడు ఆక్షేపించారు. కోనూరు అక్రమ గ్రావెల్ తవ్వకాలు, తరలింపుపై సర్పంచ్ శ్రీరాములునాయుడు గరివిడి తహశీల్దార్ చింత బంగార్రాజుకి ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు ప్రతులను స్థానిక మీడియా ప్రతినిధులకు అందించారు. కోనూరుకి చెందిన యడ్ల రమణ, యడ్ల శ్రీరాము, దుక్క సూర్యనారాయణ, మీసా రాములు, కొండ నుంచి గ్రావెల్ ట్రాక్టర్‌లతో అక్రమంగా కోళ్ళ ఫారాలకు తరలిస్తున్నారని సర్పంచ్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. లక్షలాది రూపాయలు ప్రభుత్వ ఆదాయానికి అక్రమ తరలింపు వల్ల గండి కొట్టిందని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వం అనుమతులు లేకపోయినా అధికారులు ఉదాసీన ధోరణి అలంబించడంపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు తక్షణమే స్పందించి అక్రమ గ్రావెల్ తవ్వకాలు నిరోదించాలని ఆయన డిమాండ్ చేశారు. అధికారులు చర్యలు తీసుకోకపోతే ఉన్నతాధికారులుకి ఫిర్యాదు చేయనున్నట్లు శ్రీరాములునాయుడు స్పష్టం చేశారు.

# గజపతినగరం నియోజకవర్గ ఇవిఎంల తనిఖీ

నెల్లిమర్ల, ఆగస్టు 26 ప్రభాతవార్త :



నెల్లిమర్లలోని ఈవిఎం గోదాములోని గజపతి నగరం నియోజక వర్గానికి చెందిన ఈవిఎంల తనిఖీ ప్రక్రియను సోమవారం నిర్వహించారు. గజపతినగరం మాజీ ఎంఎల్ఏ బొత్స అప్పల నర్సయ్య ఎన్నికల కమిషన్‌కు చేసిన ఫిర్యాదు మేరకు ఈవిఎంలను ర్యాండమ్‌గా తనిఖీ చేయాలని కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశించింది. ఈ మేరకు గోదాములోని ఎంపిక చేసిన ఈవిఎంలను భెల్ కంపెనీ ఇంజినీర్ ఆధ్వర్యంలో అప్పలనర్సయ్య ఏజెంట్ల సమక్షంలో తనిఖీ చేశారు. ఈవిఎంల తనిఖీ ప్రక్రియను జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పరిశీలించగా ఈవిఎం నోడల్ అధికారి బి.ఉమాశంకర్, తనిఖీ ప్రక్రియ సూపర్‌వైజర్ జోసెఫ్, నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి , ఎన్నికల విభాగం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# స్టడీ మెటీరియల్ అందించిన మాజీ నేవీ ఉద్యోగులు



కురుపాం, ఆగస్టు 26 ప్రభాతవార్త :

పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న గిరిజన విద్యార్థులకు చేయూతను అందించి మాజీ నేవీ ఉద్యోగుల స్టడీ మెటీరియల్‌లను ఉచితంగా అందించారు. సోమవారం దుర్బిని గ్రామంలో విశాఖ పట్నాల చెందిన మాజీ నేవీ ఉద్యోగులు సౌజన్యంతో ఎస్‌సొసైటీ ఆధ్వర్యంలో 53 మంది గిరిజన విద్యార్థులకు వివిధ రకాల స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ నేవీ ఉద్యోగుల అధ్యక్షుడు సీరాజుద్దీన్ మాట్లాడుతూ తమ మాజీ నేవీ ఉద్యోగులు గ్రూప్ ద్వారా ఆదివాసీ ప్రాంతాల్లో చదువుకుని ఉద్యోగ ప్రయత్నం చేస్తున్న విద్యార్థులకు ఎస్‌సొసైటీ ద్వారా సహకారం అందించడం జరిగింది. దీనిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. ప్రస్తుతం త్వరాలో జరిగే డిఎస్సీకి సన్నద్ధం అవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్‌సొసైటీ కార్యదర్శి షేక్ గౌస్ అధ్యక్షత వహించగా, విశాఖపట్నానికి చెందిన ప్రతాస్, నగేష్, గంగాధర్, స్థానిక సర్పంచ్ పువ్వల అజ్జరి మాజీ సర్పంచ్ సువ్వాల పత్తి, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభలుతున్న విషజ్వరాలు.. కిక్కిరిసిన ఆసుపత్రులు..

చీపురుపల్లి, ఆగస్టు 26 ప్రభాతవార్త :



చీపురుపల్లి ప్రాంతంలో విషజ్వరాలు రోజు రోజుకి పెరిగిపోతుండటంతో ప్రభుత్వ ఆసుపత్రిలో పాటు ప్రైవేటు ఆసుపత్రుల సైతం రోగుల తాకిడితో కిటకిటలాడుతన్నాయి. ప్రధానంగా చలి జ్వరం జలుబు ఒళ్లు నొప్పులు తలనొప్పిలతో పాటు తదితర లక్షణాలతో ఎక్కువ మంది రోగులు ఆసపత్రులు చుట్టూ వైద్యం కోసం తిరుగుతున్నారు. చీపురుపల్లి సిహెచ్‌సి పరిధిలోనే రోజుకి కనీసం 400 మంది రోగులు ఓపిల ద్వారా వైద్యాన్ని తీసుకుంటున్నారు. ప్రత్యేకించి ఎక్కువ మంది రోగులలో టైఫాయిడ్, మలేరియా లక్షణాలు కనబడుతుండటంతో వాటిని సంబందించిన కోర్సులను అందజేసే వైద్యులు మందులు కూడా రోగులకు అందిస్తున్నారు. ప్రబలుతున్న వైరల్ జ్వరాల వ్యాప్తికి సంబందించి సంబందిత శాఖాధికారులు కనీసం చర్యలు చేపట్టకపోవడం పట్ల పలువురు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. చీపురుపల్లి ప్రధాన కేంద్రంలో మలేరియా సబ్ యూనిట్ కేంద్రం ఉన్నప్పటికీ వైరల్ జ్వరాలు ప్రబలకుండా ముందుస్తుగా తీసుఏకోవాల్సిన జాగ్రత్తలు కనీసం ఆ శాఖాధికారులు తీసుకోకుండా నిర్లక్ష్యం వహించడం కారణంగానే వ్యాధులు ప్రబలుతున్నాయంటూ పలువురు ఆరోపిస్తున్నారు. గత కొద్ది రోజులుగా ఎడతెరపి లేని వర్షాల కారణంగా మురికి నీటి నిల్వలు ఎక్కువగా పేరుకుపోవడంతో విషజ్వరాలు వ్యాప్తి చెందుతున్నాయంటూ పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పాలకులు, అధికారులు ప్రబలుతున్న విషజ్వరాలు పట్ల దృష్టి సారించి సంబంధిత చర్యలను చేపట్టాలని పలువురు కోరుతున్నారు.



# ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

శృంగవరపుకోట, ఆగస్టు 26 ప్రభాతవార్త :

శ్రీమన్నారాయుడు ద్వాపరయుగంలో మరో అవతారమెత్తిన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను మండల ప్రజలు సోమవారం అత్యంత ఘనంగా జరుపుకున్నారు. ప్రతి ఇంట చిన్న కృష్ణుడు విగ్రహాలను ఏర్పాటు చేసుకుని వెన్న పాలుతో పాటు పలు పిండి వంటలు అమర్చి భక్తి శ్రద్ధలతో శ్రీకృష్ణుడుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులు మండలంలో ఉన్న శ్రీకృష్ణుడు ఆలయాలను దర్శించుకున్నారు. ఇటీవల తాటిపూడిలో కొత్తగా ఏర్పాటు చేసిన శ్రీకృష్ణ ఆలయానికి భక్తులు పోటెత్తారు. ఆలయ అర్చకులు తొంతుకుర్తి సాయికుమార్ ఆధ్వర్యంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తాటిపూడి గ్రామస్తులు ఇతరుల సహాయంతో సుమారు 18 లక్షల రూపాయలతో శ్రీకృష్ణ ఆలయం నిర్మాణం చేపట్టామని ఆలయ నిర్వాహకులు తెలిపారు. మొత్తం మీద శ్రీకృష్ణ ఆలయం నిర్మాణం చేపట్టామని ఆలయ నిర్వాహకులు తెలిపారు. మొత్తం మీద శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను మండల ప్రజలు అత్యంత ఘనంగా జరుపుకొన్నారు.

# నేడు ఎస్ఇబి స్టేషన్ వద్ద వాహనాలు బహిరంగ వేలం

సాలూరు, ఆగస్టు 26 ప్రభాతవార్త :



సాలూరు పట్టణంలో ఉన్న స్టేషన్ ఎన్ఫోర్మెంట్ బ్యూరో స్టేషన్ వద్ద పలు నాటుసారా కేసులలో పట్టుబడ్డ ద్విచక్ర వాహనాలను బహిరంగ వేలం నిర్వహిస్తున్నామని ఎస్ఇబి సి.ఐ వెంకటరావు స్థానిక విలేకర్లకు తెలిపారు. సోమవారం ఉదయం ఆయన తెలియజేసిన వివరాలు ఇలా ఉన్నాయి. స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంటు బ్యూరో డిప్యూటీ కమిషనర్ ఆదేశాల మేరకు 27వ తేదీ అంటే ఈ రోజు ఎస్ఇబి స్టేషన్ ఆవరణలో నాలుగు ద్విచక్ర వాహనాలను బహిరంగ వేలం వేయడం జరుగుతుందన్నారు. అలాగే వేలంపాటలో పాల్గొని వాహనం దక్కించుకున్నవారు ఆధార్ కార్డు ఇస్తూ ఇంకా ఈఎండి ఆమౌంట్ చెల్లించాల్సి ఉంటుందన్నారు. అంతేకాకుండా 18 శాతం జిఎస్టీ కట్టాల్సిన ఉంటుందని తెలియజేశారు.



# ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

రామభద్రపురం, ఆగస్టు 26 ప్రభాతవార్త :

స్థానిక గ్లోబల్ స్కూల్లో శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్కూల్ చైర్మన్ పోల వెంకటరమణ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం శ్రీకృష్ణాష్టమి వేడుకలు స్కూల్లో జరపడం చాలా సంతోషకరమైన విషయమన్నారు. శ్రీకృష్ణ భగవానుడు జగద్గురు అని గీతాపారానంలో 18 పర్వాలు అర్జున్ ఉపదేశించారన్నారు. ఈ వేడుకలు దేశం మొత్తం ఘనంగా జరుపుతారన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ చంద్ర మోహన్, ప్రిన్సిపాల్ సంద్య, ఉపాద్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

# నెల్లిమర్లలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

## - అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు



నెల్లిమర్ల, ఆగస్టు 26 ప్రభాతవార్త :

మండల కేంద్రం నెల్లిమర్లలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. నగర పంచాయితీ పరిధిలోని ప్రబోధ సేవా సమితి ఆద్వర్యంలో సోమవారం ఉదయం నుంచి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. శ్రీకృష్ణ భగవానుని విగ్రహాన్ని మెయిన్‌రోడ్డులో ఘనంగా ఊరేగింపు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా కార్యదర్శి లెంక అప్పలనాయుడు, ఆరో వార్డు కౌన్సిలర్ లెంక హైమావతి, తెలుగు యువత అధ్యక్షుడు బయిరెడ్డి కళ్యాణ్ కుమార్, ప్రబోధ సేవా సమితి ప్రతినిధులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ ఊరేగింపులో భాగంగా కళాకారులతో కోలాట , తప్పెటగుళ్లు తదితర సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. అలాగే నెల్లిమర్ల రామతీర్థం జంక్షన్‌లో గోపీకృష్ణ యాదవ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శ్రీకృష్ణుని విగ్రహంతో భారీ ఊరేగింపు కార్యక్రమం జరిగింది. సంక్షేమ సంఘం నాయకులు కారుకొండ పాపారావు, కారుకొండ శ్యామ్‌కుమార్ ల ఆద్వర్యంలో భారీ ఊరేగింపుతో పాటు కోలాట, తప్పెటగుళ్లు తదితర సాంస్కృతిక ప్రదర్శనలు జరిగాయి. ఈ ఊరేగింపు ఫ్లై ఓవర్ వంతెన నుంచి మొయిదజంక్షన్ వరకు సాగింది. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మండలంలోని సీతారామునిపేట గ్రామంలోని కృష్ణాష్టమి వేడుకల్లో టిడిపి సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్సవ నిర్వాహక కమిటి ప్రతినిధులు రవిశేఖర్‌ను దుశ్శాలువతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు గొర్లె శ్రీనివాసరావు, దన్నాన శ్రీరామ్, జనసేన పార్టీ నాయకులు కిలారి త్రినాధ్,లంక రామానుజులు తదితరులు పాల్గొన్నారు. జరజాపుపేటలోని సత్యజ్ఞానాంద ఆశ్రమంలో జరిగిన కృష్ణాష్టమి వేడుకల్లో గీతా పారాయణ చేశారు. శ్రీకృష్ణుని విగ్రహానికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గరివిడి మండల విద్యాశాఖాధి కారి పోలుబోతు రామారావు భగవద్గీత ప్రవచనం చేశారు. ఈ సందర్బంగా పలువురు ఆద్యాత్మిక వాదులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమాలను స్వర్గీయ తుమ్ము నారాయణమూర్తి స్మారకార్ధం ఆమె కుటుంబీకులు నిర్వహించారు. కార్యక్రమంలో మద్దిల సన్యాసిరావు, సత్యనారాయణ, తాలాడ మహేష్, ఎరుబోతు సన్యాసిరావు,కడలి సత్యసాయి గణేష్, సుంకర మోహనరావు, ఆరిపాక బాబూవిశ్వేశ్వరరావు, మద్దిల త్రినాధ్ శ్రీకృష్ణ, కొంకి సంతోష్‌కుమార్, హరి మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లేడు కషాయం పోషకాల మయం



పాచిపెంట, ఆగస్టు 26 ప్రభాతవార్త :

జిల్లేడు మొక్కలో ఉన్న పాల వంటి చిక్కటి లేటెక్స్ ద్రావణంలో అనేక రకాల పోషకాలు ఉంటాయని దీంతో ఎలాంటి ఖర్చు లేకుండా పంటకు కావాల్సిన అన్ని రకాల పోషకాలను అందించవచ్చని వ్యవసాయ అధికారి కె.తిరుపతి రావు అన్నారు. మండలంలో ఆదివారం కర్రివలస గ్రామంలో ఎపిసిఎన్‌ఎఫ్‌సిఆర్‌పి చప్ప నరసింహమూర్తి సూచనలతో రైతు లండ సూర్యనారాయణరావు 200 లీటర్ల జిల్లేడు కషాయాన్ని తయారు చేశారు. నవధాన్యాలు వేసుకుని జిల్లేడు కషాయం ద్రువ జీవామృతం రంఎడు మూడుసార్లు చేసుకుంటే ఎలాంటి ఎరువులు వేసుకోకుండానే సరైన పంట దిగుబడి వస్తుందని రైతు నారాయణరావుకు తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ప్రకృతి సేద్యానికి నవధాన్యాలు మొదటి మెట్టని తదుపరి బీజామృతశుద్ధి జీవామృతాలు అవసరాన్ని బట్టి కషాయాలు పిచికారి చేసుకుంటే ఎలాంటి ఖర్చు లేకుండా పర్యావరణానికి హాని జరగకుండా ఆరోగ్యవంతమైన పంటలను పండించవచ్చని తెలిపారు. అ కార్యక్రమంలో ఐసిఆర్‌పి సుహాసిని, రైతులు పాల్గొన్నారు.

# పలు గ్రామాల్లో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

లక్కవపుకోట, ఆగస్టు 26 ప్రభాతవార్త :



మండలంలోని శ్రీకృష్ణాష్టమి వేడుకలు వైభవంగా నిర్వహించారు. పలు గ్రామాలలో గల శ్రీకృష్ణ ఆలయాలలో భక్తులు ప్రత్యేక పూజలు వివిధ సాంస్కృతిక కార్యక్రమలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు శ్రీకృష్ణ రాధ గోపికల వేషధారణలో సందడి చేశారు. రంగరాయపురం, గంగుబూడి ఆలయాల వద్ద ఆయా యాదవ సంఘం సభ్యులు గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి అన్న సమారాధన ఏర్పాటు చేశారు. ఎల్.కోట శ్రీ సీతారామాలయంలో కృష్ణాష్టమి సందర్భంగా సత్సంగా కార్యక్రమం ఏర్పాటు చేసి ప్రత్యే పూజలు వేద పండితులు అక్కాజోష్యుల శ్రీహరిశర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, మాజీ జడ్పీటీసీ కరెడ్ల ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# యాదవ వీధిలో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు



మక్కువ, ఆగస్టు 26 ప్రభాతవార్త :

మండల కేంద్రంలో స్థానిక యాదవ వీధిలో శ్రీకృష్ణాష్టమి జయంతిని పురస్కరించుకుని శ్రీకృష్ణుని విగ్రహానికి పూలమాలలు వేసి భక్తి శ్రద్ధలతో పూజలు గ్రామస్తులు నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు పంచి పెట్టిన అనంతరం సాయంత్రం ఉట్టి కొట్టి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉట్టిన కొట్టిన విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో యాదవవీధికి చెందిన పెద్దలు పాల్గొన్నారు.

# ప్రతీ ఒక్కరూ హెల్మెట్ ధరించి వాహనం నడపాలి

కురుపాం, ఆగస్టు 26 ప్రభాతవార్త :



ద్విచక్ర వాహనం నడిపే ప్రతి ఒక్కరూ హెల్మెట్ తప్పనిసరిగా ధరించి వాహనం నడపాలని ఎస్.ఐ షణ్ముఖరావు అన్నారు. సోమవారం కురుపాం బస్టాండ్ వద్ద ద్విచక్ర వాహనదారులకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెల్మెట్ లేకుండా వాహనం నడిపితే ప్రమాదాలకు జరిగినప్పుడు ఏ విధంగా ప్రమాదం జరిగితే తీవ్రత ఎలా ఉంటుందో వివరించారు. హెల్మెట్ లేకుండా వాహనం నడిపే వారిపై చర్యలు తీసుకుంటామని అవసరమైతే వారి లైసెన్స్ కూడా రద్దు చేసే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. అలాగే మోటారు సైకిల్ నడిపేవారి వద్ద లైసెన్స్ బండికి సంబందించిన ఆధారాలు తప్పనిసరిగా ఉండాలన్నారు. వాహనదారులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ద్విచక్రవాహనదారులు పాల్గొన్నారు.

# గంజాయితో ఇద్దరు వ్యక్తులు అరెస్టు




శృంగవరపుకోట, ఆగస్టు 26 ప్రభాతవార్త :

అక్రమంగా గంజాయి రవాణా చేస్తుండగా ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేశామని ఎస్.ఐ .సి.హెచ్. గంగరాజు తెలిపారు. ఇందుకు సంబందించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఎస్.కోట అర్బన్ సిఐ వి.ఎస్ నారాయణమూర్తి ఆధ్వర్యంలో ఆదివారం మద్యాహ్నం మండలంలోని బొడ్డవర పోలీసు చెక్‌పోస్టు వద్ద సిబ్బందితో వాహనాలు తనిఖీలు నిర్వహిస్తుండగా అల్లూరి సీతారామరాజు జిలా అరుకు వ్యాలీ నుంచి స్కూటీపై ఇద్దరు వ్యక్తులు వస్తుండగా తనిఖీలు నిర్వహించామని స్కూటీలో 2.4 కేజీల గంజాయి పట్టుకున్నామన్నారు. గంజాయి తరలిస్తునన కాకినాడ జిల్లాకు సంబందించి మజ్జి ప్రజ్వల్, ఈత కోటి నాని అనే ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించామని ఎస్ఐ గంగరాజు తెలిపారు.

# కొత్తవలస మండలంలో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి

కొత్తవలస, ఆగస్టు 26 ప్రభాతవార్త :



మండలంలోని కొత్తవలసతో పాటు పలు గ్రామాల్లో సోమవారం శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. చిన్నపాలెం, అప్పన్నపాలెం, కొత్తవలస, వీరభద్రపురం, చింతలపాలెం గ్రామాల్లో ఆయా గ్రామ సర్పంచ్‌లు, ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో శ్రీకృష్టాష్టమి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి పూజలు నిర్వహించారు. అనంతరం ఉట్టి కొట్టి కార్యక్రమంతో పాటు తప్పెటగుళ్లు, చిరుతులు, కోలాటాలు, డ్యాన్స్‌లు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో అన్న సమారాధన నిర్వహించారు.



# రాధాకృష్ణులకు ప్రత్యేక పూజలు

బలిజిపేట, ఆగస్టు 26 ప్రభాతవార్త :

మండలంలో పెదమాయవలస గ్రామంలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామంలో రాదాకృష్ణులకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ పూజారి వేదుల మురళిశాస్త్రి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో భక్తులందరూ అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారిని దర్శించి స్వామివారి కరుణాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని కోరారు. సాయంత్రం వేళల్లో గ్రామంలో ఉట్టికొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years

# నగరాలు, పట్టణాల్లో శుభ్రతకు పెద్దపీట వేస్తాం

## - మంత్రి కొండపల్లి శ్రీనివాస్

విజయనగరం, ఆగస్టు 26 ప్రభాతవార్త ప్రతినిధి :



విజయనగరం కార్పొరేషన్ పరిధిలో రోడ్లు శుభ్రంగా ఉంచటానికి తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని, ఇందులో భాగంగా త్వరగా రోడ్లను శుభ్రం చేసేందుకు యాంత్రీకరణ వైపు అడుగులు పడుతున్నాయని రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నగరాలు పట్టణాల్లో పారిశుద్ధ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని, ఇందులో భాగంగా అనేక చర్యలు చేపట్టిందని ఆయన చెప్పారు. విజయనగరం రోడ్లను యంత్రాల ద్వారా శుభ్రం చేసేందుకు స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఒక కోటీ ముప్పై లక్షలతో కొనుగోలు చేసిన రెండు స్వీపింగ్ మిషన్లను ఆయన విజయనగరం ఎమ్మెల్యే పూసపాటి అదితి గజపతి రాజుతో కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో వాడుతున్న అనేక యంత్రాలు మరమ్మతులో ఉన్నాయని, వాటి స్థానంలో కొత్త వాటిని కొనుగోలు చేయటం, వినియోగానికి అవకాశం ఉన్న వాటిని మరమ్మతు చేయించి తిరిగి వాడతామని చెప్పారు. టీడీపీ నాయకులు ఐవీపీ రాజు, ప్రసాదుల లక్ష్మీ వర ప్రసాద్, అవనాపు విజయ్, ఆల్తి బంగారుబాబుతో పాటు పలువురు మున్సిపల్ అధికారులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ పీవీజీ శత జయంతి వేడుకలు



విజయనగరం, ఆగస్టు 26 ప్రభాతవార్త ప్రతినిధి :

మాన్సాస్ సంస్థ ఆధ్వర్యంలో డాక్టర్ పీవీజీ రాజు శత జయంతి ఉత్సవాలు సోమవారం జిల్లా కేంద్రంలో ఘనంగా జరిగాయి. కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, కొండపల్లి శ్రీనివాస్, గుమ్మిడి సంధ్యారాణి, కేంద్ర మాజీ మంత్రి పూసపాటి అశోక్ గజపతి రాజు, శాసనసభ స్పీకర్ సీహెచ్ అయ్యన్నపాత్రుడు, మాజీ స్పీకర్ కావలి ప్రతిభా భారతి,ఎంపీలు కలిశెట్టి అప్పల నాయుడు, సీఎం రమేష్, శ్రీభరత్ ఈ ఉత్సవాల్లో పాల్గొన్నారు. డాక్టర్ పీవీజీ రాజు జీవిత చరిత్రపై రూపొందించిన పుస్తకాన్ని ప్రజా ప్రతినిధులు, టీడీపీ నాయకులు ఈ సందర్భంగా ఆవిష్కరించారు. పీవీజీ మనుమరాలు, విజయనగరం ఎమ్మెల్యే పూసపాటి అదితి గజపతి రాజుతో పాటు ఉత్తరాంధ్రాకు చెందిన పలువురు శాసనసభ్యులు, శాసన మండలి సభ్యులు, కలెక్టర్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్, ఎస్పీ వకుల్ జిందల్, మన్యం జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు శ్రీనివాసరావు, జనసేన, బీజేపీకి చెందిన పలువురు నాయకులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కోవెల పనులు త్వరితంగా పూర్తి చేయాలి

విజయనగరం, ఆగస్టు 26 ప్రభాతవార్త ప్రతినిధి :



మంత్రి కొండపల్లి శ్రీనివాస్, విజయనగరం ఎమ్మెల్యే పూసపాటి అదితి గజపతి రాజు సోమవారం జిల్లా కేంద్రంలోని మూడు లాంతర్ల వద్ద గల శ్రీశ్రీశ్రీ పైడితల్లి అమ్మవారి ఆలయాన్ని సందర్శించారు. కోవెల పరిసరాలను పరిశీలించిన అనంతరం అధికారులతో చర్చించారు. కోవెల అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చెయ్యాలని ఈ సందర్భంగా ఆలయ అధికారులను ఆదేశించారు.

# మరడాంలో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు



దత్తిరాజేరు, ఆగస్టు 26 ప్రభాతవార్త :

మండలంలోని మరడాంలో గ్రామంలో శ్రీకృష్టాష్టమి వేడుకలను భక్తులు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు రాష్ట్ర యాదవ సంఘం అద్యక్షుడు శేఖర్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకృష్ణుని జీవితమే గొప్ప జ్ఞాన సందేశం అని శ్రీకృష్ణుని జన్మలో కూడా గొప్ప జ్ఞానం ఇమిడి ఉందని భగవంతుడైన శ్రీకృష్ణుడు జ్ఞానానికి అజ్ఞానానికి నంది వంటి వాడని అజ్ఞానం నుంచి జ్ఞానానికి జ్ఞానం నుంచి అద్యాయమునకు పోవుటకు ఆయన కేంద్ర బిందువు లాంటి వారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యాదవుల సంఘం యూత్ కార్యదర్శి ఆవాల చైతన్య కుమార్, యాదవ్ మరడాం యాదవుల సభ్యులు ఆవాల రామారావు, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# 27న జెడ్పీ స్థాయీ సంఘ సమావేశాలు

విజయనగరం, ఆగస్టు 26 ప్రభాతవార్త ప్రతినిధి :

ఈనెల 27వ తేదీ మంగళవారం నాడు జిల్లా పరిషత్ 1 నుంచి 7 వరకూ స్థాయీ సంఘ సమావేశాలు జరుగుతాయని సీఈవో శ్రీధర్ రాజా తెలిపారు. ఉదయం 11 గంటల నుంచి జెడ్పీ సమావేశ మందిరంలో ఈ సమావేశాలు జరుగుతాయని, సంఘాల సభ్యులు, సంబంధిత జిల్లా అధికారులు హాజరు కావాలని ఆయన కోరారు.

# మద్యం మత్తులో ఓ వ్యక్తి మృతి : టౌన్ సిఐ

సాలూరు, ఆగస్టు 26 ప్రభాతవార్త :



సాలూరు పట్టణ ఆర్టీసీ కాంప్లెక్స్ దగ్గర వ్యక్తి మృతి చెందినట్లు సమాచారం మేరకు ఆ వ్యక్తి వివరాలు ఆరా తీశామని స్థానిక విలేకర్లకు టౌన్ సిఐ అప్పలనాయుడు తెలిపారు. సోమవారం ఆయన తెలియజేసిన వివరాలు ప్రకారం మృతి చెందిన వ్యక్తి పేరు బక్క తులసి అని గజపతినగరం మండలానికి చెందిన వ్యక్తి అన్నారు. అలాగే తన కుటుంబంలో సహ వృత్తిరీత్యా విశాఖపట్నంలో కలిసి ఉంటున్నాడన్నారు. సాలూరులో బందువులు ఉండటంతో మూడు రోజుల క్రితం అక్కడికి వచ్చాడని అలాగే అపపటి నుంచి మద్యం సేవిస్తూ రోడ్డు మీద తిరుగుతూ గత రాత్రి ఆ వ్యక్తి మరణించాడని విచారణలో తెలిసిందని సిఐ తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. టౌన్ సిఐ సీతారాం, సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీకృష్ణుని జీవితమే గొప్ప జ్ఞాన సందేశం : మంత్రి కొండపల్లి

విజయనగరం, ఆగస్టు 26 ప్రభాతవార్త :

నిత్య జీవము, సత్యమార్గము, మోక్షద్వారము అన్నీ నీవే కృష్ణా అంటూ ఈ మూడు అంశాలను ఆధారంగా చేసుకుని సాగుతున్న త్రైత సిద్ధాంత సారాన్ని ఎన్నో ఏళ్లుగా ప్రచారం చేస్తున్న ప్రబోధ సేవా సమితి హిందూ జ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో పాల్గొనడం తన అదృష్టంగా భావిస్తున్నానని మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు అన్నారు. సోమవారం స్థానిక గురజాడ కేంద్ర గ్రంథాలయం గ్రౌండ్‌లో జరిగిన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలలో మంత్రి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకృష్ణుని జీవితమే గొప్ప జ్ఞాన సందేశమని, శ్రీకృష్ణుని జన్మలో కూడా గొప్ప జ్ఞానం ఇమిడి ఉందని చెప్పారు. భగవంతుడైన శ్రీకృష్ణుడు జ్ఞానమునకు అజ్ఞానమునకు సంధి వంటి వాడని, అజ్ఞానం నుండి జ్ఞానమునకు, జ్ఞానం నుండి అజ్ఞానమునకు పోవుటకు ఆయనే కేంద్ర బిందువు లాంటివారని తెలిపారు. ఆయన జీవితాన్ని అర్థం చేసుకుంటే సకల సృష్టికి మూలం అర్థమవుతుందన్నారు. ప్రబోధ సేవా సమితి, హిందూ జ్ఞాన వేదిక వారు త్రైత సిద్ధాంత సారాన్ని ప్రపంచానికి ప్రచారం చేస్తూ మంచి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, వారి సేవలు అమోఘమని ఆయన తెలియజేశారు.

# వాడవాడలా ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

మెరకముడిదాం, ఆగస్టు 26 ప్రభాతవార్త :

మండలంలోని బిళ్లలవలస, గరుగుబిల్లి, గర్భాం గ్రామాల్లో శ్రీకృష్టాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. గ్రామాల్లో రాధాకృష్ణుల విగ్రహాలకు పూజలు నిర్వహించారు. గ్రామాల్లో భక్తులు ఎక్కువ మంది హాజరైన పూజలు నిర్వహించారు. ఆయా గ్రామాల్లో భారీ అన్నసమారాధన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఉట్టి కొట్టే కార్యక్రమాలు నిర్వహించారు.

## ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తా : మంత్రి అచ్చెన్నాయుడు



**కోటబొమ్మాళి, ఆగస్టు 26 ప్రభాతవార్త :**

వివిధ పనులు కోసం తన దగ్గరకు వచ్చిన ప్రతీ ఒక్కరికి న్యాయం చేస్తానని రాష్ట్ర వ్యవసాయ, పశుసంవర్ధక శాఖ, మత్స్యకారశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. సోమవారం స్థానిక తెలుగుదేశం కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్‌లో టెక్కలి, సంతబొమ్మాళి, నందిగాం, కోటబొమ్మాళి మండలాల నుంచి వచ్చిన ప్రజలు నుంచి ఆయన వినతులు స్వీకరించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మీ గ్రామాల్లో సమస్యలు విడతల వారీగా పరిష్కరిస్తానని కార్యకర్తలకు, అభిమానులకు ఆయన సూచించారు. ఇక నుంచిఆ నేను ఉదయం పూట కార్యకర్తలు, ప్రజల సమస్యలు వినతులు తీసుకుంటానని, రెండవ పూట గ్రామాల్లో పర్యటించి గ్రామ పరిస్థితులను తెలుసుకుని పరిష్కరిస్తానని నాయకులకు సూచించారు. అంతకు ముందు ఆయన కార్యాలయ ఆవరనలో ఉన్న ఎన్‌టిఆర్, ఎర్రన్నాయుడు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు కింజరాపు హరివరప్రసాద్, పార్టీ నాయకులు వెలమల కామేశ్వరరావు, తర్ర రామకృష్ణ, దేవాది సింహాద్రమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు



**సంతబొమ్మాళి, ఆగస్టు 26 ప్రభాతవార్త :**

పాడి రైతులకు ఆర్థికపరంగా నష్టం కలిగించే గాలికుంటు వ్యాధి (సంచా) టీకాలు తప్పనిసరిగా పశువులకు వేయించుకోవాలని సంతబొమ్మాళి మండలం పశువైద్యాధికారి డాక్టర్ అప్పలసూరి తెలిపారు. మండలంలోని తోటాడ గ్రామ పంచాయతీకి చెందిన సుమారుగా 180 పశువులకు సోమవారం గాలికుంటు వ్యాధి నివారణ కొరకు టీకాలు వేయడం జరిగింది. ఈ వ్యాధి ఒక పశువు నుంచి వేరే పశువుకు గాలి ద్వారా సోకడం జరుగుతుంది. అందుకు ముందస్తుగా టీకాలు వేస్తున్నామని డాక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎహెచ్ఓ వెంకటరమణ, ఓఎస్ తిరుపతిరావు, సిబ్బంది, స్థానిక సర్పంచ్ ఎర్నాగుల సునీత, రామరాజు గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## గిరిజన ప్రాంతాల్లో వరిసాగులో సస్యరక్షణ



**కొత్తూరు, ఆగస్టు 26 ప్రభాతవార్త :**

కొత్తూరు మండలంలోని గిరిజన ప్రాంతం కాకరగూడ గ్రామంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఐసిఆర్‌పీ ఎస్.వెంకటరావు తన కాంపాక్ట్ బ్లాక్ రైతులకు ప్రకృతి వ్యవసాయ విధానంలో సస్యరక్షణ చర్యల్లో భాగంగా గట్లపైన అదనపు ఆదాయం మరియు పంటకు రక్షణగా ఉండే బంతి, కంది మరియు కూరగాయ విత్తనాలు సోమవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో భాగంగా మాకవరం యూనిట్ ఇన్‌చార్జ్ జగన్ మాట్లాడుతూ ఊరిలో ఎక్కువగా ఆశించే కాండం తొలుచు పురుగు నివారణకు లింగాకర్షక బుట్టలు మరియు రసం పీల్చుపురుగు, సుడిదోమ నివారణకు గాను పసుపు రంగు అట్టలను పొలంలో అమర్చడం జరిగిందన్నారు. వీటివలన వాటి ఉధృతిని నివారించవచ్చన్నారు. తద్వారా రైతు తక్కువ ఖర్చుతో ప్రాథమిక స్థాయిలోనే కాండం తొలుచు పురుగు నివారణ అరికట్టవచ్చునని ఈ సందర్భంగా మాకవరం యూనిట్ ఇన్‌చార్జ్ జగన్ తెలిపారు. అనంతరం రైతులకు పలు అంశాలు గురించి అవగాహన కల్పించడంతో పాటు కాంపాక్ట్ రైతులందరికీ వరి సాగులో సస్యరక్షణ కోసం లింగాకర్షణ బుట్టలు మరియు పసుపు రంగు అట్టలను రైతులకు అందజేయడం జరిగింది. కార్యక్రమంలో కాకరగూడ సిఆర్‌పి ఎస్.వెంకటరావుతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

## పట్టణ ప్రజలకు ఆంక్షలు విధించిన సీఐ అశోక్ కుమార్



**రాజాం, ఆగస్టు 26 ప్రభాతవార్త :**

రాజాం పట్టణ ప్రజలకు స్థానిక సీఐ అశోక్ కుమార్ కొన్ని సూచనలు చేశారు. రాత్రి 10 గంటల తర్వాత ప్రజలు అనవసరంగా రోడ్డుపై తిరిగితే స్టేషన్‌కు తరలించి కేసులు నమోదు చేస్తామని తెలిపారు. అలాగే ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు, దుకాణాలు మూసివేయాలంటూ హెచ్చరించారు. ఇకపై రోడ్లపై పశువులను వదిలితే పశువుల యజమానులపై చర్యలు తీసుకుంటామని, అలాగే పట్టణంలో ట్రాఫిక్ రూల్స్ పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. మైనర్లు డ్రైవింగ్ చేస్తూ పట్టుబడితే వారి తల్లిదండ్రులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శాంతిభద్రతలు విషయంలో ఎవరైనా సరే విఘతం కలిగిస్తే ఉపేక్షించేది లేదని తెలిపారు. గంజాయి సేవించినా, అమ్మినా వారి సమాచారం అందించిన వారికి బహుమతులు అందిస్తామని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో తెలిపారు.

## విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి



**వీరఘట్టం, ఆగస్టు 26 ప్రభాతవార్త :**

మండలంలోని తలవరం గ్రామానికి చెందిన వావిలపల్లి సత్యనారాయణ (67) అనే వ్యక్తి విద్యుత్ షాక్‌తో ఆదివారం మృతి చెందాడు. ఎప్పటిలాగే తన పొలం దగ్గరకు ఉదయం వెళ్లాడు. అయితే ఉదయం నుంచి ఇంటికి రాలేదని వెతకగా రాత్రి 8.30 గంటల సమయంలో పొలంలో పడి ఉన్నట్లు కుటుంబ సభ్యులు గుర్తించారు. అయితే ప్రమాదవ శాత్తు అక్కడ పొలంలో కాలుజారి ఎర్త్‌వైర్‌ను తాకడంతో విద్యుత్ షాక్‌కు గురై అక్కడే పడిపోవడంతో తలకు బలమైన గాయం తగలడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు అతని భార్య చంద్రమౌళి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. ప్రమాదవశాత్తు జరిగిన మరణమే తప్ప తనకు ఎవరిపై కూడా ఎటువంటి అనుమానాలు లేవని ఆమె ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై స్థానిక ఎస్సై జి.కళాధర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## 'ఆ నలుగురు' ట్రస్టు ఆధ్వర్యంలో భారీ రక్తదాన శిబిరం



**కాశీబుగ్గ, ఆగస్టు 26 ప్రభాతవార్త :**

ఆ నలుగురు ట్రస్ట్ ఆధ్వర్యంలో క్యాజు లేబర్ అండ్ రైస్ మిల్లర్స్ యూనియన్ సహకారంతో టెక్కలి బ్లడ్ బ్యాంక్ వారి సౌజన్యంతో సోమవారం పలాస లేబర్ యూనియన్ కార్యాలయంలో రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్వచ్ఛందంగా 32 మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో బ్లడ్‌బ్యాంక్ సిబ్బంది మరియు పలాస వైద్యులు చింతాడ సుధీర్, చిన్నంనాయుడు మాట్లాడుతూ ఈ క్యాంపులో నలుగురు స్త్రీలు వచ్చి రక్తదానం చేయడం చాలా మంచి పరిణామం. ఈ విషయాన్ని ప్రజల్లోకి తీసుకుని వెళ్లాలని కోరారు. మరియు లేబర్ యూనియన్ ప్రెసిడెంట్ అంబటి కృష్ణమూర్తి మాట్లాడుతూ యువత రక్తదానంకి మందుకు రావాలన్నారు. ఆ నలుగురు ట్రస్ట్ సభ్యులు వైస్ ప్రెసిడెంట్ టి.తేజ కోశాధికారి ఈశ్వర్, రాము, రాజు, శివారెండ్డి, సింహాచలం, పాపారావు, మోక్ష, మన్మధ, కూర్మారావు, సాయి, సభ్యులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలు వితరణ



**రాజాం, ఆగస్టు 26 ప్రభాతవార్త :**

రాజాం సారధి వాసవి క్లబ్ ఆధ్వర్యంలో వచ్చే వినాయక చవితి సందర్భంగా ప్రతి ఏడాది మాదిరిగా ఈ ఏడాది కూడా ఉచితంగా మట్టితో తయారు చేసిన వినాయకుని విగ్రహాలతో పాటు వినాయక వ్రత కథ పుస్తకాలను కూడా ఉచితంగా వితరణ చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ఈ ఆదివారం ఉదయం 7 గంటల సమయంలో వంజరంపేట వెళ్లే దారిలో స్థానిక వైఎస్సార్ పార్క్ వద్ద మొదటగా 200 వినాయక విగ్రహాలతో పాటు వ్రతకథ పుస్తకాలను కూడా ఇవ్వడం జరుగు తుందని తెలిపారు. అలాగే మాధవ బజార్ దగ్గరలో ఉదయం 10 గంటల సమయంలో స్థానిక భగీరధ డిపార్ట్‌మెంటల్ స్టోర్ వద్ద 500 మట్టి విగ్రహాలతో పాటు వినాయక వ్రత కథ పుస్తకాలను ఉచితంగా అందిస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## స్నేహితుడి వైద్యానికి ఆర్థిక సాయం



**సంతబొమ్మాళి, ఆగస్టు 26 ప్రభాతవార్త :**

సంతబొమ్మాళి మండలం భావనపాడు గ్రామానికి చెందిన బైసోమేశ్వరరావు గత కొంత కాలంగా బ్రెయిన్ ట్యూమర్ వ్యాధితో బాధ పడుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న అతని స్నేహితులు వైద్య ఖర్చులు కోసం చేయి చేయి కలిపారు. మర్రిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి (1998-99) బ్యాచ్‌లో తమతో చదువుకున్న సోమేశ్వరరావును ఆదుకోవాలని 45,250 రూపాయలు సేకరించారు. ఈ మేరకు సోమవారం బాధితుని ఇంటికి వెళ్లి ఆర్థిక సహాయం అందజేశారు. ఎవరైనా దాతలు ముందుకు వచ్చి సోమేశ్వరరావుకు ఆర్థికంగా ఆదుకోవాలని సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో పూర్వపు విద్యార్థులు వాడరేవు రవికుమార్, బి.బాలరాజు, కె.రవి, అట్టాడ గోపి, చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

## జేసీఐ సేవలు మరింత విస్తృత పర్చాలి



**ఇచ్ఛాపురం, ఆగస్టు 26 ప్రభాతవార్త :**

జేసీఐ క్లబ్ సేవలు మరింత విస్తృత పర్చాలని జాతీయ ఉపాధ్యక్షులు గురుదీప్ సింగ్ సామె అన్నారు. ఆయన ఇచ్ఛాపురం క్లబ్‌ను పరిశీలించారు. విజే గ్రాండ్ ఫంక్షన్ హాలులో సమావేశమయ్యారు. 30 మంది నిరుపేద కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. 15 ఫస్ట్ ఎయిడ్ బాక్స్‌లను ఏర్పాటు చేశారు. సురంగి రాజా మైదానంతో పాటు వివిధ ప్రాంతాల్లో 500 మొక్కలు నాటారు. రత్తకన్న చిదంబరేశ్వరపేట జంక్షన్‌లో బస్‌షెల్టర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు షన్ముఖరావు, జోన్ ప్రెసిడెంట్ సురేష్, జోన్ వైస్ ప్రెసిడెంట్ సాయిసుధీర్, ఈశ్వరరావు, స్వరూప్‌కుమార్, నవీన్‌కుమార్, ఢిల్లేసు, వెచ్చా రాము, వెచ్చా సంతోష్, కాళ్ల జయదేవ్, ఆశి కుమార్, పవన్‌కుమార్, రాజ్‌కుమార్, ప్రేమ్‌సాయి, దినేష్, శ్రవణ్‌కుమార్, వెంకటేష్, మల్లేష్, శ్రావ్య, స్నిగ్ధ, దోకి నరేంద్ర, జోష్‌కుమార్, వీరకుమార్, సాలిన ఢిల్లీ, తదితరులు పాల్గొన్నారు.

## పాత పెన్షన్ పునరుద్ధరణే ఏకైక పరిష్కారం



**జలుమూరు, ఆగస్టు 26 ప్రభాతవార్త :**

కేంద్ర ప్రభుత్వం కొత్తగా యూనిఫైడ్ పెన్షన్ స్కీం పేరుతో నూతన పెన్షన్ విధానాన్ని ప్రవేశ పెట్టిందని దాన్ని అంగీకరించేది లేదని స్పష్టం చేశారు. ఈ మేరకు యుటిఎఫ్ శ్రీకాకుళం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎల్.బాబూరావు, బమ్మిడి శ్రీరామ్మూర్తి సోమవారం నరసన్న పేటలో ఒక ప్రకటన విడుదల చేశారు. 25 ఏళ్ల సర్వీసు పూర్తి చేసిన ఉద్యోగులకు 50 శాతం పెన్షన్‌ను గ్యారెంటీ చేస్తున్నట్లు కేంద్రం ప్రకటించిందని తెలిపారు. సర్వీసులో మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు 60 శాతం కుటుంబ పెన్షన్ ఇస్తామని వెల్లడించిందని చందాతో కూడిన పెన్షన్ పథకాన్ని రద్దు చేసే విషయాన్ని ప్రస్తావించకపోవడం, పైగా ఐచ్ఛికం అని ప్రస్తావించడంతో అసలు మోసం ఉందని విమర్శించారు. ఒక్క రూపాయి చందా చెల్లించకుండానే సర్వీసును బట్టి 50 శాతం పెన్షన్ ఇచ్చే పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించడమే పరిష్కారమని సూచించారు. సీపీఎస్‌ను రద్దు చేసి ఓపిఎస్‌ను పునరుద్దరించాల్సిందేనని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షుడు కె.వైకుంఠరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్.దమయంతి, మండల శాఖ అధ్యక్షుడు ప్రధాన కార్యదర్శిలు టి.సుధీర్, కె.ఆదినారాయణ పాల్గొన్నారు.

## అన్న క్యాంటీన్‌కు డాక్టర్ మురళి రూ.లక్ష విరాళం



**కోటబొమ్మాళి, ఆగస్టు 26 ప్రభాతవార్త :**

టీడీపీ కార్యాలయంలో సోమవారం నుంచి నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్‌కు ఇదే మండలం భిర్లంగి గ్రామానికి చెందిన డాక్టర్ బలగ మురళి లక్ష రూపాయలు విరాళంగా రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్థానిక తెలుగుదేశం కార్యాలయంలో అందజేశారు. అలాగే కొత్తపేటకు చెందిన జామి చలపతిరావు రూ.10వేలును అన్న క్యాంటీన్‌కు విరాళంగా మంత్రికి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ అన్న క్యాంటీన్ నిర్వహణకు దాతలు ముందుకు వచ్చి ఆర్థిక ప్రోత్సాహం అందించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు కింజరాపు హరివరప్రసాద్, మండల అధ్యక్షుడు బోయిన రమేష్, పలువురు టీడీపీ నాయకులు ఉన్నారు.

## ముందస్తు చర్యగా బూరగాంలో ఫీవర్ సర్వేలు



**కంచిలి, ఆగస్టు 26 ప్రభాతవార్త :**

ముందస్తు చర్యగా బూరగాం సచివాలయం మొత్తం అన్ని వీధుల్లో ఎఎల్ఓ ఆపరేషన్లు, ఐఈసీ కార్యకలాపాలు మరియు వైద్య శిబిరం సోమవారం నిర్వహించడం జరిగింది. మొత్తం 660 ఇళ్లకు వెళ్లి చేపట్టారు. సర్పంచ్, పీఎస్‌తో మాట్లాడడం జరిగింది. పారిశుధ్యం మెరుగుదల, కలుపు మొక్కల తొలగింపుపైన సూచనలు చేయడం జరిగింది. వారి యొక్క ఫిర్యాదులు తీసుకోవడం జరిగింది. ఉన్నతాధికారులు దృష్టికి తీసుకెళ్తామని ఎంఓ చెప్పడం జరిగింది.

## అక్రమంగా ఒడిశా మద్యం తరలిస్తున్న ఇద్దరు అరెస్టు



**పాతపట్నం, ఆగస్టు 26 ప్రభాతవార్త :**

ఒడిశా రాష్ట్రం నుంచి మోటర్ సైకిల్‌పై అక్రమంగా మద్యం తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను పాతపట్నం పోలీసులు అరెస్ట్ చేశారు. సోమవారం పాతపట్నం బస్టాండ్ వద్ద ఎస్సై మహమ్మద్ యాసిన్ తన సిబ్బందితో తనిఖీలు చేస్తుండగా వీరు పట్టుబడ్డారు. ఒకరిది సారవకోట మండలం కాగా మరొకరిది మెళియాపుట్టి మండలం. వీరి వద్ద నుంచి ఒక మోటార్ సైకిల్, 11 మద్యం సీసాలు, 2130 రూపాయల విలువ గలవి స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## డీలర్ల సంఘం అధ్యక్షులుగా రామారావు



**సంతబొమ్మాళి, ఆగస్టు 26 ప్రభాతవార్త :**

శ్రీకాకుళం జిల్లా డీలర్ల సంఘం అధ్యక్షునిగా సంతబొమ్మాళి మండలం బోరుభద్ర గ్రామానికి చెందిన డీలర్ ఆరంగి రామారావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శ్రీకాకుళం వైశ్య కళ్యాణ మండపంలో సోమవారం జిల్లాలోని 20 మండలాలకు చెందిన డీలర్ల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు హాజరై నూతన సంఘంను ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా నక్క రవికుమార్, జిల్లా ఉపాధ్యక్షులుగా పట్నాన కోటేశ్వరరావు, కోశాధికారిగా కొత్తకోట నాగరాజు, ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. తదుపరి జనరల్ బాడీ సమావేశంలో మిగతా కమిటీని ఎన్నుకోవడం జరుగుతుంది. ప్రస్తుతానికి శ్రీకాకుళం డివిజన్ అధ్యక్షులుగా పి.వెంకటరావు, కార్యదర్శిగా సిహెచ్ అసిరినాయుడు, టెక్కలి డివిజన్ అధ్యక్షులుగా కె.రంజిత్‌కుమార్, కార్యదర్శిగా పి.ప్రభాకర్, కొత్తూరు మండలం, పలాస డివిజన్ అధ్యక్షులుగా కొత్తకోట నాగరాజు, సెక్రటరీగా ఇచ్ఛాపురం దిలీప్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలు ఉత్తరాంధ్ర జిల్లాల కన్వీనర్ ఎస్.సూర్యారావు, మన్యం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.భుజంగరావు ఆధ్వర్యంలో జరిగాయి.

## కన్నుల పండుగగా కృష్ణాష్టమి వేడుకలు



**కంచిలి, ఆగస్టు 26 ప్రభాతవార్త :**

మండల కేంద్రంలో కృష్ణాష్టమి సందర్భంగా రాధాకృష్ణ మందిరంలో నియోజకవర్గం యాదవ కులస్తులచే జరుపబడిన కృష్ణాష్టమి వేడుకలు కనుల పండుగగా జరిగింది. రాధాకృష్ణ మంది రంలో ఎమ్మెల్సీ నర్తు రామారావు దంపతులు, నర్తు శివాజీ దంపతులచే ప్రత్యేకపూజలు జరుప బడ్డాయి. అనంతరం కళింగ వైశ్య మహిళలచే కోలాటం కార్యక్రమం పలువురిని ఆకట్టుకుంది. పూజా కార్యక్రమంలో పాల్గొన్న భక్తులందరూ కోలాట కార్యక్రమం, జానపద నృత్య కార్యక్రమం నిర్వహించారు. అలాగే కంచమ్మ తల్లి దేవాలయంలో కృష్ణాష్టమి సందర్భంగా రాధాకృష్ణ విగ్రహాలకు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు.

## ప్రేమ సాయి వృద్ధాశ్రమంలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



**హిరమండలం, ఆగస్టు 26, ప్రభాత వార్త :**

స్థానిక ప్రేమ సాయి వృద్ధాశ్రమంలో శ్రీకృష్ణ మందిరంలో కృష్ణాష్టమి వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆశ్రమ అధ్యక్షులు ఏ అబ్బాయి మాట్లాడుతూ మానవ జీవితానికి భగవద్గీత ముడిపడి ఉందని, ప్రతి ఒక్కరూ కృష్ణ తత్వాన్ని అలవర్చుకోవాలని అన్నారు. ఆశ్రమ గౌరవ అధ్యక్షులు ఏవి సురేష్ మాట్లాడుతూ శ్రీకృష్ణుడు ప్రబోధనలు నేటి ప్రపంచానికి ఎంతో ఆదర్శమని, ధర్మాన్ని రక్షించడం కోసం శ్రీ మహా విష్ణువే కృష్ణావతారంలోకి వచ్చారని ఆయన బోధనలు నేటి తరాలకు చాలా అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో హిరమండలం సత్యసాయి సేవా సంస్థల జోనల్ కన్వీనర్ చంటి మాస్టారు, ఆశ్రమ కోఆర్డినేటర్ ఎస్.సాయిబాబా, మేనేజర్ జయరాం, విశ్రాంతి ప్రధానోపాధ్యాయుడు బి.భాస్కరరావు మాస్టారు, పురోహితులు గోవింద శర్మ, సీతారాం శర్మ, ఆశ్రమ వాసులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# శ్రీకాకుళం వార్త



## మద్యం వ్యాపారం ప్రభుత్వ విధానం కాదు

### నాశిరకం మద్యం ప్రాణాలకు హాని : ఎమ్మెల్యే కూన రవికుమార్



**ఆముదాలవలస, ఆగస్టు 26 ప్రభాతవార్త :**

మద్యం వ్యాపారం ప్రభుత్వ విధానం కాకూడదని ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. సోమవారం మండలంలోని కొత్తవలస, తొగరాం, ఎన్టీవాడ, చీమలవలస, నెల్లిపర్తి, కృష్ణాపురం గ్రామాల్లో పర్యటించి ఇటీవల మరణించిన టీడీపీ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం మద్యం వ్యాపారం చేసి ప్రభుత్వ ఖజానాకు గండి కొట్టి జేబులు నింపుకుందని మండిపడ్డారు. ప్రభుత్వాలు పరిపాలన చేయలే తప్పా వ్యాపారాలు చేయకూడదని అన్నారు. నాశిరకం మద్యం అమ్మి ప్రజలు ప్రాణాలను తీశారని ఆరోపించారు. అక్టోబర్ నుంచి తమ ప్రభుత్వం మద్యం పాలసీలు మారుస్తుందన్నారు. నాశిరకం బ్రాండ్లకు చెల్లచిటీ ఉంటుందన్నారు. నాడు కమిషన్లకు కక్కుర్తిపడి ప్రభుత్వ మద్యం షాపుల్లో నాశిరకం మద్యం అమ్మకాలు చేపట్టడంతో మందు తాగిన వారు ఎందరో అనారోగ్యాలపాలై మృత్యువాత పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్త మద్యం విధానంతో నాశిరకం మద్యం కనిపించదని చెప్పారు. గత ప్రభుత్వం పంచాయతీరాజ్ వ్యవస్థను నిర్వీర్యం చేసిందని అన్నారు. కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ పంచాయతీలకు నిధులు మంజూరు చేసి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నారని గుర్తు చేశారు. ఉపాధిహామీ నిధులు మళ్లించి అభివృద్ధిని విస్మరించారని ప్రభుత్వం గ్రామాల్లో పెద్ద ఎత్తున సీసీ రోడ్లు, సిసి కాలువలు వ్యవసాయ అనుబంధ పనులు చేపట్టేందుకు గ్రామ సభల ద్వారా పనులు గుర్తించిందని ఈ సందర్భంగా రవికుమార్ గుర్తు చేశారు. పార్టీ శ్రేణులు గ్రామాల అభివృద్ధిపై దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు తమ్మినేని చంద్రశేఖర్, గురుగుబెల్లి మోహనరావు, తులసీరావు, మల్లేశ్వరరావు, జనార్ధనరావు, సర్పంచ్ సనపల చల్లన్నాయుడు, నరసింగరావు, శెట్టి పద్మ, శెట్టి నరసింగరావు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తాం : మంత్రి



**కోటబొమ్మాళి, ఆగస్టు 26 ప్రభాతవార్త :**

ప్రజా ఆకాంక్షలకు అనుగుణంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సారధ్యంలోని ఎన్‌డిఏ ప్రభుత్వం పని చేస్తుందని ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామని రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. కోటబొమ్మాళిలో సోమవారం ఆయన అన్న క్యాంటీన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదవాడి కడుపు నింపే అన్న క్యాంటీన్‌లను శ్రీకృష్ణాష్టమి రోజు ప్రారంభించుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. కోటబొమ్మాళిలో ప్రతి రోజూ 400 మందికి 5రూపాయలకే రుచికరమైన మధ్యాహ్న భోజన సదుపాయాన్ని అందజేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం 13 లక్షల కోట్లు అప్పులు చేసిందని, ప్రస్తుతం ఆదాయం కనిపించే పరిస్థితి లేదని, అయినా ఇచ్చిన మాట తప్పకుండా హామీలన్నీ అమలు చేస్తామని ఇప్పటికే పెన్షన్ల పెంపు, అన్న క్యాంటీన్ల ప్రారంభం జరిగాయన్నారు. నియోజకవర్గంలో తాను ఒక పూట ప్రజల నుంచి వినతులు స్వీకరించడానికి మరో పూట క్షేత్రస్థాయిలో గ్రామాల్లో పర్యటించేందుకు నిర్ణయించుకున్నానని ప్రతి వీధి తిరుగుతూ సమస్యలను పరిష్కరిస్తానని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ కార్యదర్శి బోయిన గోవిందరాజులు, మండల పార్టీ అధ్యక్షుడు బోయిన రమేష్, టీడీపీ నాయకులు వెలమల విజయలక్ష్మి, తర్ర రామకృష్ణ, కర్రి అప్పారావు, పూజారి శైలజ తదితరులు పాల్గొన్నారు.

## విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు



**ఇచ్ఛాపురం, ఆగస్టు 26 ప్రభాతవార్త :**

విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. బెల్లుపడ శివానందగిరి త్రినాధస్వామి ఆలయ ఆవరణలో 60 వసంతాల షష్యబ్ది ఉత్సవాలు నిర్వహించారు. గోపూజ, బాలకృష్ణుని పూజ, బాలసార చేపట్టారు. భగన్నామ కీర్తనలు ఆలపించారు. అనంతరం విశ్వహిందూ పరిషత్ విశేషాలను భక్తులకు వివరించారు. ప్రాంత సహకార్యదర్శి సుబ్బరాజు, పలాస ప్రముఖ్ చల్లా చంద్రమౌళి, గౌరవ అధ్యక్షులు రాంప్రసాద్, మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి, ఆశి చిరంజీవులురెడ్డి, విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే స్వర్ణభారతి విద్యాసంస్థల ఆధ్వర్యంలో శ్రీకృష్ణుని జన్మాష్టమి వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు కృష్ణుడు, గోపిక వేషధారణలతో అలరించారు.

## ఏనుగులను తరలించాలని జనవాణిలో ఫిర్యాదు



**రాజాం, ఆగస్టు 26 ప్రభాతవార్త :**

మంగళగిరిలో జనసేన పార్టీ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన జనవాణి కార్యక్ర మంలో జనసేన నాయకులు దేవి ప్రవీణ్ పాల్గొని వంగర మండలంలోని పలు గ్రామాల్లో తిష్ట వేసిన ఏనుగులు గుంపును తరలించాలని అదే విధంగా ఏను గుల గుంపు వలన పంటలు నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలని ఎమ్మెల్యే బోలిశెట్టి శ్రీనివాస రావుకు అర్జీని అందజేశారు. తమ సమస్యను జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ దృష్టికి తీసుకు వెళ్లి పరిష్కరించే విధంగా చర్యలు చేపడతామని భరోసా ఇచ్చారు.

## సంతబొమ్మాళిలో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు



**సంతబొమ్మాళి, ఆగస్టు 26 ప్రభాతవార్త :**

శ్రీకృష్ణాష్టమి పర్వదినం సందర్భంగా సంతబొమ్మాళి మండలంలోని కారిపేట, గొదలాం, కోటబొమ్మాళి ఆర్ఎస్ గ్రామాల్లో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. కారిపేట శ్రీకృష్ణ మందిరంలో కొమర అప్పయ్య ఆధ్వర్యంలో ఏటా ఈ వేడుకలు జరుగుతున్నాయి. హరేరామ హరే కృష్ణ నామ సంకీర్తనతో ప్రారంభం అయిన ఈ వేడుకలు పూజా కార్యక్రమం, యజ్ఞ హోమం అన్న సమారాధన, సత్సంగ కార్యక్రమాలు జరిగాయి. అలాగే గొదలాంలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. గోపూజ, తప్పిటగుళ్ల కార్యక్రమం నిర్వహించారు. కోటబొమ్మాళి ఆర్ఎస్ గ్రామంలో క్రీ.శే. సకలాభక్తుల సమదేవుడు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు బాడాన రాజశేఖర్ ఆధ్వర్యంలో సత్సంగ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పిలక ధనుంజయ కుమార్, యోగ చంద్రశేఖర్, ముద్దపు రమణ, మనబడి అసోసియేషన్ ప్రతినిధులు రెడ్డి సూరిబాబు మాస్టర్, గేదెల శివారెరడ్డి, ఎర్నాగుల నారాయణరావు, ఇప్పిలి అప్పన్న, పాకాల జగదీష్ మరియు సహదేవుడు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## డేటా స్పీడ్ మరియు కవరేజ్‌ను పెంచే దిశగా ఇన్వెస్ట్ చేసిన వీఐ

**గార, ఆగస్టు 26, ప్రభాత వార్త :**

దిగ్గజ టెలికం టెలికాంకంపెనీ అయినవి (వీఐ)ఆంధ్రప్రదేశ్‌లోని తమ నెట్‌వర్క్ సామర్థ్యాన్ని అప్‌గ్రేడ్ చేసినట్లు వెల్లడించింది. రాష్ట్రంలోని 1,000 పైచిలుకు సైట్లలో ఎల్టీఈ 2500 ఎంహెచ్ జెడ్ బ్యాండ్‌లో స్పెక్ట్రంను 10 ఎంహెచ్ జెడ్ నుంచి 20 ఎంహెచ్ జెడ్‌కివి (వీఐ) అప్‌గ్రేడ్ చేసింది. తద్వారా ఈ లేయర్‌లో నెట్‌వర్క్ సామర్థ్యాన్ని రెట్టింపునకు పెంచుకుంది.తిరుపతి, చిత్తూరు, నెల్లూరు, చిలకలూరిపేట, విజయనగరం, మదనపల్లె, మంగళగిరి, నంద్యాల, శ్రీకాకుళం, గుంటూరు, హిందూపూర్, కడప, విశాఖపట్నం, విజయవాడ, నరసరావుపేట, ప్రొద్దుటూరు, తాడిపత్రి తదితర నగరాలు ఈ జాబితాలో ఉన్నాయి. ఈ అప్‌గ్రేడ్‌తో వీ గిగానెట్ నెట్‌వర్క్‌పై కస్టమర్లు మరింత వేగవంతమైన డేటా స్పీడ్‌ను అనుభూతి చెందగలరు. నెట్‌వర్క్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను అప్‌గ్రేడ్ చేయడంద్వారా, తమ వినియోగదారులకు మెరుగైన మెరుగైన వేగాన్నిఅందించివారివిశ్వసనీయతనుపెంపొందించాలన్నవి (వీఐ) విస్తృత వ్యూహానికి అనుగుణంగా ఈ స్పెక్ట్రం అప్‌గ్రేడ్ చేపట్టబడింది.



## ఆసియా బాలికల సింగిల్స్ ఛాంపియన్ భారత్ షట్లర్ తన్వీ

**న్యూఢిల్లీ:** భారత్ టీనేజ్ షట్లర్ తన్వి పత్రి ఆసియా అండర్-15 బ్యాడ్మింటన్ బాలికల సింగిల్స్ ఛాంపియన్‌షిప్‌గా అవతరించింది. చైనాలోని చెంగ్డూ నగరంలో ఆసియా బాడ్మింటన్ బాలిక సింగల్స్ టోర్నీ చివరి రోజు ఆద్యాంతం నిలకడగా ఆడిన ఒడిశాకు చెందిన 13 ఏళ్ల తన్వీ వరుస గేముల్లో గెలిచింది. టాప్ సీడ్ హోదాలో బరిలోకి దిగిన తన్వి తుది పోరులో 22-20, 21-22తో రెండో సీడ్ వియత్నాంకు చెందిన ధిధు ముయోన్ ఎన్గు యెన్‌పై విజయం సాధించింది. టైటిల్ గెలిచిన క్రమంలో తన్వీ టోర్నీ మొత్తంలో తన ప్రత్యర్థులకు ఒక్క గేమ్ కూడా కోల్పోకపోవడం విశేషం. ఈ గెలుపుతో ఆసియా అండర్-15 బాలికల సింగిల్స్ విభాగంలో టైటిల్ సాధించిన మూడో భారత్ క్రీడాకారిణిగా తన్వి గుర్తింపు పొందింది. ఇక ఇదే టోర్నీలో బాలుర అండర్-17 సింగిల్స్ విభాగంలో భారత్‌కు ప్రాతినిధ్యం వహించిన హైదరాబాద్‌కు చెందిన ప్లేయర్ జ్ఞాన దత్తు సెమీ ఫైనల్లో ఓడిపోయి కాంస్య పతకాన్ని సాధించాడు.

## సూపర్ ఓవర్‌లో నైట్ రైడర్స్ విజయం

**న్యూఢిల్లీ:** మహిళల కరీబియన్ ప్రీమియర్ లీగ్‌లో గయానా అమెజాన్ వారియర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ట్రిన్‌బాగో నైట్ రైడర్స్ సూపర్ ఓవర్‌లో విజయం సాధించింది. సోమవారం జరిగిన ఈ మ్యాచ్‌లో నిర్ణీత ఓవర్లు ముగిసే సరికి ఇరు జట్లు 128 పరుగులకు పరిమితం కాగా, మ్యాచ్ సూపర్ ఓవర్‌కు దారి తీసింది. సూపర్ ఓవర్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన నైట్ రైడర్స్ వికెట్ నష్టపోకుండా 19 పరుగులు చేయగా, ఛేదనలో చేతులెత్తేసిన అమెజాన్ వారియర్స్ 6 బంతుల్లో 2 వికెట్లు కోల్పోయి 5 పరుగులకు మాత్రమే పరిమితమైంది. ఫలితంగా నైట్ రైడర్స్ విజయబావుటా ఎగుర వేసింది. తొలుత బ్యాటింగ్ చేసిన నైట్ రైడర్స్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 128 పరుగులు చేసింది. 129 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన వారియర్స్ ఆది నుండి నిదానంగా ఆడటంతో విజయం సాధించ లేకపోయింది.

# టీమిండియాలో బ్యాడ్‌లక్ ప్లేయర్లు



## తొలి వన్డేనే వీరికి చివరి మ్యాచ్

### ఒకే మ్యాచ్‌తో కెరీర్ ముగిసిన దిగ్గజ ఆటగాళ్లు

**న్యూఢిల్లీ:** భారత్ దేశం తరపున వన్ డే ఇంటర్నేషనల్ ఆడే అవకాశం పొందిన నలుగురు దిగ్గజ టీమిండియా క్రికెటర్లకు అదే వారి చివరి మ్యాచ్ అయింది. కేవలం ఒక మ్యాచ్ ఆడిన తర్వాత వన్డే కెరీర్ ముగిసిన నలుగురు భారత్ క్రికెటర్లు ఉన్నారు. మళ్లీ వారిని గూర్చి సెలక్టర్లు పట్టించులో లేదు. అటువంటి వారిలో తెలుసుకుంటే జమ్మూ కశ్మీర్‌కు చెందిన 30 ఏళ్ల పర్వేజ్ రసూల్ ఆల్ రౌండర్ ప్లేయర్‌గా గుర్తింపు పొందాడు. పర్వేజ్ కుడిచేతి వాటం బ్యాట్స్‌మెన్ కాకుండా ఆఫ్ బ్రేక్ బౌలర్ కూడా కావడం విశేషం. 2014 ఇండియన్ ప్రీమియర్ లీగ్ వేలంలో పర్వేజ్‌ను సన్ రైజర్స్ హైదరాబాద్ 95 లక్షల రూపాయలకు కొనుగోలు చేసింది. ఐపిఎల్ ఆడే అవకాశం పొందిన కాశ్మీర్‌కు చెందిన తొలి క్రికెట్‌గా అతడు రికార్డుకెక్కాడు. 2014 జూన్ 15న మిర్పూర్‌లో బంగ్లాదేశ్‌తో జరిగిన భారత్ క్రికెట్ జట్టు కోసం తన వన్డే అంతర్జాతీయ (ఒడిఐ) అరంగేట్రం చేశాడు. అయితే అతని మొదటి ఒడిఐ మ్యాచే అతనికి చివరి మ్యాచ్ అని నిరూపితమైంది. ఈ మ్యాచ్‌లో పర్వేజ్ రసూల్‌కు బ్యాటింగ్ చేసే అవకాశం రాలేదు. కానీ బౌలింగ్‌లో 2 వికెట్లు పడగొట్టాడు. ఇక పంకజ్ సింగ్ 2010 జూన్ 5న శ్రీలంకతో తన కెరీర్‌లో మొదటి వన్డే ఇంటర్నేషనల్ మ్యాచ్ ఆడాడు. అయితే ఆ మొదటిమ్యాచ్ అతని చివరిమ్యాచ్‌గా మిగిలిపోయింది.

ఉత్తరప్రదేశ్‌కు చెందిన పంకజ్ ఫాస్ట్ బౌలర్ కావడం విశేషం. శ్రీలంకపై పంకజ్ సింగ్ 42 బంతుల్లో 45 పరుగులు ఇచ్చాడు. కానీ ఒక్క వికెట్ కూడా తీయలేదు. అలాగే మహారాష్ట్రకు చెందిన ఫైజ్ ఫజల్ ఎడమ చేతివాటం కలిగిన బ్యాట్స్‌మెన్. గతంలో సెంట్రల్ జోన్, ఇండియా రెడ్, ఇండియా అండర్-19, రైల్వేస్, రాజ స్థాన్ రాయల్స్ తరపున ఆడాడు. 2015-16 దేవధర్ ట్రోఫీలో, ఫ్రైజ్ ఫజల్ ఇండియా బితో జరిగిన ఫైనల్‌లో టీమిండియా ఏ తరపున 112 బంతుల్లో 100 పరుగులు చేశాడు. 2015-16 ఇరానీ కప్‌లో ముంబైకి వ్యతిరేకంగా 480 పరుగుల విజయవంతమైన పరుగులో రెస్ట్ ఆఫ్ ఇండియా తరపున ఫజల్ 127 పరుగులు చేశాడు. అతని 2018-19 దులీప్ ట్రోఫీకి ఇండియా బ్లూ జట్టుకు కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. ఫౌజల్ 2016లో జింబాబ్వేతో తన మొదటి ఒన్డే ఇంటన్నేషనల్ మ్యాచ్ ఆడాడు. ఇందులో అతను 61 బంతుల్లో 90.16 స్ట్రైక్ రేట్‌తో 55 పరుగులు చేశాడు. కానీ ఇది తన మొదటి ఒన్డే అంతర్జాతీయ మ్యాచ్ మాత్రమే కాకుండా చివరి మ్యాచ్ అని నిరూపితమైంది. కాగా బిఎస్ చంద్రశేఖర్ 16 ఏళ్ల కెరీర్‌లో 59 టెస్టు మ్యాచ్‌లు ఆడి 29.74 సగటుతో 242 వికెట్లు తీశాడు. తన మొత్తం టెస్టు, ఫస్ట్ క్లాస్ కెరీర్‌లో సాధించిన పరుగుల కంటే ఎక్కువ వికెట్లు తీసిన ప్రపంచంలోని ఏకైక క్రికెటర్ చంద్రశేఖర్. 1972లో పద్మశ్రీ అవార్డు కూడా వరించింది. 1972లో విస్డెన్ క్రికెటర్ ఆఫ్ ది ఇయర్‌గా ఎంపికయ్యాడు.

ఇక చంద్రశేఖర్ 1976లో న్యూజిలాండ్‌తో ఆడాడు. అందులో అతను బౌలింగ్‌లో 12 సగటుతో 36 పరుగులకు 3 వికెట్లు తీసుకున్నాడు. అతను బ్యాటింగ్‌లో 12 బంతుల్లో 11 పరుగులు చేశాడు.

# టి20 సిరీస్ విండీస్ కైవసం



### వరుసగా రెండో మ్యాచ్‌లోనూ ఓడిన దక్షిణాఫ్రికా

**న్యూఢిల్లీ:** దక్షిణాఫ్రికాతో వరుసగా జరిగిన రెండో మ్యాచ్‌లో విండీస్ విజయం సాధించి టి20 సిరీస్‌ను కైవసం చేసుకుంది. టరౌబా వేదికగా సోమవారం దక్షిణాఫ్రికాతో జరిగిన రెండో టి20లో వెస్టిండీస్ 30 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ బ్యాటర్ షాయ్ హోప్ 41 పరుగులు, రోవ్‌మన్ పావెల్ 35 పరుగులు, రూథర్‌ఫోర్డ్ 29 పరుగులు, అలిక్ అథనాజ్ 28 పరుగులతో ఒక మోస్తరు స్కోర్లు చేయడంతో నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 179 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన దక్షిణాఫ్రికా విండీస్ పేసర్లు రొమారియో షెపర్డ్ (4-0-15-3). షమార్ జోసఫ్ (4-0-31-3), అకీల్ హోసేన్ (4-0-25-2), మాథ్యూ ఫోర్డ్ (2.4-0-25-1) ధాటికి 19.4 ఓవర్లలో 149 పరుగులకు ఆలౌట్ అయింది.

ఇక దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్‌లో రీజా హెండ్రిక్స్ 44 పరుగులు, ట్రిస్టన్ స్టబ్స్ 28 పరుగులు, ఎయిడెన్ మార్క్రమ్ 19 పరుగులు, ర్యాన్ రికెల్టన్ 20 పరుగులు, రస్సీ వాన్ డర్ డస్సెన్ 17 పరుగులు మాత్రమే చేయగలిగారు. ఈ గెలుపుతో వెస్టిండీస్ మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను 2-0 తేడాతో కైవసం చేసుకుంది. పూరన్ మెరుపులతో విండీస్ తొలి మ్యాచ్‌లో విజయం సాధించింది. నామ మాత్రపు మూడో టి20 ఈ నెల 27న టరౌబా వేదికగా జరగనుంది. కాగా టి20 సిరీస్‌కు ముందు వెస్టిండీస్, దక్షిణాఫ్రికా మధ్య రెండు టెస్ట్ మ్యాచ్‌లు జరగ్గా, ఈ సిరీస్‌ను దక్షిణాఫ్రికా 1-0 తేడాతో కైవసం చేసుకుంది.



## టి20 వరల్డ్ కప్‌కు ఆస్ట్రేలియా టీమ్ రెడీ

**న్యూఢిల్లీ:** ఈ సారి మహిళల ప్రపంచ కప్ టోర్నీ కోసం ఆసిస్ పూర్తి స్థాయి జట్టుతో బరిలోకి దిగుతోంది. సీనియర్లు అంతా జట్టుకు అందుబాటులోకి వచ్చారు. ఈ నేపథ్యంలో మహిళల టి20 వరల్డ్ కప్ కోసం ఆస్ట్రేలియా టీమ్ సిద్ధమైంది. యునైటెడ్ అరబిక్ ఎమిరేట్స్ వేదికగా ఈ ఏడాది అక్టోబరులో మహిళల టి20 వరల్డ్ కప్ జరగనుంది. డిఫెండింగ్ ఛాంపియన్ అయిన ఆస్ట్రేలియా ఈ సారి కూడా టైటిల్ సాధించి వరుసగా నాలుగు టి20 వరల్డ్ కప్‌లు సాధించిన తొలి జట్టుగా చరిత్ర సృష్టించాలని ఉవ్విళ్లూరుతోంది. ఇందుకు అనుగుణంగా 15 మంది సభ్యులతో ఆస్ట్రేలియా జట్టును ప్రకటించింది. ఈ టీమ్‌కు కెప్టెన్‌గా అలైసా హీలీ ఎంపిక కాగా, వైస్ కెప్టెన్‌గా తహిల మెక్‌గ్రాత్ వ్యవహరించనుంది. సీనియర్ స్పిన్నర్ జెస్ జోనాస్సెన్‌ను పక్కన పెట్టిన ఆస్ట్రేలియా క్రికెట్ సెలక్టర్లు పేజ్ బౌలర్ తైలా ఫ్లెమింగ్‌కు చోటు కల్పించారు. ఆస్ట్రేలియా మహిళల జట్టులో అలైసా హీలీ (కెప్టెన్), డార్సి బ్రౌన్, యాష్ గార్డ్‌నర్, కిమ్ గార్త్, గ్రేస్ హ్యారిస్, అలానా కింగ్, ఫోబ్ లిచ్‌ఫీల్డ్, తహిళ మెక్‌గ్రాత్ (వైస్ కెప్టెన్), సోఫీ మోలినెక్స్, బెత్ మూనీ, ఎల్లిస్ పెర్రీ, మెగాన్ షట్, అన్నాబెల్ సదర్‌ల్యాండ్, జార్జియా వేర్హామ్, తైలా ఫ్లేమింక్ ఉన్నారు. కాగా టీ 20 వరల్డ్ కప్ ఈ ఏడాది అక్టోబరు 3వ తేదీ నుండి 20వ తేదీ వరకూ యునైటెడ్ అరబిక్ ఎమిరేట్స్‌లో జరగనుంది. ఈ టోర్నీలో మొత్తం 10 జట్టు రెండు గ్రూపులుగా విభజించబడి పోటీ పడతాయి. గ్రూప్-ఎలో భారత్, ఆస్ట్రేఇయా, శ్రీలంక, న్యూజిలాండ్, పాకిస్తాన్ ఉండగా, గ్రూప్ బిలో వెస్టిండీస్, బంగ్లాదేశ్, దక్షిణాఫ్రికా, ఇంగ్లండ్, స్కాట్లాండ్ జట్టు పోటీపడనున్నాయి.



## ఫాతిమా కెప్టెన్‌గా పాక్ ప్రపంచ కప్ మహిళా టీమ్

**న్యూఢిల్లీ:** త్వరలో ప్రారంభమయ్యే మహిళల టి20 వరల్డ్ కప్ టోర్నీకి ఇప్పటికే వివిధ దేశాల జట్లు తమ టీమ్‌లను ప్రకటిస్తున్నాయి. ఇందులో భాగంగా నెల రోజులు ముందుగానే పాకిస్థాన్ తన జట్టును తాజాగా ప్రకటించింది. ఆల్ రౌండర్ ఫాతిమా సనా నాయకత్వంలో 15 మంది సభ్యులతో కూడిన పటిష్టమైన జట్టును ఈ మెగా టోర్నీకి ఎంపిక చేసింది. ప్రస్తుత పాక్ మహిళా జట్టు కెప్టెన్‌గా ఉన్న నిదా దార్‌ను పాక్ క్రికెట్ బోర్డు పక్కన పెట్టింది. ఈ కొత్త జట్టులో ఫాతిమా సనా (కెప్టెన్), అలియా రియాజ్, డయానా బేగ్, గుల్ ఫిరోజా, ఇరామ్ జావేద్, మునీబా అలీ (వికెట్ కీపర్), నష్రా సంధు, నిదా దార్, ఒమైమా సోహైల్, సదాఫ్ షమాస్, సాదియా ఇక్బాల్, సిద్రా అమీన్, సయ్యదా అరూబ్ షా, తస్మియా రుబాబ్, తుబా హసన్ ఉన్నారు. కాగా ప్రస్తుతం పాక్ మహిళా జట్టుకు కెప్టెన్‌గా నిదా దార్ వ్యవహరిస్తోంది. ఆల్ రౌండర్ అయిన నిదా ఆఫ్ స్పిన్నర్‌గా గుర్తింపు ఉంది. బ్యాటింగ్, బౌలింగ్ రెండు విభాగాల్లోనూ జట్టులో కీలకం కానున్న తరుణంలో టి20 ప్రపంచ కప్‌కు పోటీ పడే జట్టులో ఈమెను తప్పించడం పాక్‌కు పెద్ద దెబ్బగానే భావిస్తున్నారు. ముఖ్యంగా ఇటీవల జరిగిన పొట్టి ఫార్మాట్‌లో జట్టును విజయపథంలో నడిపించకపోవడే ఆమెపై వేటు పడింది. నిదా దార్ నాయకత్వంలో పాకిస్థాన్ జట్టు 24 టి20లు ఆడగా, కేవలం 9 టి20ల్లోనే విజయం సాధించింది.

## ఐపిఒకు 'బజార్ స్టైల్ రిటైల్'!


**ముంబై, ఆగస్టు 26:** బజార్ స్టైల్ రిటైల్ కంపెనీ ఇప్పటికే తన ఐపిఒకి సంబంధించిన దర ఖాస్తును సెబి వద్ద ఉంచింది. మెయిన్ కేటగిరీలో వస్తున్న ఐపిఒ రూ.834.68 కోట్లను సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో కొత్త ఇష్యూ రూ.148 కోట్లు ఉండగా, మిగిలిన మొత్తం ఆఫర్ ఫర్ సేల్ రూపంలో ప్రమోటర్లు విక్రయించే వాటాల ద్వారా సమీకరించనున్నారు. అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం ఐపిఒ లిస్టింగ్ సెప్టెంబర్ 6న ఎన్ఎస్ఇ, బిఎస్ఇలో ఉంటుందని తెలుస్తోంది. ఈ క్రమంలో బజార్ స్టైల్ రిటైల్ తన ఐపిఒ ప్రైస్ బ్యాండ్ ధరను రూ.370 నుంచి రూ.389గా నిర్ణయించింది. అలాగే పెట్టుబడిదారుల కోసం లాట్ పరిమాణాన్ని 38 షేర్లుగా ప్రకటించింది. దీని ప్రకారం రిటైల్ ఇన్వెస్టర్లు కనీసం ఒక లాట్ కొనుగోలు చేసేందుకు రూ.14,782 ఇన్వెస్ట్ చేయాల్సి ఉంది. రిటైల్ పెట్టుబడిదారుల కోసం ఐపిఒ ఆగస్టు 30 నుంచి సెప్టెంబర్ 3 వరకు తెరచి ఉండనుంది. కంపెనీ ఐపిఒ ద్వారా సమీకరించిన



మొత్తంలో కొంత భాగాన్ని రుణాల చెల్లింపులకు వినియోగించాలని చూస్తోంది. దీనికి తోడు సాధారణ కార్పొరేట్ ప్రయోజనాల కోసం కూడా ఈ డబ్బును వినియోగించనుంది. కంపెనీ ఆర్థిక పనితీరును పరిశీలిస్తే 2024లోకంపెనీ మొత్తం ఆదాయం యేడాది ప్రాతిపదికన రూ.794 కోట్ల నుంచి 23శాతం పెరిగి రూ.982 కోట్లుగా నివేదించింది. ఈ క్రమంలో లాభం రూ.21 కోట్లుగా నివేదించబడింది.

# యుపిఐ తరహాలో యుఎల్ఐ..

**న్యూఢిల్లీ, ఆగస్టు 26:** యుపిఐ సేవల ద్వారా డిజిటల్ పేమెంట్ వ్యవస్థలో పెను మార్పులకు శ్రీకారం చుట్టిన రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా మరో కొత్త తరహా సేవలకు నాంది పలక నుంది. రుణాలు తీసుకోవడాన్ని సులభతరం చేయడం కోసం యూనిఫైడ్ లెండింగ్ ఇంటర్‌ఫేస్ (యుఎల్ఐ)ను జాతీయ స్థాయిలో త్వరలో లాంచ్‌చేయనుంది. గతేడాదే 'ఫ్రిక్షన్‌లెస్ క్రెడిట్' పేరిట ప్రాజెక్ట్‌ను ప్రారంభించిన ఆర్‌బిఐ అవి సత్ఫలితాలు ఇవ్వడంతో త్వరలో దేశ వ్యాప్తంగా సేవలు అందించేందుకు సిద్ధమైంది. 'డిజిటల్ పేమెంట్ వ్యవస్థలో యుపిఐ ఏవిధమైన పాత్ర పోషిస్తోందో..రుణ వితరణలో యుఎల్ఐ కూడా అదేపాత్ర పోషించబోతోంది. దేశ డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్



జర్నీలో యుఎల్ఐ కీలక భూమిక నిర్వహించబోతోంది' అని ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ అన్నారు. బెంగళూరులో నిర్వహించిన ఓ సదస్సులో పాల్గొన్న సందర్భంగా ఆయన దీనిపై మాట్లాడారు. భూ రికార్డులు మొదలుకొని, ఇతర ముఖ్యమైన డిజిటల్ ఇన్ఫర్మేషన్ ఆధారంగా యుఎల్ఐ పనిచేస్తుందని చెప్పారు. దీనివల్ల రుణ ఆమోద ప్రక్రియ సరళతరం కానుందని తెలిపారు. రుణం పొందేందుకు డాక్యుమెంటేషన్ ప్రక్రియ అవసరం ఉండదని శక్తికాంతదాస్ వివరించారు. ముఖ్యంగా ఎంఎస్ఎంఇ, వ్యవసాయ రుణాల జారీ వేగవంతం కానుందని పేర్కొన్నారు. గతేడాది ఆగస్టు 17న ఫ్రిక్షన్‌లెస్ క్రెడిట్ పేరిట పైలట్ ప్రాజెక్ట్‌ను లాంచ్ చేశారు. ఆర్‌బిఐకి చెందిన రిజర్వ్ బ్యాంకు ఇన్నోవేషన్ హబ్ ద్వారా దీన్ని చేపట్టారు.

## విజయ్ శేఖర్ శర్మకు సెబి నోటీసులు!



**ముంబై, ఆగస్టు 26:** ప్రముఖ ఆర్థిక సేవల సంస్థ పేటిఎం మాతృ సంస్థ వన్97 కమ్యూనికేషన్స్ షేర్లు సోమవారం భారీగా కుంగాయి. కంపెనీ వ్యవస్థాపకుడు శేఖర్ శర్మకు మార్కెట్ నియంత్రణ సంస్థ సెబి షోకాజ్ నోటీసులు జారీచేసినట్లు వార్తలు రావడమే ఇందుకు కారణం. దీంతో సోమవారం పేటిఎం షేర్లు ఓ దశలో బిఎస్ఇలో 8.88 శాతం క్షీణించి 505.25కు చేరడం విశేషం. తర్వాత కాస్త కోలుకున్నాయి. 2021 పేటిఎం ఐపిఒకు వచ్చిన విషయం విదితమే. పబ్లిక్ ఇష్యూకు సంబంధించి ప్రమోటర్ క్లాసిఫికేషన్ నిబంధనలు పాటించలేదంటూ ఆర్‌బిఐఇచ్చిన ఇన్‌పుట్స్ మేరకు సెబి, విజయ్ శేఖర్‌కు షోకాజ్ నోటీసులు జారీచేసినట్లు సంబంధిత వర్గాలను ఒక కథనం వెలువడింది. అంతేకాకుండా మాజీ బోర్డు మెంబర్లకు కూడా ఈ నోటీసులు జారీ అయినట్లు తెలిసింది. ఈయేడాది పేటిఎంపేమెంట్స్ బ్యాంకుపై చర్యలు తీసుకున్న విషయం విదితమే. 2021లో పేటిఎం ఇష్యూ ధర రూ.2150 కాగా, 9శాతం డిస్కౌంట్‌తో రూ.1995 వద్ద షేర్లు లిస్టయ్యాయి. దీంతో ఆరంభంలోనే నిరాశపరిచింది. ఇన్వెస్టర్లకు నష్టాలను మిగిల్చింది. తర్వాత ఏనాడూ ఆ స్థాయికి చేరింది లేదు. పైగా పేటిఎం పేమెంట్స్ బ్యాంకుపై ఆర్‌బిఐచర్యల నేపథ్యంలో ఈ యేడాది షేరు ధర రూ.310 వద్ద కనిష్టానికి చేరింది. ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న వేళ తాజా షాక్ తగిలింది.

## సెబి బ్యాన్‌పై రంగంలోకి దిగిన 'అనిల్'

**ముంబై, ఆగస్టు 26:** గతవారం ముందు వరకు వరుసగా పాజిటివ్ వార్తలతో ఒకప్పటి బిలియనీర్ అనిల్ అంబానీ వార్తల్లో నిలిచారు. అయితే ప్రస్తుతం భారత స్టాక్ మార్కెట్ రెగ్యులేటరీ సంస్థ సెబి చర్యలతో వార్తల్లో అంబానీ సోదరుడి పేరు మారుమోగుతోంది. ఇన్వెస్టర్లలో పెద్ద గందరగోళానికి దారి తీసిన ఈ వ్యవహారంపై అనిల్ అంబానీ స్పందించారు. సెబి విధించిన జరిమానా, నిషేధంపై ముందుకు వెళ్లేందుకు తగిన లీగల్ ఆప్షన్ పరిశీలిస్తున్నట్లు వెల్లడించారు. వాస్తవానికి గతంలో రిలయన్స్ కేపిటల్ సబ్సిడరీ సంస్థగా ఉన్న రిలయన్స్ హోమ్ ఫైనాన్స్ కంపెనీలో భారీగా నిధుల మళ్లింపు రుణాల మాటున జరిగిందని గుర్తించిన సెబి అనిల్ అంబానీతో పాటు అనేక మంది గత కంపెనీ ఉద్యోగులపై చర్యలకు ఉపక్రమించింది. ఈ వ్యవహారంలో మొత్తం అంబానీతో పాటు మరో 24 మందిపై రూ.624 కోట్లు ఫైన్ వేసింది. అలాగే ఫిబ్రవరి 11, 2022 నాటి సెబి మధ్యంతర ఉత్తర్వుకు అనుగుణంగా రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, రిలయన్స్ పవర్ బోర్డులకు రాజీనామా చేసినట్లు అంబానీ ప్రతినిధి ఒక ప్రకటనలో తెలిపారు. అయితే సెబి ఆగస్టు 22 నాటి తుది ఉత్తర్వును అనిల్ అంబానీ సమీక్షిస్తున్నారని, న్యాయ పరంగా సలహా మేరకు తగిన చర్యలు తీసుకుంటారని ప్రతినిధి వెల్లడించారు. ఇదే వ్యవహారంపై రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ స్పందిస్తూ సెబి కంపెనీకి వ్యతిరేకంగా ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదని, ఫిబ్రవరి11, 2022నాటి మధ్యంతర ఉత్తర్వు ప్రకారం రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డైరెక్టర్ల బోర్డు నుంచి అనిల్ అంబానీ ఇప్పటికే రాజీనామా చేశారని స్పష్టం చేసింది. ఇదే తరహాలో రిలయన్స్ పవర్ కూడా ఒక ప్రకటన విడుదల చేస్తూ కంపెనీపై సెబి చర్యల ప్రభావం లేదని వెల్లడించింది. అయితే సెబి చర్యలు అనిల్ అంబానీ లిస్టెడ్ కంపెనీల్లో కొంతఅలజడిని సృష్టించాయి. భయాందోళనకు గురైన పెట్టుబడిదారులు వాటాల విక్రయానికి కూడా దిగారు. మొత్తానికి అనిల్ అంబానీ చాలా కాలం తర్వాత తిరిగి బౌన్స్ బ్యాక్ అవుతున్న సమయంలో సెబి చర్యలు మళ్లీ కష్టాలను తెచ్చిపెడుతున్నాయి.




## ఫోర్కాస్ స్టూడియో లిస్టింగ్ అదుర్స్

**ముంబై, ఆగస్టు 26:** ఫోర్కాస్ స్టూడియో కంపెనీ ఐపిఒ మార్కెట్‌లో బలమైన లిస్టింగ్‌ను నమోదు చేశాయి. ఈ క్రమంలో లిస్టింగ్ రోజున ఇష్యూ ధరతో పోలిస్తే షేర్ల ధర రెండింతలు కావడంతో పెట్టుబడిదారులు మొదటి రోజే తమ పెట్టుబడి సొమ్మును రెట్టింపు చేసుకున్నారు. అలాగే లిస్టింగ్ తర్వాత సైతం మార్కెట్లో కంపెనీ షేర్ల కొనుగోలుకు డిమాండ్ భారీగా కనిపించింది. ఎన్ఎస్ఇ ఎస్ఎంఇ కేటగిరీలో వచ్చిన ఫోర్కాస్ స్టూడియో స్టాక్ మార్కెట్లో అద్భుతమైన లిస్టింగ్ ద్వారా పెట్టుబడిదారులను ధనవంతులుగా మార్చేసింది. వాస్తవానికి కంపెనీ ఇష్యూ సమయంలో ఒక్కో షేరుకు అప్పర్ ప్రైస్ బ్యాండ్ ధరను రూ.80 వద్ద విక్రయించగా, సోమవారం మార్కెట్లో




90శాతం ప్రీమియం ధర వద్ద ఒక్కో షేరు రూ.152 రేటుకు మార్కెట్లో జాబితా అయ్యాయి. అలాగే అద్భుతమైన లిస్టింగ్ తర్వాత కంపెనీ షేర్లు అప్పర్ సర్క్యూట్‌కి చేరి రూ.159.60కు చేరాయి. ఈ క్రమంలో కంపెనీ ఇష్యూ ప్రైస్ బ్యాండ్ ధరను కంపెనీ రూ.77-80గా ఉంచింది. ఐపిఒలో పాల్గొనేందుకు రిటైల్ ఇన్వెస్టర్ల కోసం ఆగస్టు 19 నుంచి ఆగస్టు 21 వరకు అవకాశం కల్పించబడింది. తాజా ఐపిఒ ద్వారా కంపెనీ మార్కెట్ల నుంచి రూ.37.44 కోట్లను విజయవంతంగా సమీకరించింది. ఇందుకోసం 46.80 లక్షల షేర్లను జారీచేసింది.

# వాణిజ్యం

## స్టాక్ సూచీలకు 'ఫెడ్' జోష్..

**ముంబై, ఆగస్టు 26:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం భారీ లాభాల్లో ముగిసాయి. అమెరికా మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలతో మన సూచీలూ దూసుకెళ్లాయి. విదేశీ పెట్టుబడులూ కలిసొచ్చాయి. రేట్ల కోతకు సమయం వచ్చిందని అమెరికా ఫెడరల్ రిజర్వ్ చైర్‌పర్సన్ జెరోమ్ పావెల్ చేసిన వ్యాఖ్యలు మార్కెట్లలో జోష్‌కు కారణం. దీంతో సెన్సెక్స్ ఓ దశలో 700కిపైగా పాయింట్లు లాభపడగా, నిఫ్టీ 25వేల స్థాయి ఎగువన ముగియడం



విశేషం. సెప్టెంబరులో కనీసం 25 బేసిస్ పాయింట్లు మేర రేట్ల కోత ఉండొచ్చన్న అంచనాలు ఉన్నాయి. సెన్సెక్స్ ఉదయం 81,388.26 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. ఆద్యంతం లాభాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 81,824.27 పాయింట్ల వద్ద గరిష్టానికిచేరింది. చివరికి 611.90 పాయింట్లు లాభపడి 81,698.11 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ కూడా 182.75 పాయింట్లు పెరిగి 25,005 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.89గా ఉంది. హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, ఎన్‌టిపిసి, బజాజ్ ఫిన్‌సర్వ్, టెక్‌మహీంద్రా, జెఎస్‌డబ్ల్యూ స్టీల్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. అదానీ పోర్ట్స్, మారుతి సుజుకి, కోటాక్ మహీంద్రా బ్యాంకు, ఇండస్ ఇండ్ బ్యాంకు, హిందుస్థాన్ యూనిలీవర్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 79.76 డాలర్ల వద్ద కొనసాగుతోంది. అమెరికా వడ్డీ రేట్ల కోత అంచనాల వేళ పసిడికి డిమాండ్ ఏర్పడింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.